WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, జూన్ 24, 2025 | సంపుటి - 21 | సంచిక 279 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

స్థానిక ఎన్నికలపై హైకోర్టులో

## విచారణ

ఎన్నికల నిర్వహణకు
60రోజుల సమయం కావాలన్న ఈసీ



02

TV3 CHANNEL

## కంచగచ్చిబౌలి భూములపై విచారణ వాయిదా

సుప్రీంకోర్టులో దీనిపై విచారణ ఉండటంతో..

ఇరాన్‌పై విరుచుకు పడుతున్న ఇజ్రాయిల్

# రగులుతున్న పశ్చిమాసియా



- ఇరాన్‌పై విరుచుకు పడుతున్న ఇజ్రాయిల్
- 15 యుద్ధవిమానాలతో పలు ప్రాంతాల్లో దాడులు
- ఇరాన్‌పై దాడులకు అమెరికాలో నిరసనలు
- ప్రజలు రోడ్లమీదకు వచ్చి ఆందోళనలు
- ఇరాన్ హెచ్చరికలలో పలు నగరాల్లో అప్రమత్తం
- ఇజ్రాయిల్‌లో రష్యన్ల జనాభా ఎక్కువ
- అందుకే ఇరాన్‌కు మద్దతు ఇవ్వడం లేదు
- రష్యా అధ్యక్షుడు పుతిన్ సంచలన ప్రకటన

4లో..

పశ్చిమాసియా ఉద్రిక్తలపై ఐరాస అత్యవర భేటీ

అమెరికా దౌత్యా నీతిని దెబ్బతీ సిందని ఇరాన్ వెల్లడి

యుద్ధం లక్ష్యా లు నెరవేరాయన్న నెతన్యాహు

## రైతుభరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం



- హామీ మేరకు ఎకరాకు రూ.12వేల నిధుల విడుదల
- నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,జూన్23(నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడిరచారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు.

02



25 నుంచి 29 వరకు ట్యాంక్‌బండ్‌పై

## చేతివృత్తుల ప్రదర్శన

ఉజ్జయిని మహంకాళి బోనాలకు ఆహ్వానం

సిఎంను కలిసి పత్రిక అందించిన మంత్రులు

**హైదరాబాద్, హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వానం అందింది. ఆషాడంలో ఉజ్జయిని మహాకాళి బోనాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నెల 25 నుంచి ఆషాడంతో బోనాల సందడి నెల కొననుంది. అయితే తొలి ఆదివారం గోల్కొండ బోనాలతో సందడి నెలకొంటుంది. తరవాత ఉజ్జయిని మహాకాళి బోనాలు, తరవాత లాల్‌దర్వాజ బోనాలు జరుగనున్నాయి.

02

## ఆరోసారీ దాటవేత ధోరణి..

సిట్ విచారణకు ప్రభాకర్ రావు

స్పష్టమైన సమాధానం ఇవ్వని వైనం



**హైదరాబాద్, నినాదం:** తెలంగాణను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాష్ట్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సోమవారం ఆరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. ఇప్పటికే ఐదుసార్లు విచారణకు లోనైన ఆయన, ఈసారి కూడా జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో విచారణకు హాజరయ్యారు. ఈ వ్యవహారంపై అధికారులు ప్రశ్నిస్తే ప్రభాకర్ రావు పూర్తిగా సహకరించట్లేదని సమాచారం.

02

## తెలంగాణ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు

# స్పోర్ట్స్ పాలసీకి కేబినెట్ ఆమోదం

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు.



## మాజీ సీఎస్ శాంతికుమారి విచారణ

ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం

ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా ఈ కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ (పొలిటికల్) రఘునందన్ రావులను విచారణకు పిలిచి వారి స్టేట్‌మెంట్లను నమోదు చేసింది.

## రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి



- పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ బీఆర్ఎస్
- హరీష్‌రావు తప్ప మరెవ్వరూ ఆ పార్టీ నుంచి గెలవరు
- 28న నిజామాబాద్‌కు హోంమంత్రి అమిత్ షా రాక
- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ వెల్లడి

డబుల్ ఇంజిన్ సర్కార్‌తో

## మార్పు చూపించాం



- స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పాలన
- మూడు రాజధానుల పేరుతో జగన్ వంచన
- రాజధాని లేకుండా చేసిన ఘనత వైకాపాది
- జగన్ దెబ్బకు పారిపోయిన పారిశ్రామిక వేత్తలు
- ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పోతున్నాం
- సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో చంద్రబాబు

02

ఉప ఎన్నికల్లో

## సత్తా చాటిన ఆప్

- గుజరాత్, పంజాబ్‌లో సీట్లు నిలబెట్టుకున్న ఆమ్ ఆద్మీ
- కేరళలో ఎల్డీఎఫ్‌కు షాక్..కాంగ్రెస్ వశమైన నిలంబర్
- రాజ్యసభకు వెళ్లడం లేదన్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్

గుజరాత్, పంజాబ్ ఉప ఎన్నికల్లో ఆప్ సత్తా చాటింది. గుజరాత్‌లో బిజెపికి ఓటమి తప్పలేదు. దేశ వ్యాప్తంగా జూన్ 19న ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. సోమవారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో ఆప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది.

02



## బిజెపి ఎంపి రఘునందన్ రావుకు బెదిరింపులు

ఎంపి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

02

## కాళేశ్వరం విచారణలో విఫలం

02

సిబిఐ విచారణకు కాంగ్రెస్ వెనకడుగు

బిజెపి నేత ఎన్‌విఎస్ ప్రభాకర్ విమర్శలు



02

కాళేశ్వరం అవినీతి నుంచి బయటపడేందుకు భారాస నేతలు అపసోపాలు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. దీనిపై విచారణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. సిబిఐ విచారణకు మాత్రం ఎందుకు అంగీకరించడం లేదన్నారు. అందుకే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారాస అవినీతిపై ఆయన మీడియాతో మాట్లాడారు.



రక్షణ, అంతరిక్ష రంగంలో

## భారీగా పెట్టుబడులు

- సాంకేతికత, నవీన ఆవిష్కరణలకు కేంద్రంగా రాష్ట్రం
- నూతన పాలసీ ద్వారా 50 నుంచి లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం
- అధికారులకు దిశానిర్దేశం చేసిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

5లో..



## యువతను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

- హామీల అమలులో పూర్తిగా విఫలం
- చంద్రబాబు ఎన్నికల హామీలు నెరవేర్చే వ్యక్తి కాదు..
- యువతపోరు కార్యక్రమంలో వైసీపీ సీనియర్ల విమర్శలు

5లో..

మోడీ నాయకత్వంలో

## సమగ్రాభివృద్ధి

- దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు
- ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి






## స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

**హైదరాబాద్, నినాదం:**

ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేసింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున న్యాయ వాదులు తమ వాదనలను కోర్టుకు వివరించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన సర్వే పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొన సాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటిషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ తీర్పు ఇచ్చింది. ఎన్నికలు నిర్వహణకు సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

## కంచగచ్చిబౌలి భూములపై విచారణ వాయిదా

హైదరాబాద్ :

కంచ గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను సీజే ధర్మాసనం 3 వారాలకు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూములను గతంలో టీజీఐఐసీకి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. భూమిని అభివృద్ధి చేసి ఐటీ కంపెనీలకు కేటాయించేలా టీజీఐఐసీ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈక్రమంలో భూములను జేసీబీలతో చదును చేసింది. దీన్ని అడ్డుకోవాలంటూ హైకోర్టులో వేర్వేరుగా 4 ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. వాదనల సందర్భంగా.. టీజీఐఐసీకి భూమిని అప్పగిస్తూ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషనర్లు కోరారు. సుప్రీంకోర్టులో దీనిపై విచారణ ఉండటంతో.. హైకోర్టు 3 వారాలకు వాయిదా వేసింది.

## ఆరోసారీ దాటవేత ధోరణి..



ఆయన నుంచి వచ్చే సమాచారంపై రాజకీయ పార్టీల నేతల ప్రమేయంపై స్పష్టత రావచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన ఐదు విచారణల్లో ప్రభాకర్ రావు సూటిగా సమాధానాలు ఇవ్వకుండానే తప్పించుకుంటున్నారని తెలుస్తోంది. మావోయిస్టులతో సంబంధాల పేరుతో వందల మంది రాజకీయ నాయకులు, పాత్రికేయుల ఫోన్‌లు ఒకేసారి ట్యాప్ చేయడం వెనుక ఉన్న కారణాలను ప్రశ్నించినప్పటికీ, ఆయన క్లారిటీ ఇవ్వలేదని సమాచారం. అందుకే ఈ వ్యవహారాన్ని సిట్ బృందం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లే అవకాశముంది. ఈ కేసులో ప్రస్తుతం మరికొంతమంది రాజకీయ నాయకుల స్టేట్‌మెంట్లను సిట్ అధికారులు ఇవాళ రికార్డ్ చేయనున్నారు. మొత్తంగా చూస్తే, తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అనేక మలుపులతో ముందుకు సాగుతోంది.

## మాజీ సీఎస్ శాంతి కుమారి విచారణ

హైదరాబాద్ :

ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా ఈ కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ (పొలిటికల్) రఘునందన్ రావులను విచారణకు పిలిచి వారి స్టేట్‌మెంట్లను నమోదు చేసింది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, సెక్షన్ 5(2) ప్రకారం, ఫోన్ ట్యాపింగ్ చేయాలంటే రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి లేదా డీజీపీ అనుమతితో పాటు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ అనుమతీ తప్పనిసరి. ట్యాపింగ్ చేయాల్సిన నెంబర్ల జాబితాను రివ్యూ కమిటీ పరిశీలించి, అనుమతిని కేంద్రానికి పంపిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం సుమారు 618 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ కోసం రివ్యూ కమిటీకి సమర్పించింది. అప్పట్లో సీఎస్‌గా ఉన్న శాంతి కుమారి ఆ లిస్ట్ పంపి టెలికం అనుమతులు తీసుకున్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ఇప్పటికే అదే కేసులో అప్పటి హోంశాఖ కార్యదర్శి, ప్రస్తుత డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్‌లకు ప్రశ్నలతో కూడిన నోటీసులు జారీ చేయగా, తాజాగా శాంతి కుమారి, రఘునందన్ రావులను స్వయంగా విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.



కేసు మరింత లోతుగా సాగుతున్న దశలో, ఈ రెండు స్టేట్‌మెంట్లు కీలకంగా మారనున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సాధారణ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో రేవంత్ రెడ్డి పోటీలో ఉన్న సమయంలో ట్యాపింగ్ జరిగినట్లు సిట్ బృందం గుర్తించింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన తమ్ముడు కొండల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఫోన్స్ ట్యాప్ అయినట్లు దర్యాప్తు బృందం గుర్తించింది. వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేత బిళ్ళ సుధీర్ రెడ్డి, మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి వాంగ్మూలం నమోదు చేసింది. గత బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నేతలు సహా జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రధానంగా ప్రతిపక్ష నేతలు, సొంత పార్టీలోని అనుమానిత ఎమ్మెల్యేలు, వ్యాపార ప్రముఖులపై నిఘా పెట్టారు. స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు అందించే ఫోన్ నెంబర్స్‌ను మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు ఆధ్వర్యంలోని ఎస్ఐబీ టీమ్ ట్యాపింగ్ చేసేది. సంబంధింత వ్యక్తుల వ్యక్తిగత, కుటుంబ, అనుచరుల వివరాలు, వ్యాపార లావాదేవీలను సేకరించేది. ఇలా ప్రభుత్వ పెద్దలు సూచించిన పొలిటికల్ లీడర్ల ఫోన్ నెంబర్స్‌తో పాటు వందల సంఖ్యలో ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేశారు. ఇందులో ప్రణీత్‌రావుతో కలిసి పని చేసిన కానిస్టేబుల్ నుంచి అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారి వరకు అక్రమాలకు పాల్పడినట్టు సిట్ దర్యాప్తులో వెల్లడైంది. ట్యాపింగ్ ద్వారా రికార్డ్ చేసిన ఆడియోలతో పలువురిని బ్లాక్‌మెయిల్ చేసినట్టు సిట్ ఆధారాలు సేకరించింది.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో మార్పు చూపించాం

### స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పాలన

**మూడు రాజధానుల పేరుతో జగన్ వంచన**

**రాజధాని లేకుండా చేసిన ఘనత వైకాపాది**

**జగన్ దెబ్బకు పారిపోయిన పారిశ్రామిక వేత్తలు**

**ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పోతున్నాం**

**సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో చంద్రబాబు**

**అమరావతి, జూన్23(నినాదం):**

డబుల్ ఇంజిన్ సర్కారు అధికారంలో ఉంటే ఎలా ఉంటుందో చూపించామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. అన్నీ చేసేశామని చెప్పట్లేదని, ఊహించిన దానికంటే ఎక్కువే చేశామని తెలిపారు. ఏడాది పాలన సందర్భంగా అమరావతిలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. మూడు రాజధానుల నమూనాతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిరది. మూడు ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. పోలవరం పూర్తయితే రాష్ట్రానికి నీటి సమస్య సమసిపోతుంది. 2022-23కు నీతిఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. వైకాపా హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారు.సీఎం పదవి తనకు కొత్తకాదని.. నాలుగుసార్లు సీఎం అయినట్లు గుర్తు చేశారు. ప్రతిసారీ సమర్థంగా పరిపాలించి సుపరిపాలన అందించానన్నారు. 'మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటాం. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలని అన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు ముక్కలాటతో ఏపీకి రాజధాని లేకుండా చేశారని చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో స్వర్ణాంధ్ర విజన్-2047ను లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు. పోలవరం పూర్తయితే ఏపీకి నీటి సమస్య సమసిపోతుందని వెల్లడిరచారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే నాలుగు సంతకాలు పెట్టానని గుర్తుచేశారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని ప్రకటించారు. వైసీపీ హయాంలో రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్థం చేశారని ఆరోపించారు. 213 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నామని ఉద్ఘాటించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,400 కోట్లు సాయం చేశామని చెప్పారు. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తామని మాటిచ్చారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.12,500 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. విశాఖపట్నం రైల్వేజోన్ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. తల్లికి వందనం హామీని పూర్తిగా నిలబెట్టుకున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11,400 కోట్లు సాయం చేసింది. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తాం. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ పనులు జరుగుతున్నాయి. 'తల్లికి వందనం' హామీని పూర్తిగా నిలబెట్టుకున్నాం. అడ్మిషన్లు పూర్తయ్యాక ఒకటో తరగతి, ఇంటర్ విద్యార్థులకూ ఇస్తాం. 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు ఇస్తున్నాం. సౌరశక్తి ఉత్పత్తి, వినియోగంపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. ఆదరణ కింద ఎస్సీలు, బీసీలకు అండగా ఉన్నాం. హంద్రీనీవాకు ఒకే ఏడాది రూ.3,800 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పర్యాటకానికి పరిశ్రమ హోదా కల్పించాం. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో నియోజకవర్గానికో కేంద్రం ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక ఆంత్రపెన్యూర్ రావాలి. అనేక కష్టాలున్నా.. 12.2 శాతం వృద్ధి రేటు సాధించాం. విజయవాడ, విశాఖ మెట్రోలకు అనుమతులు వస్తున్నాయి. మద్యం, ఇసుక విధానాలు కొత్తవి తెచ్చాం. ముందుకొచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చాం అని వివరించారు. రాయలసీమలో ముఠా తగాదాలు తుదముట్టించాం. వైకాపా హయాంలో గంజాయిని పెంచి పోషించారు. మేం వచ్చాక గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించాం. గంజాయి పండిరచినా, అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవు. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలంటే నావద్ద కుదరవు. మేం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు తీర్చాం. సమస్యలు అధిగమించేలా కార్యాచరణ తయారు చేస్తున్నాం. ప్రభుత్వ నిర్ణయాలను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చేయాలి. కొత్త రోడ్లు వేశాం. పాడైన రోడ్లకు మరమ్మతులు చేశాం. వచ్చే మూడేళ్లలో అమరావతిని ఒక స్థాయికి తీసుకెళ్తాం. ప్రారంభోత్సవానికి మళ్లీ మూడేళ్లలో రావాలని ప్రధాని మోదీని కోరాం అన్నారు. గోదావరి మిగులు జలాలు రెండు రాష్ట్రాలు వాడుకోవచ్చు. ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి. ఎంతగా వాడుకున్న 200 టీఎంసీలు మాత్రమే వాడుకోగలం. బనకచర్ల వద్ద ఎవరికీ ఇబ్బంది లేదు. గోదావరి జలాల వినియోగంతో 2 రాష్ట్రాలు బాగుపడతాయి. రాయలసీమను హర్టీకల్చర్ హబ్‌గా మారుస్తాం. కోస్తాంధ్రను ఆక్వా కల్చర్ హబ్‌గా మారుస్తాం. ప్రజలపై ధరల భారం పడకుండా ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తాం. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ధనవంతుడు ఇంకా ధనికుడు అవుతున్నాడు. పేదవాడు ఇంకా పేదరికంలోకి వెళ్తున్నాడు. మనతో పుట్టినవాళ్లు ఇంకా పేదరికంలోనే ఉన్నారు. సమాజం అండతోపైకి వచ్చినవారు తిరిగి సమాజానికి ఇవ్వాలి. బిల్‌గేట్స్ తన సంపదలో 99శాతం తిరిగి సమాజానికి ఇస్తున్నారు. సరైన సమయంలో సరైన సాయం చేస్తే.. అనేక మంది పైకి వస్తారు. పీ-4ను ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో ధనికులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు భాగస్వాములు కావాలి. రూ.9.34 లక్షల విలువైన ఎంవోయూలు చేశాం. కంపెనీలు వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. పెట్టుబడిదారులకు వివిధ రకాల రాయితీలు ఇస్తున్నాం. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం' అని చంద్రబాబు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట ఏడాది పాలనపై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సదస్సును చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురంధరేశ్వరి, లోకేష్ ప్రారంభించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీఎస్, ఉన్నతాధికారులు, హెచ్‌వోడీలు, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఆ తర్వాత రెండో ఏడాది లక్ష్యాలపై సమావేశంలో మాట్లాడారు. అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులతో తొలిసారి భిన్నంగా ఈ సమావేశం నిర్వహించారు.




## 25 నుంచి 29 వరకు ట్యాంక్‌బండ్‌పై చేతివృత్తుల ప్రదర్శన

ఈ క్రమంలో ఉజ్జయిని మహంకాళి బోనాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సిఎం రేవంత్ రెడ్డికి అందచేశారు. ఇదిలావుంటే. బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'చేతివృత్తులకు చేయూత' పేరిట రాష్ట్ర స్థాయి ప్రదర్శన జరగనుంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ఐదు రోజులపాటు బీసీ చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించనున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడిరచారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రదేశంలో ప్రతిష్టాత్మకంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారు చేసిన మట్టి పాత్రలు, గౌడన్నల నీరా స్టాల్, మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసల వారి సామగ్రి, పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు, ఇతర బీసీ వర్గాలు తయారు చేసిన కళాకృతులు, అనేక రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇవే కాకుండా నోరూరించే తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులు వండిన సంప్రదాయ చేపల వంటకాలు, సేంద్రీయ ఉత్పత్తులు, ఇతర భోజన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఈ ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. సందర్శకులకు ప్రవేశం ఉచితమన్న ఆయన.. ఈ ప్రదర్శనకు జంట నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మంత్రి కోరారు. ఈ ప్రదర్శన తిలకించి చేతివృత్తుల కుటుంబాలకు చేయూత అందించి విజయవంతం చేయాలన్నారు.

## బిజెపి ఎంపి రఘునందన్ కు బెదిరింపులు

హైదరాబాద్ :

మెదక్ భాజపా ఎంపీ రఘునందన్‌రావు కు పీపుల్స్‌వార్ మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఆగంతకుడు ఫోన్ చేశాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునంటూ బెదిరించాడు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో ఓ ప్రైవేటు పాఠశాల కార్యక్రమానికి ఎంపీ హాజరైన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఫోన్‌కాల్‌ను రఘునందన్ పీఏ లిఫ్ట్ చేశారు. బెదిరింపు కాల్‌పై డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు రఘునందన్ ఫిర్యాదు చేశారు. బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావుని చంపేస్తామని పీపుల్స్ వార్ మావోయిస్టుల పేరుతో ఫోన్ చేసి బెదిరించారు. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఎంపీని హెచ్చరించారు. తాను మధ్యప్రదేశ్‌కి చెందిన మావోయిస్టునని ఓ ఆగంతకుడు ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడ్డాడు. అయితే ఆ ఫోన్ కాల్‌ని రఘునందన్‌రావు పీఏ ఎత్తాడు. 912143352974 నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దమ్ముంటే కాపాడుకోండి అంటూ రఘునందన్‌ని ఆగంతకుడు బెదిరించాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. సోమవారం మేడ్చల్ జిల్లాలోని దమ్మాయిగూడలో రఘునందన్ రావు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. ఈ సమయంలోనే రఘునందన్‌రావుకి ఆగంతకుడి నుంచి ఫోన్ వచ్చింది. వెంటనే రఘునందన్ రావు అప్రమత్తమై తెలంగాణ డీజీపీ జితేందర్‌కి, సంగారెడ్డి ఎస్పీకి, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రఘునందన్ రావు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాల్ నెంబర్ ఆధారంగా విచారణ చేస్తున్నారు. ఎక్కడ నుంచి ఈ కాల్ వచ్చిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై బీజేపీ అగ్రనేతలు ఎంపీ రఘునందన్‌రావుకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.




## రైతుభరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 'రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.

## రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి

**నిజామాబాద్, :**



బిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిన పార్టీ అని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలను రప్పా,రప్పా జైలులో వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి ఉదయం బిఆర్ఎస్ ను బెదిరించి సాయంత్రం మిలాఖత్ అవ్వొద్దని సూచించారు. ములాఖత్ అయితే కాంగ్రెస్‌కు పుట్టగతులు ఉండవని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌లో మాజీ మంత్రి హరీష్ రావు తప్ప, ఎవరూ గెలవరు అని చెప్పారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు ఓటమి తప్పదు అని హెచ్చరించారు. ఈ నెల 29న జిల్లాలో అమిత్ షా పర్యటన చేయనున్నారని ఎంపి అర్వింద్ పేర్కొన్నారు. ఇక్కడి పసుపుబోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారని అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకరలతో మాట్లాడుతూ.. జూన్ 29వ తేదీన నిజామాబాద్ జిల్లాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారని తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించనున్నారని చెప్పారు. నిజామాబాద్ వేదికగా పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు కొత్త శకం ప్రారంభమైందన్నారు. అలాగే దివంగత నేత డి. శ్రీనివాస్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు వివరించారు. అనంతరం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు సమ్మేళనం పేరిట కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కవచంగా మారిందని ఆరోపించారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రూపాయి నాణేనికి రెండు ముఖాల్లా ఉన్నాయి. కేసీఆర్ అవినీతిపై స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతితో నిండి ఉందని, రూ. 38 వేల కోట్ల ప్రాజెక్టును రూ. 1.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా కేసీఆర్ భారీ మోసం చేశారని పేర్కొన్నారు. దీనివల్ల అధికారులు, రాజకీయ నాయకులు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. అయినా కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పట్టించుకోవడం లేదన్నారు. ఇకపోతే, కేసీఆర్ తనను తాను ఇంజినీర్, డాక్టర్ అంటూ ప్రాజెక్టును సమర్థించుకున్నా, విచారణకు వచ్చినప్పుడు కేబినెట్‌లో చర్చించి తీసుకున్న నిర్ణయం అని తప్పించుకోవడం చూస్తే బతకడానికి ప్రయత్నిస్తున్నట్టు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. 'రాహుల్ గాంధీ గతంలో కాళేశ్వరం పై సీబీఐ విచారణ డిమాండ్ చేశారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు అర్థం చేసుకుని, బీజేపీకి అధికారం అప్పగించేందుకు సిద్ధమవుతున్నారని ధర్మపురి అర్వింద్ అన్నారు.

# ఉప ఎన్నికల్లో సత్తా చాటిన ఆప్

**న్యూఢిల్లీ, జూన్ 23(నినాదం):**

గుజరాత్, పంజాబ్ ఉప ఎన్నికల్లో ఆప్ సత్తా చాటింది. గుజరాత్‌లో బిజెపికి ఓటమి తప్పలేదు. దేశ వ్యాప్తంగా జూన్ 19న ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. సోమవారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో ఆప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది. విశావదర్ సీటు నుంచి భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై ఆప్ నేత గోపాల్ ఇటాలియా 17వేల పైచిలుకు ఓట్లతేడాతో విజయం సాధించారు. గుజరాత్‌లో భాజపాకు పూర్తి ఆధిపత్యం ఉన్నప్పటికీ.. 2007 నుంచి విశావదర్ స్థానాన్ని గెలుచుకోలేకపోతోంది. అయితే, గత ఎన్నికల్లో ఈ సీటులో ఆప్ కైవసం చేసుకున్న ప్పటికీ.. ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ రాజీనామా చేసి భాజపాలో చేరారు. దీంతో ఆ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ ఆప్ విజయం సాధించింది. అలాగే, గుజరాత్‌లో కాడి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి రాజేంద్ర చావ్డా విజయం సాధించారు. కాగ్రెస్ అభ్యర్థి రమేశ్ చావ్డాపై జయకేతనం ఎగురవేశారు. పంజాబ్‌లోని లుథియానా వెస్ట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఆప్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆప్ అభ్యర్థి, రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోడా 10,637 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ ఆప్ అభ్యర్థి అరోడాకు 35,179 రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆషుకు 24,542 ఓట్లు, భాజపా అభ్యర్థి జివాన్ గుప్తాకు 20,323 ఓ అకాలీదళ్ అభ్యర్థికి కేవలం 8,203 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. గుజరాత్‌లోని విశావదర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడంపై కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. గుజరాత్ ప్రజలు భాజపాతో విసిగివేసారిపోయారని, ఇప్పుడు వారంతా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. గుజరాత్‌లో రెండు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. విశావదర్‌లో ఆప్ అభ్యర్థి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. ఆప్‌ని ఓడిరచేందుకు భాజపా, కాంగ్రెస్ పంజాబ్, గుజరాత్ ఎన్నికల్లో పోటీ చేస్తే.. ప్రజలు వారిని తిరస్కరించారన్నారు. పంజాబ్‌లోని లుథియానా పశ్చిమ స్థానంలోనూ ఆప్‌ను గెలిపించడం ద్వారా పంజాబ్ ప్రజలు తమ ప్రభుత్వ పనితీరుకు ఆమోదం తెలిపారన్నారు.

# కాళేశ్వరం విచారణలో విఫలం

**హైదరాబాద్, నినాదం:**



కాళేశ్వరం అవినీతి నుంచి బయటపడేందుకు భారాస నేతలు అపసోపాలు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. దీనిపై విచారణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. సిబిఐ విచారణకు మాత్రం ఎందుకు అంగీకరించడం లేదన్నారు. అందుకే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారాస అవినీతిపై ఆయన మీడియాతో మాట్లాడారు. భారాస నేతలారా.. కాళేశ్వరం ఎంత డొల్ల ప్రాజెక్టో ఎన్డీఎస్ఏ నివేదిక చదివి తెలుసు కోవాలన్నారు. ఐఐటీలో చదువుకున్న అత్యుతన్న వేధావులు, నిపుణుల బృందం కాళేశ్వరం సందర్శించి లోపాలను ఎత్తిచూపిందన్నారు. 'కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, నాణ్యతా లోపాలు, మోరాయించిన మోటార్లు, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎన్డీఎస్ఏ స్పష్టంగా వెల్లడిరచింది. అయినా ఎన్డీఎస్ఏ నివేదికను భారాస నేతలు తప్పుపట్టడాన్ని ఖండిస్తున్నా. పీసీ ఘోష్ కమిషన్ విచారణ సందర్భంగా భారాస నేతలు కారుకూతలు కూశారు. భారాస నేతల అవినీతిని భాజపా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరగాలని రాహుల్ గాంధీ చెప్పిన మాటలు మర్చిపోయారా? అసెంబ్లీ లోపల, బయట కూడా సీఎం, మంత్రులు కాళేశ్వరం అవినీతిపై మాట్లాడారు కదా? పీసీ ఘోష్ కమిషన్ విచారణను నీరుగార్చేందుకు కుట్ర జరుగుతోంది. భారాస చేసిన తప్పులకు శిక్షణ అనుభవించక తప్పదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా'అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.

# భారత్ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ

- ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత నరేంద్ర మోదీ
- కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్, జూన్ 23(నినాదం న్యూస్): భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ అని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని పరితపించడమే కాకుండా 370 ఆర్టికల్ రద్దు కోసం బలిదానమయ్యారని తెలిపారు. తన జీవిత సర్వస్వం సిద్ధాంతానికే అంకితం చేయడమే కాకుండా ఆ సిద్ధాంతం కోసం అధికార పదవులను కూడా తృణప్రాయంగా త్యజించిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అని స్మరించుకున్నారు. ఈరోజు శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి. ఈ సందర్భంగా బండి సంజయ్ కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు తన మాతృమూర్తితో కలిసి మొక్కను నాటారు. అనంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.దేశం కోసం యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలని జన సంఘ్ కార్యకర్తలను పిలుపునివ్వడమే కాకుండా కార్యకర్తలకు ఊపిరిపోసి పాకిస్థాన్ పై యుద్ధం చేయడానికి పంపిన వీరుడు. పార్టీ, వ్యక్తులు, రాజకీయం కంటే దేశమే ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప నేత శ్యామాప్రసాద్ ముఖర్జీ. స్వతంత్ర ఫలాలు అట్టడుగు స్థాయి వరకు తీసుకెళ్లాలని పార్లమెంట్ లో పోరాడిన... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సైతం శ్యామాప్రసాద్ కు మద్దతు తెలిపారంటే ఆయన గొప్పతనం, కమిట్ మెంట్ ను అర్ధం చేసుకోవచ్చు. ఆనాడు పార్లమెంట్ లో నెహ్రూ మాట్లాడుతూ 'నీ పార్టీ ఎంత నువ్వెంత నీ పార్టీని మొత్తాన్ని అణిచివేస్తాను' అని చెబితే.... అందుకు ప్రతిగా నా పార్టీని అణిచివేయాలని చూసే నీ ఆలోచనను అణిచివేస్తానని దీటుగా సమాధానమిచ్చిన నాయకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ. 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన మహనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ. ఆనాడు పర్మిట్ అవసరం లేదని పేర్కొంటూ కశ్మీర్ బయలుదేరిన శ్యామా ప్రసాద్ ముఖర్జీని నాటి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి కనీస సౌకర్యాలు లేని జైల్లో నిర్బంధానికి గురి చేసింది. ఆనాడు అటువైపుగా వెళుతున్న నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ముఖర్జీని పరామర్శించాలని సోయి లేకుండా వెళ్లిపోయారు. ఆ నిర్బంధంలోనే అనుమానాస్పద స్థితిలో ముఖర్జీ మరణిస్తే కనీసం విచారణ జరపని అమానవీయ ప్రభుత్వం కాంగ్రెస్ ది. ఆయన చనిపోయాక కాశ్మీర్ కు వెళ్లడానికి ఉన్న పర్మిట్ విధానాన్ని నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసింది. ఇది బీజేపీ సాధించిన తొలి విజయం. 370 ఆర్టికల్ ను రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలు కన్న ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చిన మహోనేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ. భారతదేశం ఆర్థిక స్వావలంబన సాధించాలని నిరంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ తపిస్తే... మేక్ ఇన్ ఇండియాతో ఆయన కలలను సాకారం చేసి సిద్ధాంతాల అమలుకు పరిపూర్ణంగా కట్టుబడి పనిచేస్తున్న గొప్ప నాయకుడు మోదీ. మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రదేశాలతో పోటీ పడుతోంది. దేశ ప్రజలంతా మోదీ సర్కార్ కు అండగా నిలిచి భారత్ ను విశ్వగురు స్థానంలో నిలపాలన్న లక్ష్యంలో భాగ స్వాములు కావాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, మాజీ కార్పొరేటర్లు బండ రమణారెడ్డి, కొలగాని శ్రీనివాస్ సహా పలువురు పాల్గొన్నారు.

# చిట్టీల పేరుతో టోకరా..

- 4 కోట్లతో ఉడాయింపు
- పోలీసుస్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు



నల్లగొండ ప్రతినిధి. జూన్ 23( నినాదం న్యూస్): నమ్మిందే అదును చూసి నమ్మిన వారిని నట్టేట ముంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టి రాత్రికి రాత్రే కుటుంబంతో సహా ఇంటికి తాళం వేసి పరారైన ఓ ప్రైవేటు చిట్టీల వ్యాపారి సంఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో చోటు చేసుకుంది. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ కు చెందిన కటకం సైదిరెడ్డి గత 15 ఏళ్లకు పైగా చిట్టీల వ్యాపారం సాగిస్తున్నాడు. స్థానికులతో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకొని చిట్టీల వ్యాపారం మొదలుపెట్టాడు. 70 మందికి పైగా సభ్యులను ఏర్పాటు చేసుకొని రెండు లక్షల నుంచి 10 లక్షల వరకు చిట్టీలు నడుపుతూ కొంతకాలంగా సక్రమంగా చెల్లింపులు చేస్తూ వస్తున్నాడు. గత కొద్ది నెలలుగా చిట్టీలు పాడిన సభ్యులకు డబ్బులు చెల్లించక కాలయాపన చేశాడు. ఇంటికి వెళ్లిన లేకపోవడం సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో అనుమానం వచ్చిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఇది తెలిసిన చిట్టీల వ్యాపారి సైదిరెడ్డి రాత్రికి రాత్రే ఇంటికి తాళం వేసి కుటుంబంతో సహా ఉడాయించాడు. మొత్తం మీద 70 మంది సభ్యుల నుండి మూడు కోట్లకు పైగా వసూలు చేసి పరారైనట్లు తెలుస్తుంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు చిట్టీల వ్యాపారి సైదిరెడ్డి వేటలో ఉన్నారు.

# ఒలంపిక్ క్రీడల ఔనత్యాన్ని చాటిన అల్ఫోర్స్




అల్ఫోర్స్
విద్యాసంస్థల అధినేత
డా వి నరేందర్ రెడ్డి

కరీంనగర్, జూన్ 23 (నినాదం న్యూస్): ఒలంపిక్ క్రీడలకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని వీటి ద్వారానే దేశాల మధ్య సహాయం సమన్వయాన్ని ఏర్పాటు చేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో స్ఫూర్తిదాయ కంగా నిర్వహింప బడినటువంటి అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి క్రీడా జ్యోతిని వెలిగించి పతాకావిష్కరణ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఒలంపిక్ క్రీడలు చాలా పురాతనమైనవని ఈ క్రీడల ద్వారా వివిధ దేశాల పట్ల సత్సంబందాలు కొనసాగుతు న్నాయని వివిధ దేశాల మధ్య వైరం ఉన్నప్పటికి ఈ క్రీడల ద్వార సమసిపోతుందని శాంతి స్థాపనకు మార్గం సఖమం అవుతుందనీ తెలుపుతూ క్రీడల ద్వారా దేశ ఔనత్యాన్ని పెంపొందించడమే కాకుండా ఆర్థికంగా దేశానికి వనరులు పెరుగుతాయని ముఖ్యంగా ప్రజల యొక్క తలసరి ఆదాయం సైతం పెరుగుతుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. మన దేశంలో భారతదేశ ప్రభుత్వం వారు అనేక సదుపాయాలతో పాటు పారితోషకాలను సైతం ఇస్తున్నదని వీటన్నింటిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకున్నట్లైతే క్రీడలలో అగ్రగామిగా ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. భారతదేశంలో భారత్ ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ప్రోత్సహకాలను అంద జేయడం శుభ పరిణామమని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన టువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధానంగా క్రీడల్లో జరిగే లాభాలు ఏ ఇతర వాటిలో ఉండవని తెలిపిన నృత్యప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు పారితోషకాలను అందజేసి అభినందిస్తూ భవిష్యత్తుల్లో పలు క్రీడా పోటీలలో పాల్గొని క్రీడా స్ఫూర్తి చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో 117 ఫిర్యాదులు


- ఆయా శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
- ఆదేశాలు జారీ చేసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ మల్కాజ్‌గిరి, జూన్23,(నినాదం న్యూస్): ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారలకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియతో కలిసి కలెక్టరు 117 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, జూన్ 23 ( నినాదాలు న్యూస్): మహేశ్వరం నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ సోమ మహేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మాజీ మంత్రి ఎమ్మెల్యేను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గంలో గులాబీ జెండా మరోసారి ఎగిరే సమయం వచ్చిందన్నారు. మహేశ్వరం గడ్డపె బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలంతా సైనికుల్లా ముందుకు రావాలి. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఊర్లో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయం. రైతు బంధు, 24 గంటల ఉచిత కరెంటు, జర్నలిస్టులకు ప్లాట్లు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కల్యాణ లక్ష్మి వంటి పథకాలు గతంలో బీఆర్ఎస్ హయాంలోనే సాధ్యమైందని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో మోసం చేశారు. 6 గ్యారంటీలు పేరిట హామీల పేరిట ప్రజలను నమ్మించి మోసంచేసింది. ఇప్పుడు ప్రజలు పూర్తిగా నమ్మకం కోల్పోయారు. చైతన్యవంతమైన మహేశ్వరం నియోజకవర్గం గడ్డపై ప్రజలు తిరిగి గులాబీ జెండా ఎగురావేయాలని కోరుకుంటున్నారు. కాంగ్రెస్ మాటల మాయలో పడిన ప్రజలు మోసపోయామని గ్రహించి ప్రజలు నిజం తెలుసుకొని వచ్చే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలందరూ ఒక్కటై, కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పేలా ప్రజా తీర్పు తీసుకురావాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు అభిమానులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్ (కోడ్: 05172)
2వ అంతస్తు, TSRTC కమ్యూటర్స్ అమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500095. తెలంగాణ రాష్ట్రం, ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన
(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన స్థిరాస్తిని స్వాధీనం చేసుకున్నారు, ఈ చట్టంలోని సెక్షన్ 13(2) కింద **తేది: 08-06-2022**తో జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ప్రకారం, రుణగ్రహీత/హామీదారుడు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరారు.
సెక్యూర్డ్ ఆస్తిని **07-11-2022**న స్వాధీనం చేసుకున్నారు..
ఈ ప్రచురణ తేదీ నుండి **30 రోజులలోపు** బకాయిలు తిరిగి చెల్లించకపోతే, క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని **బహిరంగ ఇ-వేలం** ద్వారా విక్రయించబడుతుందని ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది.
బహిరంగ వేలం లేదా కొటేషన్లు/టెండర్లను కోరడం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా నోటీసు ప్రచురించే తేదీకి ముందు ఎప్పుడైనా సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునే హక్కుకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలను రుణగ్రహీత/హామీదారు దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాము. బ్యాంకు చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు మొత్తం బకాయిలను చెల్లించడం ద్వారా సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునే హక్కు వారికి ఉంది.
**ఖాతా/ రుణగ్రహీత పేరు / యజమాని / భాగస్వాములు / హామీదారులు / ఆస్తి యజమాని మొదలైన వారి పేరు & చిరునామా:** మెస్సర్స్ వైష్ణవి గ్లోబల్ అవెన్యూస్ అండ్ ఇన్ఫ్రా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధిగా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నాయుడు వెంకట్ రావు, డైరెక్టర్ శ్రీ నాయుడు రాజేంద్ర ప్రసాద్ డైరెక్టర్ శ్రీమతి నాయుడు నిర్మలా దేవి. ప్లాట్ నెం.56, సైబర్ మెడోస్, మసీదు బండా, కొండాపూర్, హైదరాబాద్- 500084. మెస్సర్స్ వైష్ణవి గ్లోబల్ అవెన్యూస్ అండ్ ఇన్ఫ్రా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధిగా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నాయుడు వెంకట్ రావు, డైరెక్టర్ శ్రీ నాయుడు రాజేంద్ర ప్రసాద్ డైరెక్టర్ శ్రీమతి నాయుడు నిర్మలా దేవి. ప్లాట్ నెం.159, రోడ్ నెం.16, ప్రశాషన్ నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033. మెస్సర్స్ వైష్ణవి గ్లోబల్ అవెన్యూస్ అండ్ ఇన్ఫ్రా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధిగా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నాయుడు వెంకట్ రావు, డైరెక్టర్ శ్రీ నాయుడు రాజేంద్ర ప్రసాద్, డైరెక్టర్ శ్రీమతి నాయుడు నిర్మలా దేవి. ప్లాట్ నెం. 163, రోడ్ నెం.72, ప్రశాసన్ నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500084. శ్రీ నాయుడు వెంకట్ రావు, 1-155/1, గుంటపల్లి పోస్ట్, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణా జిల్లా- 521241, ఆం.ప్ర. శ్రీ. నాయుడు రాజేంద్ర ప్రసాద్, 1-155/1, గుంటపల్లి పోస్ట్, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. శ్రీమతి నాయుడు నిర్మలా దేవి, 1-155/1, గుంటపల్లి పోస్ట్, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. శ్రీమతి ఎన్. పరిపూర్ణ, 1-155/1, గుంటపల్లి పోస్ట్, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణా జిల్లా- 521241, ఆం.ప్ర.
**ఖాతా నెం.లు CC-32450941811 మరియు GECL-39640743438**

తనఖా పెట్టిన/చార్జ్ యందున్న ఆస్తి వివరణ
ఎస్ఆర్ఓ ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా వద్ద నమోదైన డాక్యుమెంట్ నెం. 3461 తేదీ.05.07.2008 ప్రకారం శ్రీమతి నాయుడు పరిపూర్ణ భర్త శ్రీ ఎన్.వెంకట్రావుకి చెంది ఉండి కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని ఇబ్రహీంపట్నంలోని సర్వే నెం.96/2లోని ఎ.2-60 సెంట్లు లేదా 1.0522 హెక్టార్ల శేరి డ్రై భూమి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** గాదె వీరారెడ్డి, మునగాల సీతారామమ్మ, భీమరెడ్డి వెంకటరెడ్డి ఇతరుల భూమి. **దక్షిణం:** కొంత విస్తీర్ణం మేరకు డొంకా రోడ్డు, కొంత విస్తీర్ణం వరకు ఇతరులకు విక్రయించిన ముప్పా నరసింహారావు భూమి. **పశ్చిమం:** కొంత విస్తీర్ణం వరకు ఇతరులకు విక్రయించిన ముప్పా నరసింహారావు భూమి, కొంత విస్తీర్ణం వరకు మారుపూడి ప్రభాకర్ రావు భూమి, కొంత విస్తీర్ణం వరకు జంపాల నాగేశ్వరరావు భూమి. **ఉత్తరం:** కొంత విస్తీర్ణం వరకు మారుపూడి ప్రభాకర్ రావు భూమి, కొంత విస్తీర్ణం వరకు జంపాల నాగేశ్వరరావు భూమి.
**బకాయి మొత్తం: 20-06-2025 నాటికి రూ.9,60,66,613/- (రూపాయలు తొమ్మిది కోట్ల అరవై లక్షల అరవై ఆరు వేల ఆరు వందల పదమూడు మాత్రమే)**
తేదీ : 21-06-2025, ప్రదేశం: హైదరాబాద్. సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్ (కోడ్: 05172)
2వ అంతస్తు, TSRTC కమ్యూటర్స్ అమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500095. తెలంగాణ రాష్ట్రం, ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

వాహనాల అమ్మకం కొరకు ప్రకటన (NON-SARFAESI చట్టం అమ్మకం)
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన చరాస్తులు (వాహనాలు)ను బ్యాంక్‌కు తనఖాపెట్టగా వాటిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి ద్వారా **భౌతికముగా స్వాధీనం** చేసుకొని **బ్యాంక్‌కు** రావలసిన బకాయిలు డిఆర్‌టి-1, హైదరాబాద్ ఉత్తర్వులోని ఓఎ నెం.314/2024 లో డిక్రీ చేసిన రేటు ప్రకారం **23-06-2025 నాటికి రూ.1,62,37,311/- (రూపాయలు ఒక కోటి అరవై రెండు లక్షల ముప్పై ఏడు వేల మూడు వందల పదకొండు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులతో శ్రీ యెరుకలి రవి కుమార్, ఇం.నెం. 8-[illegible], నాగర్‌కర్నూల్- 509235 వారి నుండి వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన వాహనాలను **"ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన"** తేది: **22.07.2025**న అమ్మకం [illegible] తెలిసిన తాకట్టు రుణ భారములు ఏవైనా ఉంటే వాటితో కలిపి వాహనాల సంక్షిప్త వివరణ,

1) వాహనం TS31TA5955 నంబర్ కింద రిజిస్టర్ చేయబడింది. వాహనం రిజిస్ట్రేషన్ తేదీ 09.02.2023 మరియు ఇది 11.11.2022లో తయారు చేయబడింది. ఇది అశోక్ లేలాండ్ మోడల్ VK2011.4T6R, 222WB-COWL-NON-AC-RAD TYR BSVI 5766 సిసి సామర్థ్యం గల డీజిల్ ఇంజిన్. ఈ వాహనం 60 సీటింగ్ సామర్థ్యం గల కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సు. ఇది తెలుపు మరియు ఆకుపచ్చ రంగులో ఉంటుంది మరియు ఇంది మంచి కండిషన్‌లో జాబితా చేయబడింది. ఇది అందుబాటులో ఉన్న క్లచ్ మరియు గేర్‌బాక్స్‌తో సెలూన్ బాడీ రకాన్ని కలిగి ఉంది. ఇంజిన్ నంబర్ NBEZ420244 మరియు ఛాసిస్ నంబర్ MB1PBEHD7NEBJ6069. ఈ వాహనం మెస్సర్స్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద తనఖాలో ఉంది. ఫిట్‌నెస్ సర్టిఫికేట్ (ఎఫ్.సి.) నంబర్ FC/285/2023/TS031, 07.02.2025 వరకు చెల్లుతుంది. వాహనం యొక్క పర్మిట్ నంబర్ TS031/517/SCP/2023 మరియు ఇది 16.02.2028 వరకు చెల్లుతుంది.
బ్యాంకుకు తెలిసిన తాకట్టు రుణభారములు: లేవు.
రిజర్వ్ ధర: రూ.18,00,000/-, బయానా: రూ.1,80,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.20,000/-, వేలం తేదీ: 22-07-2025, వేలం సమయం: మ. 12:00 గం.ల నుండి మ. 3:00 గం.ల వరకు
ఆస్తి ఐడి: SBIN000173337591.

2) వాహనం TS31TA0009 నంబర్ కింద నమోదు చేయబడింది. ఈ వాహనం రిజిస్ట్రేషన్ తేదీ 09.02.2023 మరియు దీనిని 11.11.2022లో తయారు చేశారు. ఇది అశోక్ లేలాండ్ మోడల్ VK2011.4T6R, 222WB-COWL-NON-AC-RAD TYR BSVI, దీని డీజిల్ ఇంజిన్ 5760 సిసి సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ వాహనం 60 మంది సీటింగ్ సామర్థ్యం కలిగిన కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సు. ఇది తెలుపు మరియు నీలం రంగులో ఉంటుంది మరియు ఇది మంచి కండీషన్‌లో జాబితా చేయబడింది. ఇది అందుబాటులో ఉన్న క్లచ్ మరియు గేర్‌బాక్స్‌తో సెలూన్ బాడీ రకాన్ని కలిగి ఉంది. ఇంజిన్ నంబర్ NBEZ420076 మరియు ఛాసిస్ నంబర్ MB1PBE-HDXNEBJ6065. ఈ వాహనం మెస్సర్స్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద తనఖాలో ఉంది. ఫిట్‌నెస్ సర్టిఫికేట్ (ఎఫ్.సి.) నంబర్ FC/286/2023/TS031, 07.02.2025 వరకు చెల్లుతుంది. వాహనం యొక్క పర్మిట్ నంబర్ TS031/516/SCP/2023 మరియు ఇది 16.02.2028 వరకు చెల్లుతుంది.
బ్యాంకుకు తెలిసిన తాకట్టు రుణభారములు: లేవు.
రిజర్వ్ ధర: రూ.18,00,000/-, బయానా: రూ.1,80,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.20,000/-, వేలం తేదీ: 22-07-2025, వేలం సమయం: మ. 12:00 గం.ల నుండి మ. 3:00 గం.ల వరకు
ఆస్తి ఐడి: SBIN000173337592

3) వాహనం TS31TA0555 నంబర్ కింద రిజిస్టర్ చేయబడింది. వాహనం యొక్క రిజిస్ట్రేషన్ తేదీ 11.01.2023 మరియు ఇది 11.11.2022లో తయారు చేయబడింది. ఇది అశోక్ లేలాండ్ మోడల్ VK2011.4T6R, 222WB-COWL-NON-AC-RAD TYR BSVI , దీని డీజిల్ ఇంజిన్ 5760 సిసి సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ వాహనం 60 మంది సీటింగ్ కెపాసిటీ కలిగిన కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సు. ఇది తెలుపు మరియు ఆకుపచ్చ రంగులో ఉంటుంది మరియు ఇది మంచి కండిషన్‌లో జాబితా చేయబడింది. ఇది క్లచ్ మరియు గేర్‌బాక్స్ అందుబాటులో ఉన్న సెలూన్ బాడీ రకాన్ని కలిగి ఉంది. ఇంజిన్ నంబర్ NBEZ420785 మరియు ఛాసిస్ నంబర్ MB1PBEHD8NEBJ6852. ఈ వాహనం మెస్సర్స్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద తనఖాలో ఉంది. ఫిట్‌నెస్ సర్టిఫికేట్ (ఎఫ్.సి.) నంబర్ FC/78/2023/TS031, ఇది 10.01.2025 వరకు చెల్లుతుంది. వాహనం యొక్క పర్మిట్ నంబర్ TS031/282/SCP/2023 మరియు ఇది 16.02.2028 వరకు చెల్లుతుంది.
బ్యాంకుకు తెలిసిన తాకట్టు రుణభారములు: లేవు.
రిజర్వ్ ధర: రూ.18,00,000/-, బయానా: రూ.1,80,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.20,000/-, వేలం తేదీ: 22-07-2025, వేలం సమయం: మ. 12:00 గం.ల నుండి మ. 3:00 గం.ల వరకు
ఆస్తి ఐడి: SBIN000173337593.

4) ఈ వాహనం TS31TA5999 నంబర్ కింద రిజిస్టర్ చేయబడింది. ఈ వాహనం రిజిస్ట్రేషన్ తేదీ 11.01.2023 మరియు దీనిని 11.11.2022లో తయారు చేశారు. ఇది అశోక్ లేలాండ్ మోడల్ VK2011.4T6R, 222WB-COWL-NON-AC-RAD TYR BSVI, దీని డీజిల్ ఇంజిన్ 5760 సి.సి. సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ వాహనం 60 సీటింగ్ సామర్థ్యం కలిగిన కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సు. ఇది తెలుపు మరియు ఆకుపచ్చ రంగులో ఉంటుంది మరియు ఇది మంచి కండీషన్‌లో జాబితా చేయబడింది. ఇది అందుబాటులో ఉన్న క్లచ్ మరియు గేర్‌బాక్స్‌తో సెలూన్ బాడీ రకాన్ని కలిగి ఉంది. ఇంజిన్ నంబర్ NBEZ420244 మరియు ఛాసిస్ నంబర్ MB1PBEHD6NEBJ6581. ఈ వాహనం మెస్సర్స్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద తనఖాలో ఉంది. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ (ఎఫ్.సి.) నంబర్ FC/285/2023/TS031, ఇది 10.01.2025 వరకు చెల్లుతుంది. వాహనం యొక్క పర్మిట్ నంబర్ TS031/517/SCP/2023 మరియు ఇది 16.02.2028 వరకు చెల్లుతుంది.
బ్యాంకుకు తెలిసిన తాకట్టు రుణభారములు: లేవు.
రిజర్వ్ ధర: రూ.18,00,000/-, బయానా: రూ.1,80,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.20,000/-, వేలం తేదీ: 22-07-2025, వేలం సమయం: మ. 12:00 గం.ల నుండి మ. 3:00 గం.ల వరకు
ఆస్తి ఐడి: SBIN000173337594.

కోఆర్డినేట్స్: **16.757472, 77.983417** (వాహనాలు పార్క్ చేసిన ప్రైవేట్ యార్డ్ స్థానాన్ని కనుగొనడానికి దీన్ని గూగుల్ మ్యాప్స్‌లో టైప్ చేయండి).
గమనిక: వర్తించే అన్ని పన్నులు, ఆర్‌టిఓ, ఇన్సూరెన్స్, బదిలీ రుసుము, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు వాహనానికి సంబంధించిన ఏవైనా ఇతర ఖర్చులను విజయవంతమైన బిడ్డర్ భరిస్తారు. బిడ్డర్ చెల్లింపు తేదీ నుండి 30 రోజుల్లోపు యాజమాన్య బదిలీని పూర్తి చేయాలి. రవాణా, యాజమాన్య బదిలీ మరియు వాహన ఇన్సూరెన్స్‌కు సంబంధించిన అన్ని ఖర్చులను బిడ్డర్ భరించాలి. లోపాలు, నష్టాలు లేదా తప్పిపోయిన భాగాలు ఏవైనా ఉంటే బ్యాంకు ఎటువంటి బాధ్యత వహించదు. అమ్మకానికి ముందు లేదా తరువాత వాహనానికి సంబంధించిన ఏవైనా బకాయిలు, జరిమానాలు, జరిమానాలు లేదా ఇతర బాధ్యతలకు బ్యాంక్ బాధ్యత వహించదు. ఏదైనా కారణం చేతనైనా అమ్మకం రద్దు చేయబడితే, బిడ్డర్ ఎటువంటి వడ్డీ, నష్టపరిహారం లేదా పరిహారం లేకుండా బిడ్ మొత్తాన్ని లేదా డిపాజిట్ చేసిన మొత్తాన్ని తిరిగి పొందే హక్కును కలిగి ఉంటారు.
1. పైన పేర్కొన్న ఆస్తి యొక్క ఇ-వేలంలో పాల్గొనడానికి వేలం తేదీకి ముందుగానే బ్రౌజర్‌లోని బిడ్డర్లు వెబ్ పోర్టల్ URL: https://baanknet.com లో తమను తాము నమోదు చేసుకోవాలని అభ్యర్థించారు.
2. లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ పత్రాలను సమర్పించడం, శిక్షణ / ప్రదర్శన, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్‌పై నిబంధనలు & షరతులు మొదలైన వాటిలో సహాయం అవసరమైన ఆసక్తిగల బిడ్డర్లు https://baanknet.com వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చును.
3. అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు వెబ్‌సైట్ URL: https://baanknet.comలో ఏర్పాటు చేయబడిన లింక్‌ను రెఫర్ చేయగలరు.
మరిన్ని వివరాల కొరకు 21-07-2025న సా. 5.00 గం.లలో ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏదైనా పని దినమున దిగువ అధికారులను సంప్రదించగలరు. 1). శ్రీ సందీప్ పరిదాల, మేనేజర్, మొబైల్ నంబర్. 8985903747. 2). శ్రీ గంజి ప్రసాద్, చీఫ్ మేనేజర్, మొబైల్ నంబర్. 9866986725.
తేదీ: 23-06-2025, ప్రదేశం: హైదరాబాద్ సం/-అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB-1, హైదరాబాద్

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
మాధాపూర్ బ్రాంచ్,
ప్లాట్ నెం. 38, డోర్ నెం. 1-98/11/3, గ్రౌండ్ ఫ్లోర్, (వివిఆర్ గెస్ట్ హౌస్), అమంత్రన్ హోటల్ ప్రక్కన, హైటెక్ థియేటర్ రోడ్, అరుణోదయ కాలనీ, మాదాపూర్, హైదరాబాద్-500081, ఫోన్: 040-23100511, 23100512, 040-23100513. madhapur.telangana@bankofindia.co.in

అనుబంధము F
అనుబంధము-IV
(రూల్ 8(1)ని చూడుము)
స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా (సంస్థ యొక్క పేరు)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 16.04.2025** ప్రకారము రుణగ్రహీతలు **శ్రీ మదిరెడ్డి అరవింద్ రెడ్డి & శ్రీమతి మదిరెడ్డి దేవి** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 89,39,472.84 + UCI (రూపాయలు ఎనభై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు వందల డెబ్బై రెండు మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే + వసూలు చేయని వడ్డీ)** లను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.
సదరు రుణగ్రహీత రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 19 జూన్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సంస్థ యొక్క పేరు) వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 89,39,472.84** మరియు వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటలో లభ్యతనందు గల సమయమునకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 నందలి ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది.

స్థిరాస్తి వివరణ:
ఎల్.బి. నగర్, సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ రెవెన్యూ మం॥, అల్మాస్‌గూడ గ్రా॥, వినాయక హిల్స్ వద్ద సర్వే నెంలు. 94, 95, 96, 97 & 103 లలో 137.5 చ॥గ॥లు లేదా 114.96 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 81 పడమటి భాగములో 700.00 చ॥అ॥లు గల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 700.00 చ॥అ॥ల గల మొదటి అంతస్తు, మొత్తం ప్లింత్ ఏరియా 1400.00 చ॥అ॥లు గల ఆర్.సి.సి. రూఫ్ కలిగిన సగం పూర్తైన నివాస గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 150, **దక్షిణం:** 20' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 81 తూర్పు భాగము, **పడమర:** ప్లాట్ నెం. 82.
తేది: 19.06.2025, ప్రదేశం: హైదరాబాద్, సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా,

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్ (కోడ్: 05172)
2వ అంతస్తు, TSRTC కమ్యూటర్స్ అమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500095. తెలంగాణ రాష్ట్రం, ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన
(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన స్థిరాస్తిని స్వాధీనం చేసుకున్నారు, ఈ చట్టంలోని సెక్షన్ 13(2) కింద **తేది: 02-05-2022**తో జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ప్రకారం, రుణగ్రహీత/హామీదారుడు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరారు.
సెక్యూర్డ్ ఆస్తిని **15-10-2022**న స్వాధీనం చేసుకున్నారు..
ఈ ప్రచురణ తేదీ నుండి **30 రోజులలోపు** బకాయిలు తిరిగి చెల్లించకపోతే, క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని **బహిరంగ ఇ-వేలం** ద్వారా విక్రయించబడుతుందని ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది.
బహిరంగ వేలం లేదా కొటేషన్లు/టెండర్లను కోరడం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా నోటీసు ప్రచురించే తేదీకి ముందు ఎప్పుడైనా సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునే హక్కుకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలను రుణగ్రహీత/హామీదారు దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాము. బ్యాంకు చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు మొత్తం బకాయిలను చెల్లించడం ద్వారా సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునే హక్కు వారికి ఉంది.
**ఖాతా/ రుణగ్రహీత/యజమాని/భాగస్వాములు/హామీదారులు/ఆస్తి యజమాని మొదలైనవి వారి పేరు & చిరునామా: (1) శ్రీ వరలక్ష్మి సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్,** 10-1-36/18, రాంనగర్, కరీంనగర్, కరీంనగర్ జిల్లా, తెలంగాణ - 505001. **(2) శ్రీ ఈగ గట్టుమల్లయ్య, తండ్రి నర్సయ్య,** ఇం.నెం. 10-1-36, ఫ్లాట్ నం.503, ఆదిత్య అపార్ట్‌మెంట్స్, రామ్‌నగర్, కరీంనగర్ -505001. **శ్రీ సుంకపాక విద్యాసాగర్ తండ్రి లేట్ మల్లయ్య,** ఇం.నెం.9-6-84, రాంనగర్, కరీంనగర్-505001.
**ఖాతా నెం. OD-ABL-38096563108, GECL-40235134767**

తనఖా పెట్టిన/చార్జ్ యందున్న ఆస్తి వివరణ
సబ్ జిల్లా రిజిస్ట్రేషన్ మరియు జిల్లా ఆఫీస్ కరీంనగర్ అధికార పరిధి క్రింద ఎస్ఆర్ఓ కరీంనగర్, రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 11181/2018 తేది: 25.10.2018 ప్రకారం సుంకపాక విద్యా సాగర్ తండ్రి ఎస్.మల్లయ్య పేరున ఉండి కరీంనగర్ టౌన్, కొతిరాంపూర్ లొకాలిటీ వద్ద ఉన్న సర్వే నెం. 758/ఏలోని 1210.00 చ.గ.లు లేదా 1016.00 చ.మీ.ల విస్తీర్ణం గల మొత్తం భూమితో నం.8-6-266ను కలిగి ఉన్న ఇంటి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 25.00 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** మహీంద్రా షోరూమ్ మరియు అశోక్ రెడ్డి యొక్క ఇం.నెం. 8-6-275, **తూర్పు:** విక్రేత భూమి. **పశ్చిమం:** అబ్దుల్ సలీమ్, నసీరుద్దీన్ మరియు ఎండి అజీజ్ యొక్క ఇం.నెం.8-6-267.
**బకాయి మొత్తం: తేది: 20.06.2025 నాటికి రూ.1,95,41,964/- (రూపాయలు ఒక కోటి తొంభై ఐదు లక్షలు నలభై ఒక వేల తొమ్మిది వందల అరవై నాలుగు మాత్రమే).**
తేదీ : 21-06-2025, ప్రదేశం: హైదరాబాద్. సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

HINDUJA HOUSING FINANCE
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై 600015
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

(రూల్ 8 (6)లోని నిబంధనను చూడండి) ఇ-వేలం సహిత అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం - IV-A) (రూల్ 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600 015 మరియు బ్రాంచ్ ఆఫీస్: 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ -505001కు తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే HHF యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయిల మొత్తం రూ. 15,06,519/- కి సంబంధించి "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్: www.bankeauctions.comలో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) /హామీదారు(లు)/ రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | రావలసిన బకాయి మొత్తం | స్వాధీనతా తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేదీ |
|---|---|---|---|---|---|
| 1. శ్రీ సూర వెంకన్న ... రుణగ్రహీత 2. శ్రీమతి సూర రేణుక ... సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: ఇ.నెం. 4-65/2ఎ/4/6, హనుమాన్‌నగర్, కరీంనగర్ అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా-505001 LAN - AP-WGL-KRNR-A000000713 | 31.12.2024 మరియు రూ. 14,12,612/- (రూపాయలు పధ్నాలుగు లక్షల పన్నెండు వేల ఆరు వందల పన్నెండు మాత్రమే) | తేది: 06.07.2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 15,06,519/- (రూపాయలు పదిహేను లక్షల ఆరు వేల ఐదు వందల పంతొమ్మిది మాత్రమే) | 12-09-2024 | రూ. 24,27,040/- | 20.07.2025న 1100 గం॥ల నుండి 1400గం॥ల వరకు / బయానా చివరి తేది: 25 జూలై, 2025న సా॥ 5 గం॥ల వరకు |
| | | | బిడ్డు పెంపుదల మొత్తం 10,000/- | బయానా (ఇఎండి) రూ. 2,42,704/- | ఇ-వేలం తేదీ/సమయం: 27-జూలై-2025న 1100 గంటలు-1300 గంటలు. |

స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఉప జిల్లా కరీంనగర్ అధికార పరిధిలో కరీంనగర్ సిటీ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద కరీంనగర్ జిల్లా, రాంపూర్ వద్ద సర్వే నెం. 729 & 730లో 73.00 చ.గ.లు (లేదా) 61.32 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 2 భాగములో 625.25 చ.అ.ల ప్లింత్ ఏరియాతో డోర్ నెం. 8-6-111/2/ఇ/ఎన్/ఎ/1తో ఆర్‌సిసి గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 3, పడమర: ప్లాట్ నెం. 2 మిగులు భాగము, ఉత్తరం: 10' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇతరుల ప్లాట్.

చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC, సి) ఖాతా నెం.- HHFLTDAPWGLKRNRA713, డి) IFSC కోడ్:- HDFC0004989

**ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:-** 1. ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రిసోర్స్ ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. 2. ఆస్తి/ఆస్తుల వివరాలు (ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్ మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి) ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా లోపానికి [illegible]

తేదీ: 18.06.2025, ప్రదేశం: కరీంనగర్ సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

[illegible]

## చమురు కష్టలు తప్పవా?



పశ్చిమాసియా పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడి తరవాత ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు అమెరికా తోడు కావడంతో ఆజ్యం పోసినట్లు అయ్యింది. దీంతో ఇరాన్ చూస్తూ ఊరుకుంటుందని అనుకోవడానికి లేదు. తన సార్వభౌమాధికారాన్ని కాపాడుకునే ప్రయత్నంలో అది ఎంతకైనా తెగించవచ్చు. ఈ క్రమంలో చమురు రవాణా, ధరలపై ఆందోళన కలుగుతోంది. ఇరాన్‌పై అమెరికా దాడులు, హోర్ముజ్ జలసంధి మూసివేత హెచ్చరికలు ఆసియా మార్కెట్‌లపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. సోమవారం ముడి చమురు ధరలు 2 శాతానికి పైగా పెరిగి ఐదు నెలల గరిష్ఠాన్ని తాకాయి. ఇరాన్ ప్రతీకార చర్యలపై ఆందోళనలు పతాకస్థాయికి చేరడంతో మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయిల్ తన దాడులను కొనసాగిస్తూనే ఉంది. అలాగే ఇరాన్ హెచ్చరికలతో అమెరికాలోని పలు నగరాల్లో అప్రమత్త హెచ్చరికలు చేశారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. ఈ యుద్ధం సంగతి ఎలా ఉన్నా, ఇది ఇలాగే కొనసాగితే మాత్రం చమురు దిగుమతులతో భారత్ కుదేలవుతుందన్న ఆందోళన నెలకొంది. హోర్ముజ్ జలసంధి మూసేస్తారన్న ఆందోళనల నడుమ ముడి చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్‌లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. అసలు హోర్ముజ్ జలసంధి మూసేస్తారా.. ఆ పరిస్థితి తలెత్తితే భారత్‌పై ప్రభావమెంత అనే చర్చలు మొదలయ్యాయి. ఇంధన రంగ నిపుణులు, పరిశీలకులు చెప్పిన దాని ప్రకారం, భారత్ ప్రస్తుతం మధ్య ప్రాచ్యం నుంచే కాకుండా రష్యా, యూఎస్, బ్రెజిల్ నుంచి కూడా చమురును దిగుమతి చేసుకుంటోంది. అనుకోని అవాంతరాలు తలెత్తిన సందర్భాల్లో ఈ దేశాల దిగుమతులతో చమురు లోటును భర్తీ చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంది. ప్రస్తుతం ప్రపంచంలో చమురు దిగుమతి, వినియోగంలో భారత్ మూడోస్థానంలో ఉంది. భారత ఇంధన అవసరాల్లో 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో 40 శాతం మధ్య ప్రాచ్య దేశాల నుంచే అందుతోంది. ఇదంతా హోర్ముజ్ జలసంధి మీదుగా భారత్‌కు చేరుతోంది. దిగుమతి చేసుకునే 5.1 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్ స్వదేశీ రిఫనరీల్లో పెట్రోల్, డీజిల్‌గా శుద్ధి చేసి ప్రజలకు పంపిణీ చేస్తోంది. ఇక మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మొదలైన నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను పెంచింది. సౌదీ, ఇరాక్ నుంచి వస్తున్న దిగుమతులతో సమానంగా రష్యా నుంచి ముడి చమురు తెచ్చుకుంటోంది. ప్రస్తుతం రోజుకు 2.1 నుంచి 2.2 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు భారత్‌కు వస్తోంది. మొత్తం చమురు దిగుమతుల్లో ఇది 35 శాతం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలుకాక మునుపు భారత్ మధ్య ప్రాచ్య దేశాల నుంచే చమురును ఎక్కువగా దిగుమతి చేసుకునేది. ఆ తరువాత దిగుమతుల్లో రష్యా వాటా పెరిగింది. అమెరికా ఆంక్షలు, ఐరోపాలో రష్యా ముడి చమురుకు డిమాండ్ తగ్గడం భారత్‌కు కలసి వచ్చింది. మార్కెట్‌లో తక్కువ ధరకే లభిస్తున్న రష్యా ముడి చమురు దిగుమతులను భారత్ క్రమంగా పెంచుకుంది. ఒకప్పుడు 1 శాతానికి కంటే తక్కువగా ఉన్న రష్యా చమురు దిగుమతులు ప్రస్తుతం దాదాపు 40 శాతానికి చేరుకున్నాయని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. అమెరికా చమురు దిగుమతులను కూడా భారత్ పెంచుతోంది. నెల వ్యవధిలోనే అమెరికా దిగుమతులు రోజుకు 2.80 లక్షల బ్యారెళ్ల నుంచి 4.93 లక్షల బ్యారెళ్లకు చేరుకున్నాయి. భారత్ సహజ వాయువును ఖతర్ నుంచి అధికంగా దిగుమతి చేసుకుంటోంది. అయితే, ఇవి హోర్ముజ్ మీదుగా కాకుండా మరో మార్గంలో భారత్‌కు చేరుతున్నాయి. సహజవాయువును భారత్‌కు సరఫరా చేసే ఆస్ట్రేయా, రష్యా, యూఎస్ కూడా హోర్ముజ్ మార్గాన్ని వినియోగించవు. ఇంధన కొరతను తీర్చుకునేందుకు భారత్ తన వద్ద ఉన్న వ్యూహాత్మక చమురు నిల్వలను వాడుకునే అవకాశం కూడా ఉంది. పది రోజుల దిగుమతులతో సమానమైన ఇంధన నిల్వలు ప్రస్తుతం దేశంలో ఉన్నాయి. పరిస్థితి నుంచి గట్టెక్కేందుకు అమెరికా, బ్రెజిల్ వంటి దేశాల నుంచి దిగుమతులు పెంచుకునే అవకాశం కూడా ఉందని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. హోర్ముజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడంతో ముడి ఇంధన ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. సోమవారం ధరల్లో ఏకంగా 2.8 శాతం పెరుగుదల కనిపించింది. తాజా ట్రేడింగ్‌లో యూఎస్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ (ముడి చమురు) ధర 2.8 శాతం మేర పెరిగి 75.98 డాలర్లు చేరుకుంది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.12 డాలర్లు చేరింది. యుద్ధ భయాలు కరెన్సీ మార్కెట్‌లనూ తీవ్ర ఒడిదుడుకులకు లోను చేశాయి. జపాన్ యెన్‌తో పోలిస్తే అమెరికా డాలర్ మారకం విలువ 0.25 శాతం పెరిగింది. ఇక యూరో మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 0.33 శాతం మేర తగ్గింది. కమోడిటీ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 0.1 శాతం తగ్గి 3363 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ అనిశ్చితిని అమెరికా మార్కెట్లు కొంత తట్టుకున్నట్టే కనిపించాయి. ఎస్ అండ్ పీ ఫ్యూచర్స్ 0.5 శాతం మేర తగ్గగా నాస్‌డాక్ 0.6 మేర నష్టాల్లో ఉంది. ఇక టోక్యో నిక్కీ ఇండెక్స్ 0.6 శాతం మేర, సియోల్ 1.4 శాతం మేర నష్టాల్లో ఉన్నాయి. సిడ్నీ సూచీ కూడా 0.7 నష్టాల్లో పడిపోయింది. ఐరోపాలో యూరోస్టాక్స్ 50 ఫ్యూచర్స్ కూడా 0.7 శాతం నష్టాల్లో ఉన్నాయి. ఎఫ్‌టీఎస్ఈ 0.5 శాతం మేర, డాక్స్ ఫ్యూచర్స్ 0.7 శాతం మేర నష్టాన్ని చవిచూసాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడి చమురు ధరలు ఇప్పటివరకూ 76 శాతం మేర పెరిగాయని జేపీ మోర్గన్ ఎనలిస్టులు చెబుతున్నారు. అయితే, హోర్ముజ్ జలసంధి మూసివేత జరిగితే బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 100 డాలర్లకు ఎగబాకినా ఆశ్చర్యపోనక్కర్లేదని కొందరు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే యుద్ధం ఎక్కువ కాలం కొనసాగితే అన్ని రకాలుగా భారత్‌కు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలుగ చేస్తుందని నిపునులు హెచ్చరిస్తున్నాయి.


ఎడిటోరియల్

## ఇజ్రాయిల్‌లో రష్యన్‌ల జనాభా ఎక్కువ

### అందుకే ఇరాన్‌కు మద్దతు ఇవ్వండ లేదు రష్యా అధ్యక్షుడు పుతిన్ సంచలన ప్రకటన



**మాస్కో:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. 'ఆపరే షన్ రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్ పై దాడులు చేస్తోన్న ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా కూడా రణరంగంలోకి దిగింది. టెహ్రాన్‌లో మెరుపు దాడులు చేసింది. ఇంత జరుగుతున్నా.. ఇరాన్‌కు సుదీర్ఘకాలంగా మిత్రదే శమైన రష్యా సాయం చేసేందుకు ముందుకు రాకపోవడంపై ఆశ్చర్యం నెలకొంది. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందించారు. ఈ యుద్ధంలో తాము తటస్థంగా ఎందుకు ఉంటున్నామో వివరించారు. 'ఒకప్పటి సోవియట్ యూనియన్, ఇప్పటి రష్యన్ ఫెడరేషన్‌కు చెందిన దాదాపు 20లక్షల మంది ఇజ్రాయెల్‌లో నివసిస్తున్నారు. మా దృష్టిలో ఇప్పుడది దాదాపు రష్యన్ మాట్లాడే దేశమే. దానిని పరిగణనలోకి తీసుకునే ఈ ఉద్రిక్తతల్లో మేం తటస్థంగా వ్యవహరించేందుకు ప్రయత్నిస్తున్నాం' అని సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌లో పుతిన్ వెల్లడిం చారు. మిత్ర దేశాలపై రష్యా నిజాయతీని కొంతమంది విమర్శిస్తున్నారని, వారంతా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే వారేనని పుతిన్ మండిపడ్డారు. అరబ్ దేశాలతో తమకు సుదీర్ఘకాలంగా అనుబంధం ఉందన్నారు. ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్‌లో రష్యా అబ్జర్వర్‌గా ఉన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇదిలా ఉండగా.. ఇరాన్‌కు అణ్వాయుధాలపై రష్యా మాజీ అధ్యక్షుడు, రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్ దిమిత్రి మెద్వెదేవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశానికి అణ్వాయుధాలను సరఫరా చేసేందుకు చాలా దేశాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అయితే, వాటి పేర్లను మాత్రం వెల్లడించలేదు. ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశమైన వేళ.. తటస్థంగా ఉంటామంటూ పుతిన్ వివరణ ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.



# ఇరాన్‌పై దాడులకు అమెరికాలో నిరసనలు

### ప్రజలు రోడ్లమీదకు వచ్చి ఆందోళనలు ఇరాన్ హెచ్చరికలలో పలు నగరాల్లో అప్రమత్తం

**ఇజ్రాయెల్‌కు మద్దతుగా.. ఇరాన్‌లోని కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించడం పట్ల ఆ దేశ ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో సోమవారం యూఎస్‌లోని బోస్టన్, వాషింగ్టన్, న్యూయార్క్ తదితర నగరాల్లో ప్రజలు రహదారులపైకి స్వచ్ఛందంగా తరలి వచ్చి ఆందోళనలు చేపట్టారు. ఆ క్రమంలో ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు ఇవ్వవద్దని.. ఇరాన్‌ను వదిలి పెట్టాలంటూ వారు ప్లకార్డులు చేత పట్టి బిగ్గరగా నినాదాలు చేశారు. రాన్‌తో ఉన్న వివాదాన్ని సైతం నిరోధించాలని ఈ సందర్భంగా అమెరికాను వారు కోరారు. అలాగే ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వడం మానేయాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సూచించారు. అదే విధంగా ఇరాన్‌తో యూదు దేశం వివాదంలో ఇకపై అమెరికాకు ఎటువంటి ప్రమేయం ఉండకూడదని వారు స్పష్టం చేశారు. అందు కోసం ప్రదర్శనకారులు బ్యానర్లు పట్టుకుని యుద్ధానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.**

**-వాషింగ్టన్**




ఆదివారం ఇరాన్‌లోని మూడు కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌ను వదిలేయాలంటూ అమెరికాకు ఆ దేశ ప్రజలు సూచించారు. బోస్టన్, చికాగోలోని పలు కీలక ప్రదేశాలతో పాటు వాషింగ్టన్ డీసీలోని అధ్యక్ష భవనం వైట్ హౌస్, న్యూయార్క్‌లోని టైమ్ స్క్వేర్ ఎదుట ప్రజలు ఈ ఆందోళనలు చేపట్టారు. మరోవైపు ప్రజలు ఆందోళనలకు దిగడంతో పలు నగరాల్లో ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో సంస్కృతిక, మతపరమైన, దౌత్య కార్యాలయల వద్ద భారీగా భద్రతా బలగాలను మోహరించారు. ఒకోవైపు అమెరికా వైమానిక దాడులపై ఐక్యరాజ్య సమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ ఇర్వానీ స్పందారు. ఆ క్రమంలో అమెరికాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యుద్ధంలో జోక్యం చేసుకో వద్దని చెప్పినా.. తమ మాటను అమెరికా పెడ చెవిన పెట్టిందని పేర్కొన్నారు. అమెరికాపై ఎప్పుడు.. ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది సైన్యం చూసుకుంటుం దని ఇర్వానీ స్పష్టం చేశారు. అంతకు ముందు ఇరానీ సుప్రీం కమాండర్ ఖమేనీ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్‌పై నిప్పులు చెరిగారు. కానీ ఇరాన్‌లోని అణు స్థావరాలపై వైమానిక దాడులు చేసిన అమెరికాను ఒక్క మాట అనకపోవడం గమనార్హం. ఇరాన్‌లో కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. ఈ నేపథ్యంలో ఇరాన్ స్పందించింది. ఈ దాడులతో దౌత్య సంబంధాలను అమెరికా నాశనం చేస్తుందంటూ ఐక్యరాజ్య సమితిలోని ఇరాన్ రాయ బారి అమీర్ సయ్యద్ ఇర్వానీ మండిపడ్డారు. అయితే అమెరికా వ్యవహా రాన్ని ఎప్పుడు ఏం చేయాలనేది తమ దేశ సైన్యం చూసుకుంటుందని ఇర్వానీ స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన చర్యలు చేపడుతుందని వివరించారు. ఆదివారం ఇరాన్‌లోని ముఖ్య అణు స్థావరాలు.. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌పై అమెరికా వైమానిక దాడు లు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్య సమితిలోని భద్రతా మండలి అత్యవసర సమా వేశం నిర్వహించింది. ఈ సంద ర్భంగా అంతర్జాతీయంగా శాంతి, భద్రతలకు పొంచి ఉన్న ముప్పు అనే అంశంపై చర్చించింది. ఈ సందర్భంగా ఇరాన్ రాయబారి అమిర్ సయ్యద్ ఇర్వానీ మాట్లా డుతూ.. ఈ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దంటూ అమెరికాను పదే పదే తాము సూచించినట్లు వివరించారు.

జూన్ 13, జూన్ 21వ తేదీల్లో ఇరాన్‌పై ఇజ్రాయెల్, యూఎస్ నిర్వహించిన దాడులను ఈ సందర్భంగా ఇర్వానీ ఖండించారు. ఈ రెండు దేశాలు అంతర్జాతీయ చట్టాలను అతిక్రమించాయని మండిపడ్డారు. యూఎస్, బ్రిటన్, ఫ్రాన్స్‌తో పాటు యూరోపియన్ యూనియన్‌లు రాజకీయ, చట్టవిరుద్ధంగా ప్రేరేపించిన చర్యల ఫలితంగా అవి జరిగాయని పేర్కొన్నారు. దౌత్య మార్గాలను ఇజ్రాయెల్ నాశనం చేస్తుందని విమర్శించారు. దౌత్యాన్ని నాశనం చేయాలని ఆ దేశం కంకణం కట్టుకుందంటూ ఇజ్రాయెల్‌పై ఇర్వానీ నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమెన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న వైఖరిపై ఇర్వానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌత్య సంబంధాలను అమెరికా నాశనం చేయాలని నిర్ణయించుకుందని గత వారం పలు యూరోపియన్ సభ్య దేశాలతో ఇరాన్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జరిపిన చర్చల్లో స్పష్టమైందని తెలిపారు. అలాంటి వేళ.. ఈ పరిస్థితిని ముగింపు ఎక్కడని ఇర్వానీ ఈ సందర్భంగా ప్రశ్నించారు.

## ఇరాన్‌పై విరుచుకు పడుతున్న ఇజ్రాయిల్

### 15 యుద్ధవిమాలతో పలు ప్రాంతాల్లో దాడులు



**టెలీఅవివ్:** ఇరాన్ వైమానిక స్థావరాలపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. దేశంలో పశ్చిమ, తూర్పు, మధ్య ప్రాంతాల్లో గల ఆరు వైమానిక స్థావరాలపై భీకర దాడులు చేసింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ మిలిటరీ తాజాగా వెల్లడించింది. దాడుల తాలూకు వీడియోలు కూడా షేర్ చేసింది. 15 యుద్ధ విమానాలతో ఈ దాడులు చేశామని తెలిపింది. రన్‌వేలు, భూగర్భంలోని బంకర్‌లు, ఓ రీఫ్యుయెలింగ్ ప్లేన్, ఎఫ్-14, ఎఫ్-5, ఏహెచ్-1 విహంగాలు, హెలికాప్టర్‌లు ధ్వంసమయ్యాయని పేర్కొంది. ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించాలనుకున్న యుద్ధ విమానాలను ధ్వంసం చేసినట్టు తెలిపింది. మిసైళ్లను నిల్వ చేసిన స్థావరాలను కూడా నాశనం చేసినట్టు పేర్కొంది. కచ్చితమైన నిఘా సమాచారంతో ఈ దాడులు చేసినట్టు వెల్లడించింది. ఇరాన్ మిలటరీ సామర్థ్యాలను దెబ్బతీసేందుకు నిరంతరం ప్రయత్నిస్తూ ఉంటామని, గగనతల యుద్ధంలో సంపూర్ణ ఆధిపత్యమే తమ లక్ష్యమని వెల్లడించింది. ఇరాన్ అణుస్థావరాలను అమెరికా ధ్వంసం చేశాక ఇజ్రాయెల్ మళ్లీ తన దాడులను కొనసాగిస్తోంది.

### ట్రంప్ 3వ ప్రపంచ యుద్ధానికి

# ఆజ్యం పోస్తున్నాడా !

**ఇరాన్ చేస్తున్న అణ్వాయుధాల తయారీ ప్రయత్నాలను వ్యతిరేకించిన ఇజ్రాయిల్ తీసుకున్న తీవ్ర నిర్ణయంతో ఇరాన్ న్యూక్లియర్ ప్రదేశాలను లేదా ఫెసిలిటీలను నేరుగా "ఆపరేషన్ రైజింగ్ లయన్" కోడ్‌తో బాంబులతో పేల్చి మరో యుద్ధానికి తెర లేపారు. ఇజ్రాయిలీ అగ్రనేత నేతన్యాహు. ఇప్పటికే ఉక్రెయిన్ - రష్యా, ఇజ్రాయిల్ - పాలస్తీనా యుద్ధాలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్న వేళ నేడు ఇజ్రాయిల్ - ఇరాన్ సంక్షోభం ముదిరినా వేళ అమెరికా 21 జూన్ 2025న ఇరాన్‌లోని మూడు అణ్వాయుధ తయారీ కేంద్రాలను బాంబులతో పేల్చడంతో ఈ సంక్షోభం మరో ప్రమాదకర మలుపు తిరగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.**





నేడు ఇజ్రాయిల్ పక్షాన అమెరికా చేసిన తీవ్ర దాడులతో చైనా, రష్యా ఇరాన్ పక్షాన చేరితే మరో 3వ ప్రపంచ యుద్ధానికి తెర లేస్తుందేమో అని పౌర సమాజం భయపడుతున్నది. ఇప్పటికే గత 10 రోజులుగా జరుగుతున్న ఇజ్రాయిల్ - ఇరాన్ యుద్ధంలో ఇరాన్‌కు చెందిన 865 మంది చనిపోగా, 3,500ల వరకు గాయపడడం, టెహరాన్ నగరంలో కోట్ల డాలర్ల ఆస్తులు నష్టం కావడం జరిగింది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ చేసిన ప్రతి దాడుల్లో రాజధాని టెల్ ఎ వీవ్‌తో పాటు ఇతర పౌర ఆవాసాలు నేలమట్టం కావడం, వంద వరకు ప్రాణాలు పోవడం, 500 వరకు గాయపడడంతో పాటు ప్రధాన రక్షణ కేంద్రాలే లక్ష్యంగా మారడం జరిగింది. ఇరాన్ సుప్రీమ్ లీడర్ అయొతుల్లా అలీ ఖోమినీని చంపడానికి కూడా వెనకాడబోమని ఇజ్రాయిల్ తెలుపడం ఈ యుద్ధ తీవ్రతను సూచిస్తున్నది.

**ఇరాన్‌పై అమెరికా బాంబు దాడులు - చైనా, రష్యా ప్రతిస్పందనలు:**

21 జూన్‌న అకస్మికంగా, అనూహ్యంగా అమెరికన్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఆక్షేపణీయ నిర్ణయంతో ఇరాన్‌లోని మూడు అణ్వాయుధ ప్రదేశాలు ఫర్డో, నటాంజ్, ఇస్ఫాహన్ కేంద్రాలను క్షణాల్లో నేలమట్టం చేయడంతో ఈ సంక్షోభం ముదిరి మరో భీకర యుద్ధంగా మారుతూ పాకానపడుతున్నట్లు తోస్తున్నది. ఇజ్రాయిల్ పక్షాన చేరి అమెరికా విజయవంతంగా చేసిన ఈ మూడు దాడులకు ప్రతిస్పందనగా చైనా, రష్యాలు ఇరాన్ పక్షాన చేరితే రానున్న రోజుల్లో 3వ ప్రపంచ యుద్ధ వాతావరణం నెలకొనవచ్చని అంచనా వేయడం జరుగుతున్నది. నేడు అమెరికా చేసిన బాంబు దాడులకు స్పందించిన చైనా ఈ చర్య మరో "ప్రమాదకర మలుపు తిరగవచ్చు (జేంజరస్ టర్నింగ్ పాయింట్)" అని తెలుపడం గమనార్హం. రెండు దేశాల మధ్య నెలకొన్న సంక్షోభంలో మూడవ దేశంగా అమెరికా దూరడంతో పాటు మిలటరీ చర్యలకు ఉపక్రమించడం సరైన నిర్ణయం కాదని, ఇది మరో యుద్ధానికి ఆజ్యం పోసినట్లు కనిపిస్తున్నదనీ చైనా విమర్శించడం చూస్తున్నాం. రష్యన్ అధ్యక్షులు పుతున్ మాట్లాడుతూ ఇజ్రాయిల్‌లో రష్యన్ భాష మాట్లాడే ప్రజలు 2 మిలియన్లకు పైగానే ఉన్నారని అంటూనే అనాదిగా రష్యా అరబ్, ఇస్లామిక్ దేశాలతో రష్యా మంచి సంబంధాలను కలిగి ఉందని తెలిపారు. నేడు యుద్ధ విరమణకు మార్గాలను వెతకాలని, కాల్పుల విరమణ చేసి చర్చలతో సమస్య పరిష్కారానికి కృషి చేయాలంటూ పరోక్షంగా అమెరికన్ ట్రంప్‌కు సలహా చురుకు ఇవ్వడం జరిగింది.

ఇరాన్‌పై అమెరికా చేసిన బాంబు దాడులు నేటి సంక్షోభ మంటలకు ఆజ్యం పోస్తున్నాయి. నేడు తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ ప్రతి చర్యలు ఎలా ఉండనున్నాయో అంచనాకు దొరకడం లేదు. అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ కూడా తగు సమాధానం ఇస్తుందని ఇరాన్ విదేశాంగా మంత్రి స్పందించడా కొన మెరుపు. నేడు అన్ని విధాలుగా దెబ్బతిన్న ఇరాన్ తిరిగి ప్రతి చర్యలకు పూనుకోవడం ప్రశ్నార్థకంగానే తోస్తున్నది. నేడు ట్రంప్ తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలతో అమెరికా అంతర్గత సంక్షోభ నిరసన మంటలు కొనసాగడం, ప్రపంచ దేశాలు సుంకాల భారంతో వ్యతిరేకించడం జరుగుతోంది. ఇరాన్‌లోని బషెహర్ అణు కేంద్రంపై ఇజ్రాయిల్ దాడి జరిగితే నాటి "చెర్నోబిల్ తరహా మారణహోమం" జరగవచ్చని కూడా హెచ్చరిస్తున్నారు.

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

పశ్చిమాసియా ఉద్రిక్తలపై

## ఐరాస అత్యవర భేటీ

**అమెరికా దౌత్యా నీతిని దెబ్బతీసిందని ఇరాన్ వెల్లడి**

**యుద్ధం లక్ష్యాలు నెరవేరాయన్న నెతన్యాహు**

**టెల్ అవీవ్:** ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం, అమెరికా రణరంగంలోకి దిగడంతో పశ్చిమాసియా రగులుతోంది. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. అందులో ఐరాసలో ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరవానీ మాట్లాడుతూ.. 'అమెరికా విదేశాంగ విధానాన్ని హైజాక్ చేసి.. నెతన్యాహు అగ్రరాజ్యాన్ని ఈ యుద్ధంలోకి లాగారు. అమెరికా చరిత్రలో ఇది మాయని మచ్చగా మిగిలిపోనుంది. దౌత్యాన్ని నాశనం చేయడానికి అగ్రరాజ్యం కంకణం కట్టుకుంది. దీనికి సరైన సమయంలో దీటుగా బదులిస్తాం' అని హెచ్చరించారు. ఈ ఉద్రిక్తతల వేళ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక ప్రకటన చేశారు. టెహ్రాన్‌తో సుదీర్ఘ యుద్ధం ఉండబోదని అన్నారు. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో తాము చేపట్టిన దాడుల్లో లక్ష్యానికి చేరువైనట్లు వెల్లడించారు. ప్రస్తుత ఇరాన్ పాలకులు మమ్మల్ని తుడిచిపెట్టాలని చూశారు. అందుకే ఈ ఆపరేషన్ చేపట్టాల్సి వచ్చింది. ఇందులో ప్రధానంగా మా అస్తిత్వానికి పొంచి ఉన్న రెండు ముప్పులను తొలగించాలనుకున్నాం. ఒకటి అణ్వాయుధాలు.. రెండు బాలిస్టిక్ క్షిపణులు. ఈ లక్ష్యాలను సాధించే దిశగా మేం ఒక్కో అడుగు వేస్తూ ముందుకుసాగుతున్నాం. వాటికి మేం చేరువయ్యాం. టెహ్రాన్‌తో సుదీర్ఘకాలం యుద్ధం కొనసాగించబోం' అని ఇజ్రాయెల్ ప్రధాని వెల్లడించారు. అయితే, అనుకున్న ఫలితం రాకముందే పోరాటం నుంచి నిష్క్రమించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ ÷-పై అమెరికా బాంబు దాడులు చేసిన అనంతరం నెతన్యాహు మీడియాతో మాట్లాడారు. 'టెహ్రాన్‌లోని ఫోర్డో అణుకేంద్రాన్ని అమెరికా తీవ్రంగా ధ్వంసం చేసింది. అణ్వాయుధ కార్యక్రమంలో ఇరాన్‌ను వెనక్కి నెట్టాం. ముప్పును తొలగించుకున్నాం. లక్ష్యాలను సాధించడానికి అవసరానికి మించి మా చర్యలను కొనసాగించబోం. మా రైట్‌ను చేరుకుంటే ఆపరేషన్ పూర్తయినట్లే. అప్పుడు యుద్ధం కూడా ఆగుతుంది. ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఇరాన్ అణుశుద్ధి కేంద్రాలే లక్ష్యంగా అమెరికా క్షిపణులు, బాంబర్లతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే.

# కన్నప్ప సినిమా: విశ్వాసాల నేపథ్యంలో వివాదాల వేళ



తెలుగు సినిమా సాంస్కృతికంగా, మతపరంగా మూలాలు గల కథలను సినిమాటిక్ శైలిలో మలచడంలో విశిష్టమైన సంప్రదాయం కలిగి ఉంది. ప్రత్యేకించి భక్తి, మత విశ్వాసాల ఆధారంగా నిర్మించిన చిత్రాలు తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నాయి. అయితే ఇటీవలి కాలంలో ఈ తరహా చిత్రాల్లో కేవలం సాంస్కృతిక శక్తిని ప్రతిబింబించడమే కాక, సమకాలీన రాజకీయ భావజాలం లేదా వర్గవిచారణల కోణం వలయంగా వివాదాల ముంగిట నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మంచు విష్ణు ప్రధాన పాత్రలో రూపుదిద్దుకుంటున్న "కన్నప్ప" చిత్రం తీవ్ర మతపరమైన చర్చకు కేంద్రబిందువుగా మారింది.

పారంపర్య పౌరాణిక ఆధారాలు కలిగిన ఈ కథలో, కన్నప్ప అనే గిరిజన యువకుడు తన అమాయకమైన, ఆత్మార్పణ భక్తితో శివుడిని ప్రసన్నం చేసుకున్న తీరు వివరించబడుతుంది. దేవాలయ ఆచారాలను త్రోసిపెట్టి, కంటి చూపు సమర్పించడానికీ వెనుకాడని భక్తునిగా అతని భక్తి శివుని అనుగ్రహాన్ని పొందుతుంది. అయితే, ఈ కథను ఆధారంగా తీసుకుని తెరకెక్కిస్తున్న చిత్రం ప్రచారంలోకి రాగానే, ఇందులోని కొన్ని అంశాలపై బ్రాహ్మణ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి.

చిత్ర ఫస్ట్‌లుక్‌తోపాటు లీకైన కథాంశ వివరాలపై స్పందించినవారు, ఇందులో బ్రాహ్మణ పూజారులను మానవత్వం లేని అహంకారస్తులుగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. "భక్తికి కులం అవసరం లేదు, కానీ చరిత్రకు బాధ్యత ఉంది" అనే నినాదంతో, వేదమార్గాన్ని అపహాస్యం చేసే దిశగా చిత్రణ జరగకుండా చూసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. హిందూ ధార్మిక సంస్థలు, ఆలయ అర్చక సంఘాలు ఈ సినిమాపై తీవ్ర అభ్యంతరాలు వెలిబుచ్చిన తరుణంలో, సినిమా విడుదలపై న్యాయపరమైన ప్రక్రియ ప్రారంభమయ్యింది.

అందులో భాగంగా, బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు వెంకట శ్రీధర్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ఫిలింలోని కొన్ని సన్నివేశాలు బ్రాహ్మణ వర్గాన్ని కించపరిచేలా ఉన్నాయంటూ, సినిమా విడుదలపై తాత్కాలిక నిషేధం విధించాలనే పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ వేస్. సుబ్బారెడ్డి, చిత్రం విడుదలైన తర్వాత అభ్యంతరకరమైన విషయాలున్నాయో లేదో పరిశీలించి, అవసరమైతే తొలగించేందుకు ఆదేశాలు ఇవ్వగలమన్నారు. తదుపరి విచారణ ఆగస్టు 1కి వాయిదా వేసినట్టయింది.

ఈ వ్యవహారంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి, %జదీఖీజ% (సెన్సార్ బోర్డు) సీఈఓ, ఏపీ ఫిల్మ్ ఛాంబర్, దర్శకుడు ముఖేష్ కుమార్, నటులు మోహన్ బాబు, విష్ణు తదితరులకు నోటీసులు జారీ చేయడం కూడా జరిగింది.

చిత్రబృందం తరఫున మంచు విష్ణు స్పందిస్తూ %-% "ఈ సినిమా ఎలాంటి మతాన్ని అవమానించే ఉద్దేశంతో రూపొందించలేదని, శివునిపై అపారమైన భక్తితో రూపొందుతున్నదని" స్పష్టం చేశారు. అవసరమైతే మతపరమైన ప్రముఖులకు ప్రివ్యూలు చూపించేందుకు సిద్ధమన్నారు. అయినప్పటికీ, వివాదం తగ్గలేదు. దీనికి ముఖ్యంగా సోషల్ మీడియాలో జరుగుతున్న ఊహాగానాలు, వాస్తవాలకు మించిన ప్రచారం కూడా కారణంగా కనిపిస్తోంది.

ఇలాంటి సందర్భాలలో, గత చరిత్రను పరిశీలిస్తే %-% మణిరత్నం 'రావణన్'లో రామాయణ పాత్రలను రాజకీయ కోణంలో చిత్రీకరించిన తీరు, 'దాసావతారం'లో విగ్రహాల విసర్జన అంశంపై వచ్చిన అభ్యంతరాలు, 'ఆదిపురుష్'లో సంభాషణలపై చెలరేగిన విమర్శలు %-% ఇవన్నీ మతపరమైన సున్నిత అంశాలను చిత్రీకరించడంలో జాగ్రత్త అవసరమని నిరూపిస్తున్నాయి.

ఇక ఒకవైపు వామపక్ష సాహిత్య విమర్శకులు కన్నప్ప వంటి గిరిజన భక్తులను వర్ణవ్యవస్థను ప్రశ్నించే చిహ్నాలుగా మలచేందుకు ప్రయత్నించడమూ, మరోవైపు మత పరిరక్షక వర్గాలు సంప్రదాయ చిత్రణకే కట్టుబడి ఉండాలన్న దృక్పథమూ %-% ఈ రెండూ కూడినప్పుడు కలతలు తలెత్తకమానవు. ఈ ఉదంతం మనకు ఒక ముఖ్యమైన తాత్విక పాఠాన్ని నేర్పుతుంది %-% భక్తి వ్యక్తిగతమైనదే అయినా, దాని ప్రతినిధిత్వం సామాజికంగా ప్రతిఫలించేది కావున, కళాకారులు, దర్శకులు తమ స్వేచ్ఛను సముచితమైన బాధ్యతతో వినియోగించాలి.

మత విశ్వాసాలపై ఆధారపడిన చిత్రాలు హృదయాల్ని హత్తేలా ఉండాలే గాని, మతాల మధ్య విచ్ఛిన్నాన్ని పెంచేలా కాకూడదు. "జ్ఞానం %-% భక్తి %-% కార్యం" అనే త్రిమూర్తిస్వరూప ధర్మాన్ని ఆధారంగా తీసుకుని రూపొందించిన కళా రూపకల్పన, భక్తిని సామాజికంగా విశ్లేషించగలగాలి. "కన్నప్ప" సినిమా ఎంతవరకు ఈ దిశగా పయనిస్తుందో, తుది సినిమా విడుదలయ్యేంతవరకూ నిరీక్షించాల్సిందే.

**రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,
కాలమిస్ట్...9440595494**

# రక్షణ, అంతరిక్ష రంగంలో భారీగా పెట్టుబడులు

**సాంకేతికత, నవీన ఆవిష్కరణలకు కేంద్రంగా రాష్ట్రం**

**నూతన పాలసీ ద్వారా 50 నుంచి లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం**

**అధికారులకు దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు**



**అమరావతి, జూన్ 23 (నినాదం) :** రక్షణ, అంతరిక్ష రంగంలో రాష్ట్రం భారీగా పెట్టుబడులు ఆకట్టుకునేలా ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రక్షణ, ఏరోస్పేస్ రంగంలో నూతన సాంకేతికత, నవీన ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్రంగా మారేలా ప్రయత్నించాలన్నారు. సోమవారం సచివాలయంలో ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 4.0 పై ముఖ్యమంత్రి సమీక్షించారు. నూతనంగా తీసుకువచ్చే పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్లలో రూ.50 వేల కోట్ల నుంచి రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించారు. ఆపరేషన్ సిందూర్‌లో భారతదేశం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించిందని, రానున్న రోజుల్లో టెక్నాలజీ ప్రధాన పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ తరహా సాంకేతికతను రక్షణపరంగా వాడుకోవడంతో పాటు... వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి చేసి, దైనందిన జీవితంలో కూడా ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని సూచించారు. దేశ రక్షణ, అంతర్గత శాంతి భద్రతలకు సంబంధించిన భవిష్యత్‌లో విస్తృత అవకాశాలు ఉన్నాయని... ఈ రంగంలో పరిశ్రమల ఏర్పాటుకు నూతన పాలసీ దోహదపడాలని సీఎం అన్నారు. నేషనల్ సెక్యూరిటీకి ప్రాధాన్యత ఇచ్చేలా పలు మార్పులు సూచించారు. ఏపీ స్పేస్ అండ్ డిఫెన్స్ సలహాదారు సతీష్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షకు హాజరై పలు సూచనలు చేశారు. ఎంఎస్ఎంఈ ఉత్పత్తులకు నాణ్యతా బెంచ్‌మార్క్‌లు ..మిగతా రాష్ట్రాల కంటే ఈ రంగంలోని ఎంఎస్ఎంఈలను ప్రత్యేకంగా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం ఏడాదికి ప్రత్యేకంగా రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడంతో పాటు, లాజిస్టిక్స్ సబ్సిడీ వంటివి నూతన పాలసీలో పొందుపర్చాలని సూచించారు. 'ఎంఎస్ఎంఈలను బలోపేతం చేయాలి. అనుబంధ పరిశ్రమలలో ఉత్పత్తుల నాణ్యతలో బెంచ్‌మార్క్ ఉండేలా చూడాలి. అలాగే విలువ జోడింపు జరగాలి. మార్కెటింగ్-బ్రాండింగ్ ముఖ్యం. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఆశయం సాకారం కావాలి.' అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ప్రాంతాలవారీగా డిఫెన్స్, ఏరోస్పేస్ పరిశ్రమలు**

విశాఖపట్నం- శ్రీకాకుళంలో నావల్ క్లస్టర్.... జగ్గయ్యపేట- దొనకొండ ప్రాంతంలో మిస్సైల్, ఆయుధాల ఉత్పత్తులు : కర్నూలు-ఓర్వకల్లులో మానవ రహిత విమానాలు, డ్రోన్ల తయారీ : లేపాక్షి-మడకశిర క్లస్టర్‌లో ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్ : పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తిరుపతిని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలని, అలాగే డీఆర్డీవో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నెలకొల్పాలని ముఖ్యమంత్రి సూచించారు. మరోవైపు మడకశిర క్లస్టర్‌లో భారత్ ఫోర్జ్, ఎంఎండబ్ల్యు సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే శంకుస్థాపన చేయనున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిన 23 సంస్థలు జాతీయ రక్షణ ఉత్పత్తుల విలువ ఏడాదికి రూ.1.27 లక్షల కోట్లు ఉండగా, ఇందులో రక్షణ రంగానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థల వాటా 73 శాతం కలిగి ఉన్నాయి. 21 శాతం విలువైన ఉత్పత్తులు ప్రైవేట్ రంగం నుంచి వస్తున్నాయి. మిగిలిన 7 శాతం ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో ఉత్పత్తి అవుతున్నాయి. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ క్లస్టర్లలో 23 సంస్థలు, రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయి. దీంతో 17 వేల మందికి ఉపాధి లభించింది. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్, వాణిజ్య-పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు.


NEOGROWTH
Lending simplified. Growth amplified.

**మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: టైమ్స్ స్క్వేర్, టవర్ ఇ, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్ 400059.
T: 91 22 4921 9999 www.neogrowth.in CIN: U51504MH1993PTC251544

**స్వాధీనత ప్రకటన- (స్థిరాస్తి కొరకు) రూల్ 8-(1)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ మెస్సర్స్ నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు పైన పేర్కొన్న రూల్స్‌లోని రూల్ 8తో పాటు చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ క్రింద పేర్కొన్న ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు సదరు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తానికి వడ్డీతో సహా మెస్సర్స్ నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి.
"రుణగ్రహీత సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు గమనించవల్సిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత "మెస్సర్స్ నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్" యొక్క బకాయిలను అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి, అమ్మకం లేదా బదిలీ కోసం నిర్ణయించిన తేదీకి ముందు ఏ సమయంలోనైనా చెల్లించినట్లయితే, సెక్యూర్డ్ ఆస్తులను "మెస్సర్స్ నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్" విక్రయించదు లేదా బదిలీ చేయదు మరియు సెక్యూర్డ్ ఆస్తుల బదిలీ లేదా అమ్మకం కోసం "మెస్సర్స్ నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్" ఎటువంటి తదుపరి చర్య తీసుకోదు.

| రుణగ్రహీత/ హామీదారు/ తనఖాదారు పేరు & చిరునామా | సెక్యూర్డ్ ఆస్తుల (స్థిరాస్తి) వివరణ | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది / స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1. గణేష్ లైటింగ్ అండ్ సౌండ్ సిస్టమ్, 2. గణేష్ తలారి, రమణ తలారి | ఆంధ్ర ప్రదేశ్, విశాఖపట్నం- 530044, విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రిజిస్ట్రేషన్‌లోని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెదగంట్యాడ, పెదగంట్యాడ గ్రామం, ఆర్‌హెచ్ కాలనీ, నడుపూరులోని సర్వే నెం. 42/పి ద్వారా కవర్ చేయబడి ఉండి 394 చ.అ.ల ప్లింత్ ఏరియాతో అస్సెస్‌మెంట్ నెం. 1086302629, ఎ.డి.నెం. 19-25-26/1తో ఆర్‌సిసి ఇంటితో పాటు ప్లాట్ నెం. 1150 లో 107 చ.గ.లు లేదా 89.46 చ.మీ.ల విస్తీర్ణము గల సైట్ యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు:-ప్లాట్ నెం.1149, పశ్చిమం:-రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.1122, దక్షిణం:-రోడ్డు, మరియు కొలతలు:- తూర్పు వింగ్: 24 అడుగులు/07.32 మీటర్లు, పశ్చిమ వింగ్: 24 అడుగులు/07.32 మీటర్లు, ఉత్తర వింగ్: 40 అడుగులు/12.19 మీటర్లు, దక్షిణ వింగ్: 40 అడుగులు/12.19 మీటర్లు. | రూ. 31,55,757.30/- (రూపాయలు ముప్పై ఒక లక్షల యాభై ఐదు వేల ఏడు వందల యాభై ఏడు మరియు పైసలు ముప్పై మాత్రమే) | 22-02-2025 / 21-06-2025 |

మరిన్ని వివరాల కొరకు సంప్రదించగలరు: అధీకృత అధికారి శ్రీ ఆలూరు శ్రావణ్ కుమార్, రిజిస్టర్డ్ ఆఫీస్, టైమ్స్ స్క్వేర్, టవర్ ఇ, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్ 400059, మొ: +91 9985351116. వెబ్‌సైట్: www.neogrowth.in

సం/-
తేది: 23.06.2025
ప్రదేశం: విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్
అధీకృత అధికారి
మెస్సర్స్ నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్


# అఖండ గోదావరికి 26న శంకుస్థాపన

**టూరిజం మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**



**అమరావతి, జూన్ 23 (నినాదం) :** కూటమి ప్రభుత్వం నేపథ్యంలో జూన్ 26న అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. చిరకాల వాంఛగా ఉన్న అఖండ గోదావరి ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను తాజాగా ఏపీ టూరిజం మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈనెల 26న అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షకావత్, ఎంపీ పురంధేశ్వరి పాల్గొన్నారని అయన తెలిపారు. అలాగే ఆయన మాట్లాడుతూ.. 127 సంవత్సరాల రాజమండ్రి హ్యావ్ లాక్ వంతెన పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. 97 కోట్ల 44 లక్షల రూపాయల అంచనాలతో అఖండ గోదావరి ప్రాజెక్టుకు సిద్ధం కానున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ ఏడాది ఏపీలో టూరిజం అభివృద్ధి 375 కోట్ల రూపాయల పనులు మంజూరు చేయించుకున్నామన్నారు. ఇకపోతే అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు ద్వారా రాజమహేంద్రవరం నగరం, గోదావరి పర్యాటక ప్రాంతాలకు కొత్త రానున్నాయి. రాష్ట్రాన్ని మరింత పర్యాటక ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే లక్ష్యంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఈ నిధులు స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ పథకం ద్వారా మంజూరయ్యాయి. ఈ రూ.97 కోట్లతో రాజమహేంద్రవరం, ధవళేశ్వరం, కడియం, కొవ్వూరు, నిడదవోలు వంటి ఇతర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు శరవేగంగా జరగనున్నాయి. రాబోయే పుష్కరాల లోపే ఈ ప్రాజెక్టును పూర్తి చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగనుంది.

# యువతను మోసం చేస్తోన్న కూటమి ప్రభుత్వం

**హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం**

**'యువత పోరు' కార్యక్రమంలో వైసీపీ సీనియర్ల విమర్శలు**

**శ్రీకాకుళం, జూన్ 23 (నినాదం) :** కూటమి ప్రభుత్వం యువతకు మోసం చేస్తోందని, కూటమి హావిరీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని వైకాపా నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా పరిషత్ వరకు వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న 'యువత పోరు' కార్యక్రమానికి యువత భారీగా ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి సీదిరి అప్పల రాజు, ఎమ్మెల్సీ కుంబా రవిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హావిరీలను నిలబెట్టుకోవాలి. ఎందరో ఉద్యోగులను తొలగించారని, వారందరినీ వెంటనే పునర్నియామకం చేయాలి. తమ హావిరీలలో 70 శాతం అయినా నెరవేర్చారా..? అంటూ ప్రశ్నించారు. అలాగే ఎమ్మెల్సీ కుంబా రవిబాబు మాట్లాడుతూ.. కూటమి నెరవేర్చలేని హావిరీలతో ప్రజలను మభ్యపెడుతోంది. 20 లక్షల ఉద్యోగాల ప్రకటన, నిరుద్యోగ భృతి వాగ్దానం అన్ని పూర్తిగా వర్ణనాతీతంగా మోసం. ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. చంద్రబాబు ఎప్పుడూ ఎన్నికల హావిరీలు నెరవేర్చే వ్యక్తి కాదని చరిత్రే చెప్పుతోందన్నారు. అలాగే మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ.. యువతను చంద్రబాబు ఘోరంగా మోసం చేశారు. రాష్ట్రంలో వికృత రాజకీయాలు నడుస్తున్నాయి. జగన్మోహన్ రెడ్డి పర్యటనను తప్పుదోవ పట్టించేందుకు అవాస్తవ ప్రచారం జరుగుతోంది. జగన్ టూర్ అనూహ్యంగా జరిగిందన్న పేరుతో పోలీసుల చేత ఆంక్షలు విధించి, ప్రజల మద్దతును అడ్డుకున్నారు. ఈ చర్యలన్నీ ముందుగా పథకం ప్రకారం రూపొందించిన కుట్ర అన్నారు. జగన్ పై వచ్చిన వీడియోలను టీడీపీ ఐటీ సెల్ తయారు చేసిన క్రియేటెడ్ వీడియోలుగా అభివర్ణించారు. జె? భద్రత కలిగిన నాయకుడికి కనీసం ఎస్కార్ట్ లేకపోవడం, రెండు భిన్నమైన వీడియోల్లో సింగయ్యను ఆటోలో, మరొక వీడియోలో 108లో చూపించడమే దుష్ప్రచారానికి నిదర్శనం. ఇది జగన్‌ను బంధించేందుకు చేస్తున్న రాజకీయ కుట్ర మాత్రమే అని ఆరోపించారు. అలాగే ప్రభుత్వం యోగా పేరుతో వందల కోట్ల వ్యయాన్ని సమర్థించుకుంటూనే, గతంలో 400 కోట్లతో ప్రభుత్వ భవనాలు కట్టడాన్ని దుబారాగా విమర్శించడాన్ని విడ్డూరంగా అభివర్ణించారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు వచ్చింది. గ్రామాలకే వెళ్లే ప్రతినిధులను ప్రశ్నించినా తట్టుకోలేకపోతున్నారు. ప్రభుత్వానికి సమయం దగ్గర పడుతోంది అంటూ హెచ్చరించారు.

## దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు

**ప్రధాని మోడీ నాయకత్వంలో సమగ్రాభివృద్ధి : పురందేశ్వరి**

**అమరావతి, జూన్ 23 (నినాదం) :** దేశ ప్రజలకు సేవ చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు. మోడీ నేతృత్వంలో దేశం అద్భుతమై న పురోగతి సాధించిందని అన్నారు. ఏపీలో ఎన్డీయే కూటమి ఏడాది పాలన సందర్భంగా అమ రావతిలో నిర్వహిస్తున్న 'సుపరిపాలన- తొలి అడుగు' సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వం దేశంలోని 50 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సేవలందిస్తోందని చెప్పారు. జీవన్ జ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన అమలు చేస్తున్నామని తెలిపారు. ఇంటింటికీ నీటి సరఫరా చేస్తున్నామని వివరించారు. కొవిడ్ సమయంలో కేంద్రం అనేక ముందు జాగ్రత్త చర్యలు తీసుకుందన్నారు. కాశ్మీర్‌లో ఉగ్రచర్యలకు దీటుగా పాక్‌కు సమాధానం ఇచ్చిన ఘనత మోడీదన్నారు. సుపరిపాలన - తొలి అడుగు' సదస్సుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

**చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి**

**ఇంకొల్‌లో డివిఆర్ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవంలో లోకేశ్**



**బాపట్ల, జూన్ 23 (నినాదం) :** నాణ్యమైన విద్య, ఉపాధి కల్పించటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలని కోరారు. విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తేనే మార్పు సాధ్యమని వ్యాఖ్యానించారు. సోమవారం బాపట్ల జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. ఇంకొల్లు వద్ద డీవీఆర్ సైనిక్ స్కూల్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మీడియాతో మాట్లాడారు. గురువులు దేవుడితో సమానమని.. అందరిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. తల్లులను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పహల్గామ్‌లో అన్యాయంగా భారత పర్యాటకులను పాకిస్థాన్ ఉగ్రవాదులు చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ టెర్రరిస్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. సైనికులను జాగ్రత్తగా చూసుకుని వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మనకు పరీక్షలు పెట్టే దేవుడే.. వాటిని జయించే శక్తిని కూడా ఇస్తారని చెప్పుకొచ్చారు. తెలుగుదేశం 20 సంవత్సరాల పాటు మంగళగిరిలో గెలవలేదని అన్నారు. తాను కూడా మంగళగిరిలో మొదటిసారి పోటీ చేసి ఓడిపోయానని... ఆ తర్వాత ఐదేళ్లు కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిచానని గుర్తుచేశారు. తాను ఓడిపోయినప్పుడు ఎందరో హేళన చేశారని.. కానీ తాను బాధపడలేదు... గెలిచి చూపించానని ఉద్ఘాటించారు. ఎవరూ నిరుత్సాహపడొద్దు.. విజయం సాధించి చూపించాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో గొప్ప సంస్కరణలను తీసుకువచ్చిందని నారా లోకేశ్ అన్నారు. ఇంకొల్లులోని గంగవరం రహదారిలోని మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు నిర్మించిన డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను లోకేశ్ ప్రారంభించారు. విలువలతో కూడిన విద్యను అందించడం కోసమే ఈ సైనిక్ స్కూల్ ప్రారంభించినట్లు ఎంపీ పురందేశ్వరి తెలిపారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థులు దేశభక్తిని అలవరుచుకోవాలని సూచించారు. 'ఏపీకి పెద్ద ఎత్తున సీఎం చంద్రబాబు పెట్టుబడులు తీసుకువస్తున్నారు. రాబోయే కాలంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. అన్ని రంగాల్లో ఏపీ మొదటి స్థానంలో ఉంచేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు. రాజకీయాల్లో మార్పు రావాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు సాంబశివరావు, ఎంఎం కొండయ్య యాదవ్, నరేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బుంది కదా.. అని బలప్రదర్శనలా...

**సింగయ్య మృతికి జగనే కారణం**

**పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు**



**తిరుపతి, జూన్ 23 (నినాదం) :** పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా ఏటూకూరు బైపాస్ వద్ద చీలి సింగయ్య మృతికి ముమ్మాటికీ జగన్ నిర్లక్ష్యమే కారణమని ఏపీసీసీ అధ్యక్షురా లు వైఎస్ షర్మిల విమర్శించారు. చేసిన తప్పిదానికి క్షమాపణ చెప్పకుండా ఫేక్ వీడియో అని మభ్యపెట్టడం దారుణమని అన్నారు. తిరుపతిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. జగన్ వ్యవహారశైలిపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. మానవత్వం ఉంటే రూ.5 కోట్లో, రూ.10 కోట్లో పరిహారం ఇచ్చి క్షమించమని అడగాలి గానీ, ఐదేళ్లు నిద్రపోయి.. ఇప్పుడు ప్రజా సమస్యలంటూ బయల్దేరడం విడ్డూరంగా ఉందన్నారు. 'జగన్‌వి బలప్రదర్శన, జన సమీకరణ కార్యక్రమాలు తప్ప.. ప్రజల కోసం కాదు. డబ్బుంది, బలముందని జగన్ నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన జనసమీకరణాలకు అనుమతులు ఇవ్వొద్దని కూటమి ప్రభుత్వా న్ని డిమాండ్ చేస్తున్నా. ఘటన జరిగిన సమయంలో కారులో ఉన్న వారందర్నీ విచారణకు పిలవాలి. కారు కింద ఓ మనిషి పడిపోయాడని కనీస స్పృహ లేదు. కారులో ఉన్న వాళ్లు అలాగే ముందుకు వెళ్లడం దారుణం. తప్పు జరిగితే ఒప్పుకోకుండా ఫేక్ అంటూ సమర్థించు కుంటారా? జగన్ సైడ్ బోర్డ్ మీద నిలబడి జనాలకు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆయన పర్యటనకు అనుమతి ఇచ్చింది దాదాపు 5 వాహనాలకే. కానీ, 50 వాహనాల్లో వెళ్లి, సైడ్ బోర్డుపై నిలబడి షేక్ హ్యాండ్ ఇస్తారా? ఇది జగన్ తప్పు కాదా? జగన్‌కి మానవత్వం అనే పదానికి అర్థం తెలియదు. మానవత్వం ఉంటే సింగయ్యను ఆస్పత్రికి ఎందుకు తీసుకెళ్లలేదు. ఆ కుటుంబాన్ని ఇప్పటి వరకు ఎందుకు పరామర్శించలేదు? ఆ కుటుంబానికి జగన్ కనీసం రూ.10 కోట్లు పరిహారం ఇవ్వాలి' అని షర్మిల డిమాండ్ చేశారు.


# అమరావతిలో పలు సంస్థలకు భూ కేటాయింపులు

**గతంలో ఇచ్చిన సంస్థలకు అనుమతులు**

**రెండు సంస్థలకు కేటాయింపులు రద్దు**

**మంత్రివర్గ ఉపసంఘంలో పలుకీలక నిర్ణయాలు**

**వివరాలు వెల్లడించిన మంత్రి నారాయణ**



**అమరావతి, జూన్ 23 (నినాదం) :** మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో రాజధాని అమరావతి భూములకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి భూముపై 16 అంశాల అజెండాపై చర్చించి.. 12 అంశాలకు ఉప సంఘం ఓకే చెప్పింది. ఎయిర్ ఇండియా, అంబికా దర్బార్ బత్తికి ఇచ్చిన భూములపై సరైన స్పందన లేని కారణంగా వారిని రద్దు చేసినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. సచివాలయంలో మంత్రి నారాయణ నేతృత్వంలో ఈ సమాశేం జరిగింది.. రాజధాని ప్రాంతంలో పలు సంస్థలకు భూకేటాయింపులపై ఈ సమావేశంలో చర్చించారు.. సమావేశానికి మంత్రులు నారాయణ, భరత్, అధికారులు హాజరయ్యారు.. వర్చువల్ గా ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ హాజరయ్యారు. 16 అంశాలకు గాను 12 అంశాలు మంత్రివర్గ ఉప సంఘంలో ఆమోదం జరిగిందని మంత్రి పొంగూరి నారాయణ వెల్లడించారు.. 2014- 19 కాలంలో రాజధానిలో భూములు కేటాయించిన సంస్థల్లో నాలుగు సంస్థలకి కొనసాగిస్తూ ఆమోదం తెలిపినట్టు పేర్కొన్నారు.. సెంటర్ బ్యూరో ఆఫ్ ఇన్విసిగేషన్ కు రెండు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ ఆమోదం తెలిపినట్టు మంత్రి నారాయణ తెలిపారు.. జుయాలజీకల్ ఆఫ్ సర్వే సంస్థకు రెండు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ.. స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ కు ఐదు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ.. ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ కు మూడు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ.. ఈ నాలుగు సంస్థలకు గతంలో కేటాయించిన భూ కేటాయింపులను రివైజ్ చేసి ఆమోదం తెలిపినట్టు వెల్లడించారు.. ఇక, 2014- 19లో కేటాయించిన రెండు సంస్థలకు భూ కేటాయింపు లను రద్దు చేశాం. గెయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అంబికా అగర్బత్తి కి భూ కేటాయింపులు రద్దు చేయగా.. కొత్తగా ఆరు సంస్థలకు భూ కేటాయింపులు చేశాం అన్నారు.. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ కు రెండు ఎకరాలు.. ఏపీ గ్రామీణ బ్యాంక్ కు రెండు ఎకరాలు.. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు 0.4 ఎకరాలు.. ఇంటెలిజెన్స్ బ్యూరో కి 0.5 ఎకరాలు. బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ కి 0.5 ఎకరాలు.. బిజెపి పార్టీకి రెండు ఎకరాల చొప్పున కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నాం.. భూములు కేటాయించిన సంస్థలకు టైమ్ లైన్ ప్రకారం నిర్మాణం చేయాలి. 2014- 2019 కాలంలో 130 సంస్థలకు 1270 ఎకరాలు ఇచ్చాం. ఈ సంస్థల్లో కొంతమంది మాత్రమే నిర్మాణాలు చేపట్టారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన మిగిలినవారు ఎవరు నిర్మాణాలకు ముందుకు రాలేదు.. అందరూ భయపడి వెనక్కి వెళ్ళిపోయారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం ఆడిన మూడుముక్కలాటతో అందరూ భయపడ్డారు.. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో అనేక మంది భూ కేటాయింపులకు అప్లై చేశారని తెలిపారు మంత్రి నారాయణ.. అందులో 64 సంస్థలకు 884 భూ కేటాయింపులకు చేశాం.. ఈరోజు పది సంస్థలకు భూ కేటాయింపులు చేశాం. గతంలో కేటాయించిన సంస్థలకు టైం బాండ్ ముగిసింది. మంత్రివర్గ ఉప సంఘంలో మరోసారి చర్చకు పెట్టి రివైజ్ చేసుకుంటూ వస్తున్నాం. భూములు కేటాయించిన సంస్థలకు నాలుగు నుంచి ఆరు నెలలు సమయం కేటాయించాం.. భూములు కేటాయించిన సంస్థల వద్ద నుంచి ప్రారంభానికి టైం షెడ్యూల్ తీసుకున్నాం. రాబోయే రెండు మూడు నెలల్లో అన్ని సంస్థలు నిర్మాణాలు చేపట్టనున్నాయి. కేటాయించిన సమయంలో నిర్మాణాలు చేపట్టకపోతే భూములు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో పిలిచిన అన్ని టెండర్స్ కు పనులు మొదలయ్యాయి.. ప్రస్తుతం 10,000 మంది పైగా కార్మికులు అమరావతిలో పనిచేస్తున్నారు. వచ్చే నెల చివరి నాటికి 20 వేల మంది కార్మికులు పనిచేయటానికి అందుబాటులోకి వస్తారని మంత్రి నారాయణ వెల్లడించారు..

## వైసీపీవి దిగజారుడు రాజకీయాలు

**పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శన**

**కారు కిందపడి సింగయ్య మృతి చెందినా స్పందన ఏదీ**

**జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత**

**అమరావతి, జూన్ 23 (నినాదం) :** వైసీపీని చూస్తుంటే రాజకీయాలు దిగజారిపోయాయన్న ఆవేదన కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. జగన్‌కు మానవత్వం లేదు.. హింసను ప్రేరేపిస్తున్నారని మండిపడ్డారు. సోమవారం ఏపీ సచివాలయంలో హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన సందర్భంగా జడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించామని స్పష్టం చేశారు. పరామర్శకు వెళ్తూ జగన్ రోడ్‌షో చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉదయం పదిన్నరకు తాడేపల్లి నుంచి బయల్దేరిన జగన్.. సాయంత్రం 4 గంటలకు రెంటపాళ్ల చేరుకున్నారని తెలిపారు. జగన్ కావాలనే బలప్రదర్శన చేసుకుంటూ వెళ్లారని చెప్పుకొచ్చారు. జగన్ వాహనం కింద ఓ వ్యక్తి పడినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. దయ, జాలి లేకుండా అతడ్ని ముళ్ల పొదల్లో పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగయ్యను సమయానికి ఆస్పత్రికి తరలిస్తే బతికేవారని హోంమంత్రి అనిత అన్నారు. దళితుడు జగన్ కారు టైర్ కింద నలిగిపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. జగన్‌కు రాజకీయ లబ్ధి తప్పించి మనుషుల ప్రాణాలంటే లెక్క లేదా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఇద్దరు చనిపోయినా పర్యటన కొనసాగించారని ÷ర్ అయ్యారు. బెట్టింగ్‌లో అప్పులపాలై చనిపోయిన వ్యక్తికి విగ్రహం పెట్టించారని చెప్పుకొచ్చారు. తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా జగన్ రెడ్డి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జగన్‌కు ఇంకా సీఎం కుర్చీలో కూర్చోవాలనే దురాశ ఉందని చెప్పారు. జగన్ వాహనం కిందపడే సింగయ్య నలిగిపోయినట్లు వీడియో ఉందని అన్నారు. సింగయ్య మృతిని వైసీపీ నేతలు నిస్సిగ్గుగా సమర్థిస్తున్నారని.. చనిపోయింది తమ పార్టీ కార్యకర్తేగా అని కొంతమంది నేతలు అంటున్నారని తెలిపారు. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో జగన్ ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. జగన్ కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు హోంమంత్రి అనిత. 'నాయకులు అనే వారు ఎంతో బాధ్యతగా ఉండాలి. పరిస్థితులు జగన్ వచ్చాక ఇంతగా దిగజారిపోయాయా అనిపిస్తోంది. హింసను చేస్తూ దాన్ని జగన్ సమర్థించుకుంటున్నారు. పొదిలిలో వైసీపీ అరాచకం చూశాం... ఆ వెంటనే రెంటపల్లె వెళ్తాం అన్నారు. వెంటనే మేము నోటీస్ ఇచ్చాం. ఇంతమందితోనే వెళ్లాలని చెప్పాం. పరామర్శకు వెళ్లే వ్యక్తి రోడ్ షో చేశారు. జగన్ నిర్లక్ష్యం కారణంగా సింగయ్య, రెడ్డి అనే వాళ్లు చనిపోయారు. అప్పటికీ కూడా ఇంకా సమర్థించుకోవడం దారుణం. ఆ వీడియో మార్ఫింగ్ అని కూడా ఫ్యాన్ పార్టీ నేతలు అంటున్నారు. ఇంత దారుణమా. మంత్రి నారా లోకేష్ పరామర్శకు వెళ్తే ఫొటో కూడా ఇవ్వరు... అది ఆయన రాజకీయ పరిణతి. మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌కి బాధ్యత లేదా. వైసీపీ కార్యకర్త పేరుతో ఒక చేత్తో గొడ్డలి.. మరో చేత్తో వైసీపీ జెండా పట్టుకుంటారు. కార్యకర్త ప్రదర్శించిన ప్లకార్డులు సినిమా డైలాగ్‌లు తప్పేముందని జగన్ సమర్థిస్తారా. సినిమాలో చెప్పిన డైలాగ్‌లు బయట నిజం చేస్తాం అంటే ఎలా. పరామర్శకు వెళ్లే వ్యక్తికి 7గంటల పాటు రోడ్ షో అవసరమా? పరామర్శను బలప్రదర్శనగా మార్చుకుంటారా? జగన్, అతని మనుషులు రాజకీయాలను దిగజారుస్తున్నారు. మానవత్వం లేకుండా హింసను ప్రేరేపిస్తున్న రాజకీయ నాయకులను ఏమనాలో కూడా అర్థం కావట్లేదు. సమాజంలో జగన్ లాంటి మనుషులు ఉండటం అవసరమా అని ప్రతీ ఒక్కరూ ఆలోచన చేయాలని హోంమంత్రి అనిత కోరారు. 'జగన్ నంగనాచిలా ఇంట్లో కూర్చుని అసత్య ట్వీట్‌లు పెడితే ప్రజలు నమ్మేస్తారనుకుంటున్నాడా.? కార్యకర్తలు ఉన్మాదుల్లా తన వద్దకు రావాలని జగన్ కోరుకుంటున్నాడు. అందుకనుగుణంగా పోలీసు భద్రతను సైతం లెక్కచేయట్లేదు. సింగయ్య మృతితో నాకేంటి సంబంధం అంటూ జగన్ తన విలువను ఇంకా దిగజార్చుకుంటున్నాడు. ప్రాథమిక సమాచారం ఆధారంగానే ఆ రోజు ఎస్పీ వేరే వాహనం ఢీ కొట్టిందని చెప్పారు. ఆధారాలు దొరికాక అదే ఎస్పీ కేసును ముందుకు తీసుకెళ్లారు.

# ఇంద్రకీలాద్రిపై పలు మార్పులు

**పార్కింగ్ ఏర్పాట్లపై మాస్టర్ ప్లాన్**

**అన్న వితరణలో నాణ్యతకు పెద్దపీట**

**దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**విజయవాడ, జూన్ 23 (నినాదం) :** ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల్లో కొన్ని మార్పులు చేపట్టబోతున్నామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. అందుకు సంబంధించిన అభివృద్ధి పనులు మరింత త్వరగా చేసేందుకు నగర మున్సిపల్ కమిషనర్‌తోపాటు ఎంపీ, ఎమ్మెల్యేలంతా కలిసి సమిష్టి నిర్ణయం తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సైతం ఇచ్చారన్నారు. అమ్మవారి ఆలయనికి వచ్చే భక్తుల పార్కింగ్ ఏర్పాట్లపై 2047 నాటికి మాస్టర్ ప్లాన్ ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు. భక్తులకు హోల్డింగ్ ఏరియా ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నామని వివరించారు. అన్న వితరణలో పూర్తి క్వాలిటీ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే ప్రసాదాలు పూర్తి స్థాయి క్వాలిటీతో ఉండాలని నిర్ణయించామన్నారు. అదే విధంగా ఇంద్రకీలాద్రిపై చెట్లను పెంచే కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు వివరించారు. భక్తులు సేద తీరేందుకు ప్రత్యేకంగా బల్లలు సైతం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.కేశ ఖండనశాలలను ఏర్పాటును సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 28వ తేదీన మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశానికి పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, ఎండోమెంట్ కమిషనర్ హాజరవుతారన్నారు. ఇంజనీరింగ్ విభాగం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని.. వాటిపై అందరితో కలిసి చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అయితే ఆలయానికి చెందిన కొన్ని స్థలాలు వివాదాల్లో ఉన్నాయని వివరించారు. వాటిలో కొన్ని తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించినవి కాగా.. మరికొన్ని ఇరిగేషన్ శాఖకు సంబంధించినవని సోదాహరణగా తెలిపారు. వీటిపై జూన్ 28వ తేదీన జరగనున్న సమావేశంలో సమగ్రంగా చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. మాస్టర్ ప్లాన్ రాగానే అభివృద్ధి పనులు మరింత త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. దసరా నవరాత్రులు అనంతరం కృష్ణ పుష్కరాలు నాటికి అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేశామని స్పష్టం చేశారు. మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపడతామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# 29న పసుపు బోర్డు కార్యాలయం 'అమిత్‌షా' చే ప్రారంభం




### కంఠేశ్వర్ బైపాస్‌లో డిఎస్ కాంస్య విగ్రహం అవిష్కరణ

### నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్

నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 23 (నినాదం న్యూస్) : తెలంగాణలో అత్యధికంగా పసుపు పండించే ప్రాంతంలో పసుపు బోర్డు ఏర్పాటు కల నేరవేరుతుందని ఈ నెల 29న జిల్లా కేంద్రంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా జాతీయ పసుపు బోర్డును ప్రారంబిస్తున్నామని ఎంపి అర్వింద్ అన్నారు. నిజామాబాద్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎంపి అరవింద్ విలేఖరులతో మాట్లాడుతూ కాళేశ్వరం స్కామ్ లో కేసిఆర్, లిక్కర్ స్కామ్ లో కవిత, ఫోన్ ట్యాపింగ్ కేసు లో కేటీర్, విద్యుత్ స్కామ్ లో హరిష్ రావు లను జైలులో వేయాలన్నారు. వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ లో ఎవ్వరు గెలువరని హరిష్ ఒక్కరు గెలిచే అవకాశం ఉందని జ్యోస్యం చేప్పారు. ఫోన్ ట్యాఫింగ్ కేసు ను విచారణ చేస్తున్న సీట్ పై నమ్మకం లేదని మొట్ట మొదట సిబిఐకి ఇవ్వాలని బిజెపి కేంద్రమంత్రులను ట్విట్టర్ లో కోరింది తానేనని ఎంపి అర్వింద్ అన్నారు. సీఎం రేవంత్ ఉదయం బెదిరించి సాయంత్రం సంచులు తీసుకోని మిలాఖత్ అవుతే కాంగ్రెస్ కు పుట్టగతులుండవు అన్నారు. నిజామాబాద్ జిల్లా కు మంత్రి పదవి రాకపోవడం దురదృష్టమన్నారు. జిల్లా లో కాంగ్రెస్ లో లీడర్లను పార్టీ గుర్తించలేదా అని ప్రశ్నించారు. పాలిటెక్నిక్ మైదానంలో పసుపు రైతులతో జరిగే సమ్మేళనంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొంటారని అన్నారు. ఈ చారిత్రత్మక ఘట్టానికి పసుపు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ నెల 29న దివంగత మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సంధర్భంగా కంఠేశ్వర్ బైపాస్ లో డిఎస్ కాంస్య విగ్రహం అవిష్కరణను కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. గుజారాత్ లోని సబర్మాతి నదిఓడ్డున స్ట్యాచ్చు అప్ యూనిటి( సర్దార్ వల్లాభాయ్ పటేల్ ) విగ్రహ రూపశిల్పి పద్మ భూషన్ రాం సుతారే చెతుల మీదుగా 2 టన్నుల డిఎస్ కాంస్య విగ్రహం తయారు చేయించినట్లు తెలిపారు. నిజామాబాద్ నగర నడిబోడ్డున డిఎస్ విగ్రహం ఏర్పాటుకు నిజామాబాద్ బల్దియా తీర్మాణం, ప్రభుత్వం అనుమతించడం పట్ల అయన ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యానారయణ, జాతీయ పసుపు బోర్డు అధ్యక్షుడు పల్లే గంగారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు దినేష్ కులాచారి, పార్టీ సినియర్ నాయకులు స్రవంతి రెడ్డి, న్యాలం రాజు, మోహన్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదానంతోనే కాశ్మీర్ భారత్‌లో అంతర్బాగమైంది

### ఎంపి ధర్మపురి అర్వింద్

నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 23 (నినాదం న్యూస్) : శ్యాంప్రసాద్ ముఖర్జీ అత్మ బలిదానంతోనే కాశ్మీర్ భారత్ లో అంతర్బాగమైందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ అన్నారు. డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవం సందర్భంగా సోమవారం భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో వారి యొక్క చిత్రపటానికి నివాళులు అర్పించి, కాకతీయ విద్యాసంస్థల ప్రాంగణంలో ఎంపి ధర్మపురి అర్వింద్ మొక్కను నాటారు. ఈ సంధర్భంగా ఎంపి మాట్లాడుతూ అనాడు అరాచక వాదులు కాశ్మీర్ లో అడ్డుపడితే లాల్ చౌక్ జాతీయ జండాను ఎగురవేసి అత్మబలిదానం చేశారని గుర్తు చేశారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు శ్యాంప్రసాద్ ముఖర్జీ అశయాల మేరకు కాశ్మీర్ ను భారత్ దే అని అంతర్జాతీయ సమాజం గుర్తించేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా , జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి , జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, వడ్డీ మోహన్ రెడ్డి , స్రవంతి రెడ్డి , కాకతీయ విద్యాసంస్థల అధినేత రజనీకాంత్ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుంది

### అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ




నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 23 (నినాదం న్యూస్) : వికసిత్ భారత్ లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యానారాయణ అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 11ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భం గా జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షత న నగరంలో సందీప్ గార్డెన్‌లో ఇందూర్ అర్బన్ నియోజకవర్గ కార్యశాలను నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారా యణ, బాణాల లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చిట్టాచివరి పేదోనికి చేరాలన్న శ్యామ ప్రకాష్ ముఖర్జీ, దీన్ దయాల్, వంటి మహనీయుల ఆశయాలకు, ఆకాంక్షాలకు అనుగుణంగా వికసిత్ భారత్ లక్ష్యంగా బిజెపి పార్టీ మోదీ నాయకత్వంలో పనిచేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ గత కుటుంబ పాలన మొత్తం అవినీతి లక్షల కోట్ల కుంబకోణలతో గడిసిందన్నారు. బిజెపి 11 ఏళ్ల మోదీ పాలనలో ఒక్క రూపాయి కుంభకోణం లేకుండా దేశానికి సూపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. గరీబ్ కళ్యాణ్ యోజన కింద దేశ్యావ్యాప్తంగా 81 కోట్ల మందికి ఉచిత ఆహార ధన్యం అందిస్తూ తెలంగాణలో ఇచ్చే సన్న బియ్యంలో అధిక వాటా కేంద్రానిదే అయితే కాంగ్రెస్ మేము ఇస్తున్నాం అని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అవస్ యోజన కింద కేంద్రం ప్రతి పేదోని సొంతింటి కల సకారానికి ఆర్థిక సహాయం అందిస్తుంటే కాంగ్రెస్ ఇందిరమ్మ ఇండ్లు అంటు మోసానికి తెర లేపుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళాలకు పెద్ద పిఠ వేసిందన్నారు. ఉజ్వలా యోజన ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్, స్వచ్ భారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, ఉచిత మంచినీటి సరఫరా, రాజకీయంగా మహిళలు రాణించాలని మహిళా రిజర్వేషన్ బిల్ తీసుకురావడం చారిత్రత్మక విజయం అన్నారు. 11 సంవత్సరాలలో 54,917 కిలోమీటర్ల జాతీయ రహదారుల నెట్వర్క్ ను జోడించడం జరిగిందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 400 వందే భారత్ ట్రైన్లు తయారీ చేయడం జరుగుతుందని ప్రస్తుతం 136 ట్రైన్లు సేవాలందిస్తున్నాయన్నారు. 6,862 విద్యుత్ బస్సులు పర్యావరణ పరిరక్షణగా ప్రజలకు సేవాలందిస్తున్నాయన్నారు. 23 నాగరాలలో మెట్రో సేవలతో పాటు అమృత్ -2.0 కింద 6,933 పట్టణభివృద్ధి ప్రాజెక్టులు పూర్తి చేయడం జరిగిందన్నారు. దేశ భద్రతలో భాగంగా బిజెపి అధికారంలో వచ్చిన తరువాత 370 ఆర్టికల్ రద్దు, ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ కావేరి ద్వారా కల్లోలిత సూడన్ నుండి 3 వేల మందికి పైగా భారతీయులను స్వదేశానికి తీసుకురావడం,23 వేల మంది భారతీయులను ఉక్రెయిన్ నుండి స్వదేశానికి తరలించడం జరిగిందన్నారు. పదకొండేళ్ల బిజెపి పాలనలో తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు, సాధించిన విప్లవత్మక విజలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మా ప్రాణాలు కాపాడండి అంటూ.. రోడ్డెక్కిన మహిళలు

### ర్యాలీగా వెల్లి తాసీల్దార్ కార్యాలయం ముట్టడి




మణుగూరు జూన్ 23 (నినాదం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో పాత మణుగూరు రాజుపేట విట్టల్ రావు నగర్ పీకే వన్ సెంటర్ గ్రామస్తులు సోమవారం మా ప్రాణాలు కాపాడండి మమ్మల్ని రక్షించండి అంటూ రోడ్డు ఎక్కారు. పాత మణుగూరు నుంచి బండారుగూడెం తాసిల్దార్ కార్యాలయం వరకు వందలాదిగా మహిళలు ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం ముందు వారు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ మైన్స్ లో పెట్టే బాంబులు దెబ్బకి భరించలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం బాంబుల శబ్దంతో పిల్లాపాపలతో వణికిపోతున్నామని ఇదే విషయమై అధికారులకు కూడా మా గోడ విన్నఇంచిన ఎవరు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి గనుల్లోపెట్టే బాంబులు శబ్దాలకు ఇల్లు ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి తోజీవనం కొనసాగిస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి కాలరీస్ సంస్థ గతంలో అండర్ మైండ్స్ ఉండగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా గత 50 సంవత్సరాలుగా జీవనం కొనసాగించామని వారు పేర్కొన్నారు. ఇటీవలే సింగరేణి సంస్థలో ఓపెన్ కాస్ట్ గనులు ఎక్కువగా రావడంతో మా గ్రామాల్లో దుమ్మి దూళి బొగ్గుతో నిండిపోయి అనేక రోగాల భారీన పడి నానా అవస్థలు ఎదుర్కొంటున్నా మని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో బాంబులు బ్లాస్టింగ్ చేసిన వెంటనే గంట రెండు గంటల వరకు దుమ్మెదూలి మొత్తం ఈ గ్రామాలను చుట్టుముట్టి కలుషిద్ధమైన గాలిని పీల్చుకుంటూ పిల్లలు వృద్ధులు నానా వస్తువులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయము అధికారులకు స్థానిక ఎమ్మెల్యే కు జిల్లా కలెక్టర్ కూడా ఫిర్యాదులు చేసిన మమ్ములను సురక్షిత ప్రాంతాలకు తరలించడం లేదని దీంతో మేము నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ గ్రామాలు ఖాళీ చేస్తామని వెంటనే మమ్మల్ని సురక్షిత ప్రాంతా లకు తరలించి మాకు గృహాలు నిర్మించాలని తాసిల్దార్ కార్యాలయం ముందు భీష్మించు కూర్చున్నారు. ఇదే కాక ఉపరితల గనుల పరిసర ప్రాంతాల్లో ఇసుక లారీలు బొగ్గు లారీలు ధూళి తో గ్రామాలే కనిపించకుండా పోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మేమంతా ఎట్లా బతకాలి మేము సమాజంలో మనుషులమే కదా మమ్మల్ని ప్రభుత్వం గాని అధికారులు కానీ ఎందుకు పట్టించుకోవడం లేదని ఆందోళనకు దిగారు. మమ్మల్ని మా ప్రాణాలు కాపాడుతూ మా గ్రామాలు ఖాళీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెంటనే సురక్షిత ప్రాంతాలకు రాష్ట్ర ప్రభుత్వమే చర్యలు తీసుకుని తరలించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తాసిల్దార్ కి మెమొరండను సమర్పించారు. సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ కి ఉన్నతాధికారులకి మీ సమస్యను వివరించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళనను విరమించారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

### హాట్ స్పాట్‌లలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు

### పిల్లలకు పాఠశాల ప్రేయర్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

### సీజనల్ వ్యాధుల నియంత్రణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



ఖమ్మం, జూన్ 23 (నినాదం న్యూస్) : సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నాడు, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సీజనల్ వ్యాధుల నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధికంగా గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో వచ్చే అవకాశం ఉందని, వీటి నియంత్రణకు ప్రణాళిక ప్రకారం పని చేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు అధికంగా అవగాహన లేకుండా ఉండ డం వలన, సరైన పారిశుధ్యం లేని ప్రాంతాలలో అధికంగా వస్తుంటాయని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధులను పూర్తి స్థాయిలో నియంత్రించగలమని అన్నారు. చికిత్స కంటే, నివారణ ఎంతో మేలని కలెక్టర్ అన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించక పోవడం వల్ల డయేరియా అధికంగా వస్తుందని, ఇది పిల్లలకు తొందరగా అటాక్ అవుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి., సబ్ సెంటర్ ల వద్ద అవసరానికి మించి 10 శాతం బఫర్ స్టాక్ తో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజూ ఉదయం ప్రేయర్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో దీనిపై చర్చ పెట్టాలని అన్నారు. గత సంవత్సరం అధికంగా కేసులు నమోదైన ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా ఎంపిక చేసి అక్కడ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల వద్ద ఎటువంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరగకుండా స్పెషల్ శానిటేషన్ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు స్టాక్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని, తక్కువ ఉంటే వెంటనే దృష్టికి తీసుకొని రావాలని అన్నారు.

డెంగ్యూ వైరస్ సాంపిల్స్ టెస్టింగ్ విస్తృతంగా చేయాలని అన్నారు. లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఆసుపత్రులలో టెస్టింగ్ చేయాలని, ప్రతి ఏరియా ఆసుపత్రి, పి.హెచ్.సి వద్ద అవసరమైన కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, కార్పోరేషన్ లో ప్రత్యేక పారిశుధ్య చర్యలను ప్రతి వారం వర్షా కాలం సీజన్ ముగిసే వరకు చేయాలని అన్నారు. ప్రతి శుక్రవారం ఇంటింటికి వెళ్లి నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పారిశుద్ధ్య జాగ్రత్తలు పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పాత కూలర్లు, కొబ్బరి బోండాలు, పగిలిన కుండలు, ఉపయోగం లో లేని పాత్రలు, టైర్ లలో నీరు నిల్వ ఉండకుండా చూసు కోవాలని, సీజనల్ వ్యాధులను గత ఏడాది నుంచి ఇప్పటికి ఎంత తగ్గించామనే అంశం పై మన పని తీరు ఆధారపడి ఉంటుందని అన్నారు.సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ హాస్టల్స్, కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలల్లో మూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని అన్నారు. 7, 8 వ తరగతి పిల్లలతో సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

### పోలేపల్లి గ్రామంలో భూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్

ఖమ్మం, జూన్23(నినాదం న్యూస్): మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రణాళికాబద్ధంగా చేపట్టి, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల, భూ సేకరణ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. గత సంవత్సరం వచ్చిన వరద, మున్నేరు నదికి ఇరు వైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్‌నిర్మాణ పనుల పురోగతి, రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ, భూ నిర్వాసితులకు ఇచ్చే ప్రభుత్వ స్థలం వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్లు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, వీటి కోసం మొత్తం 245 ఎకరాల భూమి అవసరమని, ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న భూమిలో 5 కిలోమీటర్ల మేర పనులు జరుగుతున్నాయని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన 138 ఎకరాల పట్టాభూమి సేకరణ చేయాలని నిర్ణయించామన్నారు. పోలేపల్లి రెవె న్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత అభివృద్ధి చేసి పరిహారంగా అందించేలా స్థానిక రైతులను ఒప్పించాలన్నారు. మున్నేరు నదికి ఇరువైపులా సేకరించాల్సిన పట్టా భూముల రైతులతో పలుమార్లు చర్చలు జరిపి 70 ఎకరాల వరకు ఒప్పించామని అధికారులు తెలిపారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో వెంచర్, 100 ఫీట్ రోడ్డు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసిన భూమి పట్టాదారులకు అందించాల్సి ఉంటుందని అన్నారు. పోలేపల్లి ఏరియాను ముందు గ్రౌండ్ లెవెలింగ్ పనులు, 100 ఫీట్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పోలేపల్లి గ్రామంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ లాగా అంతర్గత రోడ్లు, స్కూల్స్, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి వారం పనుల పురోగతి నిర్దేశిత లక్ష్యాలను పెట్టుకోవాలని, ప్రకాష్ నగర్ చెక్‌డ్యాం బ్యాక్‌వాటర్ కారణంగా ముంపు పెరుగు తుందని, దానిని తొలగించడానికి ప్రతిపాదనలు పంపామని అధికారులు తెలిపారు. ప్రభుత్వ శాఖలతో ఫాలోఅప్ అవుతూ త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణం పనులకు, సింగరేణి, జాతీయ రహదారుల నిర్మాణం, భూ సేకరణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.

## పాఠ్య ప్రణాళికలు బోధనను విజయవంతం చేస్తాయి

### జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 23 (నినాదం న్యూస్) : పాఠశాలల్లో ఆరు నుండి పదవ తరగతి వరకు అమలు చేస్తున్న పాఠ్య ప్రణాళికలు బోధనను సులభతరం చేసి, పటిష్టమైన పాఠ్య నిర్వహణ చేయడానికి దోహదం చేస్తాయని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ తెలిపారు. సోమవారం నాడు రాష్ట్రీయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో తెలుగు ,హిందీ , ఉర్దూ పాఠ్యప్రణాళికలను, వార్షిక ప్రణాళికలను, డిఇఓ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈవో అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల అనుసారంగా అభ్యసన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఇటీవల వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు శిక్షణలు ఇవ్వడం జరిగిందని దాని ఫలితంగా ప్రస్తుతం వాటి అమలు పాఠశాలల్లో జరగాలని దానికి అనుగుణంగా పాఠ్యప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. పాఠ్యప్రణాళికలు బోధనను ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లడానికి సమయవినియోగం చేసుకోడానికి, అనుకున్న సామర్థ్యాలను సాధించడానికి దోహదం చేస్తాయన్నారు. అభ్యసన ఫలితాలను సాధించే లక్ష్యంతో బోధన సాగిస్తున్న ఉపాధ్యాయులకు ఈ పాఠ్యప్రణాళికలు, వార్షిక ప్రణాళికలు, యూనిట్ ప్రణాళికలు గొప్ప సాధనాలుగా ఉపయోగపడతాయన్నారు. ఈ విషయంలో పండిత పరిషత్ వారు చొరవచూపి మాదిరి పాఠ్యప్రణాళికలను, వార్షిక ప్రణాళికలను, యూనిట్ ప్రణాళికలను సిద్ధం చేయడం హర్షణీయమని, వారికి తన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పండిత పరిషత్ అధ్యక్షులు జమీలుల్లా ప్రధాన కార్యదర్శి రమణ చారి తెలుగు, హిందీ, ఉర్దూ విషయ నిపుణులు డాక్టర్ కాసర్ల నరేష్ రావు, పి.సంధ్యారాణి, ఆర్.ప్రవీణ్ కుమార్, బి. ప్రవీణ్ కుమార్, షేక్ వహీద్ అహ్మద్, ఎం.ఏ. అజీమ్, ఆర్ .గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే బాధ్యత యువతదే

### ఖానాపురం హవేలీ సీఐ భాను ప్రకాష్




ఖమ్మం, జూన్ 23(నినాదం న్యూస్): మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే బాధ్యత నేటి యువతపై ఉందని ఖానాపూరం హవేలి సిఐ భాను ప్రకాష్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఖమ్మం అర్బన్ పోలీసుల ఆధ్వర్యంలో ఇన్స్‌పెక్టర్ భానుప్రకాశ్ టేకులపల్లి లోని డైట్ కాలేజ్ లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ ..మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో భాగంగా యువత, విద్యార్థులు భాగస్వామ్యం కావాలని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని ప్లకార్డులు ప్రదర్శించారు. నాటిన ప్రతి మొక్కను రక్షించి భావితరాలకు బాసటగా నిలవాలని సూచించారు.

## ధర్మపురి హిల్స్ కాలనీని సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 23 (నినాదం న్యూస్) : జిల్లా కేంద్రంలోని ధర్మపురి హిల్స్ కాలనీని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం సందర్శించారు. గతంలో అసైన్మెంట్ భూములను పంపిణీ చేసిన లబ్ధిదారుల జాబితాను పరిశీలించారు. ప్రభుత్వం అందించిన నివేశన స్థలాలలో లబ్ధిదారులే నివాసం ఉంటున్నారా అని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. లబ్ధిదారులుగా కొనసాగుతున్న వారి పట్టా సర్టిఫికెట్లను తెప్పించుకుని, అవి అధికారికంగా జారీ చేసినవేనా లేక నకిలీవా అని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ధర్మపురి హిల్స్ కాలనీలో ఎన్ని కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్ళ కోసం దరఖాస్తులు చేసుకున్నాయి, ఎంత మందికి ఇప్పటివరకు ఇళ్ళ మంజూరీలు లభించాయని వార్డు ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేకుల షెడ్లు, తాత్కాలిక గృహాలలో నివాసాలు ఉంటున్న వారిలో అర్హత కలిగిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే ఆమోదం తెలుపబడిన 26 మంది లబ్ధిదారులు వెంటనే ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించేలా చూడాలన్నారు. అటవీ హద్దుల సమస్య కారణంగా కొంతమంది నిర్మాణాలను చేపట్టలేకపోతున్నారని మాజీ కార్పొరేటర్ హారూన్ కలెక్టర్ దృష్టికి తేగా, అటవీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇళ్ళ నిర్మాణాల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తెస్తే, వాటిని పరిష్కరిస్తామని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, ప్రభుత్వం తరపు నుండి అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ సౌత్ తహసిల్దార్ బాలరాజు, నార్త్ తహసిల్దార్ విజయ్ కాంత్ తదితరులు ఉన్నారు.

## జేసీఐ ఇందూర్ కు అవార్డుల పంట



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 23 (నినాదం న్యూస్) : జేసీఐ ఇందూర్ కు వివిధ క్యాటగిర్ల్లో ఉత్తమ, అత్యుత్తమ అవార్డులు లభించాయి. "ట్రినిటీ మిడ్ కాన్ఫరెన్స్" 2025లో.. జేసీఐ ఇండి యా, జోన్ 12, రీజియన్-బి ఉపాధ్యక్షులు దిలీప్ మల్లా 2025 జెసిఐ రైస్ అప్ అవార్డ్, నేష నల్ ఫ్లాగ్షిప్ అవార్డ్, ఉత్తమ రిపోర్టింగ్, ఉత్తమ అధ్యక్షురాలు గౌతమి, ఉత్తమ కార్యదర్శి జైపాల్, ఉత్తమ మహిళా సభ్యురాలుగా తేజస్వి, నూతన సభ్యుడు యశ్వంత్,తో పాటు వివిధ కార్య క్రమాలకు గాను అవార్డ్స్ అందజేశారు. ఉత్తమ జోన్ అధికారిగా నయన్‌కు జోన్ 12, రీజియ న్ - A ఉపాధ్యక్షుల సంకీత్ జైన్ స్పెషల్ అవార్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ - సి ఉపాధ్యక్షులు వేణుగోపాల్, ఇందూర్ సభ్యులు నిపున్, చేకృత్, మధు, పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన పాలకవర్గానికి ఘన సన్మానం



ఖమ్మం, జూన్ 23 (నినాదం న్యూస్) : ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన పాలకవర్గాన్ని ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం మహాసభ తరఫున అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి మరియు వనమా కిరణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాస్, వీరవిల్లి రాజేష్, సమన్వయకర్త చారుగొండ లక్ష్మీ నరసింహారావు, సంయుక్త కార్యదర్శి పాల్వాయి సీతయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు దోసపాటి సంధ్యారాణి, అధికార ప్రతినిధి చలవాది నగేష్, లీగల్ సెల్ కమిటీ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కల్వకుంట్ల గోపాలరావు, హెల్త్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు, చిరు వ్యాపార సంఘ అధ్యక్షులు మిట్టపల్లి రవికుమార్, మీడియా విభాగం చైర్మన్ కొత్తూరు రమేష్, వాసవి సేవాదళ్ విభాగం చైర్మన్ పబ్బతి ప్రదీప్ కుమార్, dr.డి.పి.సి రావు లను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమం కు నగర అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాయపూడి రవికుమార్, కోశాధికారి రాయపూడి జయరాం, ఊటూరి లక్ష్మీనరసింహారావు, గుంటుపల్లి దివాకర్ గుప్తా, బూర్లే పుల్లారావు, గౌరవ సలహాదారులు చిన్ని కృష్ణారావు, వెన్నెముర వెంకట సుబ్బారావు, కందిబండ వేణుగోపాల్, కురివెళ్ల గోపాలకృష్ణమూర్తి, వేంశెట్టి మోహన్ రావు, బూర్ల లక్ష్మీనారాయణ, వల్లాల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు

### డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి... ఎస్సై పి రామారావు

వైరా జోన్ 23 (నినాదం న్యూస్) : విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని వైరా ఎస్ఐ పి.రామారావు అన్నారు. సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా హిల్ యువర్ మైండ్ అండ్ ప్లాంట్ ఏ ట్రీ సే నో టు డ్రగ్స్ అనే నినాదంతో సోమవారం పోలీస్ స్టేషన్ బ్రమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల లో గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన మరియు పిల్లలతో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు.విద్యార్థులతో మాట్లాడుతూ.విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. మీ కాలనీ, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనర్హులకే ఇందిరమ్మ ఇళ్లు



**వెంకటాపురం (నూగూరు), జూన్ 23 నినాదం న్యూస్:** మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ళు లబ్దిదారుల ఎంపిక ఇష్టరాజ్యం గా చేశారు అని అనర్హులకి పెద్ద పీట వేసి నిజమైన లబ్దిదారులని ఎంపిక చేయలేదు అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈరోజు అన్ని గ్రామ పంచాయతీలలో కార్యాలయాల్లో కార్యదర్శులకి వినతిపత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా ఈరోజు వెంకటాపురం మేజర్ పంచాయతీ నిరసన తెలిపి వినతిపత్రం అందించడం జరిగింది అన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మండలం లో మంజూరు అయిన మూడు వందల నలభై ఒక్క ఇళ్లలో రెండు వందల మంది అనర్హులే ఉన్నారు అని ఈ జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీల పేరుతో లబ్దిదారుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన వారికే ఇందిరమ్మ ఇళ్ళు కట్టబెట్టి నిరుపేదలను విస్మరించారు అని మండల కేంద్రానికి వచ్చిన కలెక్టర్ అనర్హులు ఉంటే తెలపాలని పట్టాల కార్యక్రమంలో తెలిపారు అని నిబద్ధత ఉంటే ఇచ్చిన మంజూరు అయిన ఇళ్ల పై విచారణ జరిపి అనర్హలని తొలిగించి నిజమైన లబ్ధిదారులకి న్యాయం చేయాలన్నారు. అలాగే గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులుగా పని చేస్తున్నవారు చాలా మంది నిరుపేదలు ఉన్నారు అని వారికి కనీసం ఉండడానికి సరైన వసదులు లేని ఇళ్లల్లో జీవనం కొనసాగిస్తున్నారు అని వారికి కూడా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, డా్రా దామోదర్,పూనెం శ్రీదేవి, పెనుమచ్చ మాధురి,జానకమ్మ, జాగర శాంతమూర్తి,ఉదయకిరణ్, ముదుంబా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ హయాంలోనే చెన్నారావుపేట అభివృద్ధి

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**




**నర్సంపేట, జూన్ 23(నినాదం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే చెన్నారావుపేట మండలం అభివృద్ధి చెందిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.చెన్నరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం తిమ్మరాని పహాడ్ ఫంక్షన్ హాల్ లోసోమవారం నిర్వహించినారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూచెన్నారావుపేట మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదీనన్నారు. చెన్నరావుపేట మండలంలోని ప్రతి తండా, గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో పనిచేశామన్నారు.గెలిచిన ఎమ్మెల్యే తన సొంత మండలానికి 18 నెలల కాలంలో ప్రత్యేకంగా ఎన్ని నిధులు తెచ్చాడో ప్రెస్ మీట్ ద్వారా ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.-చెన్నారావుపేట మండలంలోని పది తండాలకు బీటీ రోడ్లను 9 కోట్లతో మంజూరు చేస్తే నేడు వాటన్నింటినీ రద్దు చేసిన ఘనత గెలిచిన ఎమ్మెల్యేదన్నారు.సొంత ఏజెన్సీ కోసం, కాంట్రాక్టర్ పనుల కోసం తండాలకు మంజూరైన బీటీ రోడ్లను రద్దు చేశారన్నారు.నేను తెచ్చిన నిధులతోనే గెలిచిన ఎమ్మెల్యే బీటీ రోడ్ల పనులు చేస్తున్నాడన్నారు.నేను మంజూరు చేసిన బ్రిడ్జిలను, చెక్ డ్యాములను బీటీ రోడ్లను కమిషన్ల కోసం అమ్ముకుంటున్నారని ఆరోపించారు.చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయాల కోసం ఓట్ల కోసం ప్రజలను వాడుకుంటున్నారన్నారు. నేను ఓటమి చెందినప్పుడు బాధపడలేదు కానీ ఇప్పుడు అభివృద్ధి నిలిచిపోయినందుకు బాధపడుతున్నానన్నారు. శాసనసభ్యుడి గా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి ఇరిగేషన్, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ల ద్వారా ప్రత్యేక జీవో నెంబర్ 396 20 ద్వారా బ్రిడ్జిల నిర్మాణానికి 35 కోట్లు రూపాయల నిధులు తీసుకు రావడం జరిగిందన్నారు.అసాధ్యం అనుకున్న బ్రిడ్జి నిర్మాణాన్ని మొండి పట్టుదలతో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా ఇంటర్ స్టేట్ పర్మిషన్ తీసుకొని హైడ్రాలిక్ క్లియరెన్సతోపాటు అన్ని అనుమతులను తీసుకువచ్చానన్నారు.రెండు మండలాలను అనుసంధానం చేస్తూ మూడు వారదుల నిర్మాణానికి పూర్తిస్థాయి అనుమతి తీసుకువచాన న్నారు.18 నెలలు గడిచినా కూడా బ్రిడ్జి పనులు ప్రారంభం కాకపో వడం దురదృష్టకరమన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో డబుల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ కు నిధులు,రైతు వేదికలు, గోదాములు, పల్లె దవాకానాలు, వివిధ గ్రామాలకు డబుల్ రోడ్లు,బీటీ రోడ్లు, సిసి రోడ్లతో పాటు , చెక్ డ్యాం కం బ్రిడ్జి లాంటి చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి పనులను చేశామన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చెన్నారావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చినా ఆరు గ్యారెంటీ లపై నీలాదీయాలని ప్రజలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది పిలుపు నిచ్చారు. బిఆర్ఎస్ మండల పార్టీ ఇంచార్జ్, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు , మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఒద్దుల రాంరెడ్డి (46) తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ కల్టివేటర్ కొడుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి తలకిందులుగా బోల్తా పడింది. దీంతో రాంరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య జ్యోతి, కూతురు అంజలి, కుమారుడు అక్షిత్ రెడ్డి ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాంరెడ్డి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిది



**నర్సంపేట, జూన్ 23(నినాదం):** శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిదని బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అన్నారు.భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం కార్యాలయంలో బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ (జనసంఘ్) వ్యవస్థాపకులు వర్ధంతి సోమవారం జరిగింది.బలిదాన్ దివాస్ సందర్భంగా బీజేపీ నాయకులతో కలిసి ముఖర్జి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.అనంతరం బూత్ 171,172,178,168,148,151, 179 బూతులలో మొక్కలు నాటడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమంను ఉద్దేశించి సందీప్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అన్నారు. నెహ్రూ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆర్టికల్ 370 చట్టాన్ని వ్యతిరేకిస్తూ , కేంద్రమంత్రి పదవి కి రాజీనామా చేసి జనసంఘ్ ను స్థాపించి దేశంలో ఒకే రాజ్యాంగం ,ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాదన్నారు.ముఖర్జీ స్ఫూర్తి తోనే మన ప్రధాని నరేంద్ర మోదీ ఆర్టికల్ 370, 35 -ఏ రద్దు చేయటం జరిగిందని గుర్తుచేశారు.దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడేందుకు వారి చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణాత్మకమన్నారు.విలువల కోసం కట్టుబడిన ఆయన జీవితం మనకు స్ఫూర్తిదాయకమని సందీప్ అన్నారు.సీనియర్ నాయకులు మల్యాల వినయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్,నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, మహిళా మోర్చా నాయకురాలు మార్త సంధ్యారాణి, బీజేవైఎం జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్ పాల్గొన్నారు.

## హత్యాయత్నం చేసిన
# ముగ్గురిపై కేసు నమోదు

**మహాముత్తారం, జూన్ 23(నినాదం న్యూస్):** మహాముత్తారం గ్రామపంచాయతీ పరిధిలోని నేతకానిపల్లిలో మద్యం మత్తులో ఓ యువకుడిపై హత్యాయత్నం చేసిన సంఘటనలో ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ ఆకుల మహేందర్ తెలిపారు. ఏఎస్ఐ కథనం ప్రకారం నేతకానిపల్లికి చెందిన గుంపుల భానుప్రసాద్ పై కొండ అరవింద్ అనే యువకుడు ఆదివారం బీరు సీసాతో దాడికి పాల్పడినట్లు తెలిపారు. యువకులు జాడి సుభాష్, కొండ విష్ణు దీనికి సహకరించారని, నలుగురు కలిసీ ఒకచోట కూర్చొని మద్యం తాగుతుండగా గతంలో సుభాష్ బాను ప్రసాద్ మధ్య జరిగిన గొడవ ప్రస్తావనకు రాగా మాట మాట పెరిగి అక్కడే ఉన్న బీరు సీసాను పగలగొట్టి కొండ అరవింద్ భాను ప్రసాద్ పొట్టలో దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. అతను చేతులు అడ్డుపెట్టడంతో చేతులకు తీవ్ర గాయాలు అయ్యాయని, బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

# కేజీబీవి మిగులు నిధుల అవినీతిపై విచారణ జరపాలి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 23 (నినాదం న్యూస్):** కేజీబీవీ మిగులు నిధుల అవినీతిపై నెల రోజులు గడుస్తున్నా ఆడిటింగ్ రిపోర్ట్ ఎందుకు ఇవ్వటం లేదని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు.ఈమేరకు సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి ఫిర్యాదు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 15 కేజీబీవీలు, 3 మోడల్ స్కూల్ హాస్టళ్లల్లో 2024- 25 ఆర్థిక సంవత్సరంలో ఎన్ని మిగులు నిధులు ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు.స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రొసిడింగ్ కు విరుద్దంగా వనపర్తి జిల్లా డీఈఓ, జీసీడీఓ, ఎఫ్ఏఓ లు స్వంత నిర్ణయాలు ఎందుకు తీసుకున్నరని, జిల్లా సమగ్ర శిక్ష బ్యాంక్ ఖాతాకు మిగిలిన నిధులు జమ చేయాలని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇచ్చిన ప్రొసిడింగ్ లో ఉందా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా వనపర్తి జిల్లాలో మిగులు నిధులు ఎందుకు మళ్లించుకున్నరని, కేజీబీవీల్లో ఆర్వో వాటర్ ప్లాంట్లు, మినీ వాటర్ ప్లాంట్లు, ఇతర సామాగ్రి కొనుగోలుకు కొటేషన్లు ఎందుకు తీసుకోలేదో చెప్పాలన్నారు.ఫేక్ కొటేషన్లు పెట్టి కమీషన్లు తీసుకొని బిల్లులు ఎలా చెల్లిస్తారని, జిల్లాలో కేజీబీవీలలో వస్తువుల కొనుగోలుకు జిల్లా పర్చేజింగ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేయలేదని, కేజీబీవీలలో ఎస్ఓలు ఇష్టం వచ్చినట్లు బిల్లులు పెడితే విచారణ చేయకుండా ఎలా అమోదం తెలిపారని మండిపడ్డారు.కేజీబీవీ మిగులు నిధులు అవినీతి, అక్రమాలపై పత్రికల్లో వచ్చిన వార్తలకు ఇంత వరకు చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని, కేజీబీవీ మిగులు నిధుల వినియోగంపై ఆడిటింగ్ మొక్కుబడిగా ఎందుకు చేశారని, కేజీబీవీలకు వెళ్లి ఆడిటింగ్ చేయకుండా వనపర్తి కేజీబీవీలో కూర్చుని ఆడిటింగ్ చేశారంటే ఆడిటింగ్ అధికారులు కూడా అమ్ముడు పోయారని తెలుస్తుందన్నారు.కేజీబీవీలలో నిరుపేద బాలికలకు నాణ్యమైన ఫుడ్ అందించాలని 40 శాతం డైట్ చార్జీలు పెంచితే వాళ్ల కడుపు కొట్టి ప్రతినెల బోగస్ బిల్లులతో కమీషన్లు తీసుకుంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేజీబీవీలలో బోగస్ బిల్లులు పెట్టించి కమీషన్లు వసూలు చేస్తున్నట్లు జీసీడీఓ శుభలక్ష్మిపై అనేక ఆరోపణలు వచ్చినా విచారణ చేయాలని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా కేజీబీవీలు, మోడల్ స్కూల్ అటాచ్డ్ హాస్టళ్లలో జరిగిన అవినీతి, అక్రమాలపై నికార్సయిన ఇతర ప్రభుత్వ శాఖల అధికారులను ఎంక్వైరీకీ వేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు వివి గౌడ్, పాండురంగ యాదవ్, దేవర శివ, మహేందర్ నాయుడు, ధర్మేంద్ర సాగర్, బత్తుల జితేందర్ గౌడ్, అంజన్న యాదవ్, చెలిమిల్ల రామన్ గౌడ్, అక్కల మల్లేష్, అస్కని రమేష్, ప్రవీణ్ గౌడ్, శివకృష్ణ, బాలరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల జాప్యంపై బీజేపీ నేతల ధర్నా



**మహాముత్తారం, జూన్ 23(నినాదం న్యూస్):** అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇండ్ల మంజూరీలో జాప్యంపై బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. మహాముత్తారం మండలం యామన్‌పల్లి చౌరస్తాల్లో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని చెప్పి ఓట్లు వేసుకున్న మంథని ఎమ్మెల్యే పక్క నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్నా మంథని నియోజకవర్గంలో అర్హులైన వారి జాబితా విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటీవల బీజేపీ పార్టీ నుండి ప్రెస్ మీట్ పెడితే మంత్రి మహాముత్తారం మండల కాంగ్రెస్ నాయకులతో ఏదో స్థానిక ఎన్నికల కోసం పైలెట్ ప్రాజెక్ట్ గ్రామంలో ముగ్గు పోయించారు తప్పితే నిజమైన అర్హుల జాబితా ప్రకటించలేదన్నారు. నిజంగా ఇండ్లు కేటాయించినట్లయితే అర్హులైన వారికీ కలెక్టర్ ముద్రతో ప్రొసీడింగ్ కాపీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేవలం ఓట్ల రాజకీయం తప్ప నిజమైన అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే ఉద్దేశం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా మంత్రి స్పందించి మహాముత్తారం మండలంలో 341 వచ్చిన ఇండ్లను అర్హులు అయినా పేదవాడికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో నిర్లక్ష్యం చేస్తే బీజేపీ పార్టీ నుండి పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**మంగపేట, జూన్ 23 (నినాదం న్యూస్ ):** వర్షాకాలంలో సంభవించే వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ చిన్నపాక యమున అన్నారు. సోమవారం మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడిగూడెం గ్రామంలో చుంచుపల్లి ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరపీడుతులను గుర్తించి వారి నుండి రక్త నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ యమున మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో చెత్త, మురికి నీటి నిల్వలను లేకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. మామిడిగూడెంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 46 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 12 మంది జ్వర పీడితుల ను గుర్తించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు యమున తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఏఎన్ఎం సీతమ్మ,. స్థానిక ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని కప్పతల్లి ఆటలు



**నూతనకల్ జూన్ 23 (నినాదం న్యూస్):** వర్షాకాలం ప్రారంభం లోనే మురిపించిన రెండు కార్తులు రోహిణి,మృగశిర పూర్తయి వర్షాలు పడకపో వడంతో మండల పరిధిలోని సోమ్లాతండా గ్రామం తేజతండా ఆవాసంలో వర్షాల కొరకు తండాల్లోని రైతులు రోకలికి మధ్య కప్పను కట్టి ఇంటింటికి మోస్తూ తిరుగుతూ రాగా, ప్రతి ఇంటి గుమ్మం ఎదుట కప్పతల్లిపై నీరు పోస్తూ వర్షాలు కురవాలని,సాగు చేసిన పంటలు కాపాడాలని వేడుకున్నారు. ఈనాటి కార్యక్రమంలో భీబ్లి, ప్రమీల, నీలా, మంజుల, గమ్మ, చిన్నారులు,తదితర మహిళలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సామాజిక తనిఖీపై ప్రజా వేదిక



**మహాదేవపూర్ జూన్ 23, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో గత సంవత్సరం జరిగిన ఉపాధి హామీ పనులపై సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. గత వారం రోజులుగా సామాజిక తనకి బృందం ఆయా గ్రామ పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనులను తనిఖీ చేసి వివరాలను ప్రజావేదికలో వినిపించారు. గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులకు చేసిన చెల్లింపులు రూపాయలు 4,65,62,098కాగా వేతన రూపంలో 3,32,24,593, మెటీరియల్ రూపంలో 1,33,37,505 రూపాయలు చెల్లింపులు జరిగినట్లు అధికారులు వివరించారు. తనిఖీ బృందాలు వారం రోజులుగా గ్రామపంచాయతీలలో పర్యటించి తనిఖీలు చేయగా జరిగిన అవకతవకల ను గుర్తించగా పెనాల్టీగా 30219 రూపాయలు బాధ్యులైన సిబ్బందిపై వేధించినట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. ఆ సిబ్బందికి 15 రోజుల్లోగా నోటీసులు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి జారీ చేసి బాధ్యులపై చర్యలు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి తీసుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంగ్ అధికారిగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బాలకృష్ణ, జిల్లా విజిలెన్స్ ఇన్చార్జి అధికారి రుబీనా బేగం, క్వాలిటీ కంట్రోల్ విభాగం నుండి ధరం సింగ్,అంబుడ్స్ మెన్ శ్రీనివాస్, అదనపు కార్యక్రమాధికారి రమేష్, సునీత, సామాజిక దానికి రాష్ట్ర టీమ్ మేనేజర్ అజయ్, స్టేట్ రిసోర్స్ పర్సన్ గంగరాజు, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, జూనియర్ ఇంజనీర్, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి అవకాశాలను
# మెరుగుపరుచుకోవాలి



**కోదాడ,జూన్ 23(నినాదం న్యూస్):** యువత స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరు చుకోవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోనీ హుజూర్ నగర్ రోడ్డు లోని పాత సాయి బిందు రెస్టారెంట్ బిల్డింగ్ లో నిర్వహకులు నడిగూడెం మాజీ ఎంపీపీ కాసాని విమల వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన జీవీకే ఫ్యామిలీ హొటల్ అండ్ రెస్టారెంట్ ను ప్రారంభించి మాట్లాడారు. రెస్టారెంట్ యజమానులు స్థానికులకు ఉపాది అవకాశాలు కల్పించి నిరుద్యగులకు జీవన భృతి కల్పించాలన్నారు. వ్యాపార వాణిజ సంస్థల ఏర్పాటుతో పట్టణ అభివృద్ధి జరుగుతుందన్నారు.జీవీకే ఫ్యామిలీ హొటల్ అండ్ రెస్టారెంట్ యజమానులు నాణ్యమైన ఆహార పదార్థాలు, సేవలు అందజేసి పేరు గడించాలన్నారు. నాణ్యమైన సేవలతో వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారు. నగరాలకు ధీటుగా రెస్టారెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్నేని బాబు, చందర్రావు, ముత్తావరపు పాండురంగారావు, లక్ష్మీనారాయణ రెడ్డి, దేవ బత్తిని రమేష్, గడ్డం మల్లేష్ యాదవ్, బూతుకూరి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్‌సి కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం



**నల్లబెల్లి జూన్ 23 (నినాదం న్యూస్ ) :** నల్ల బెల్లి మండలం మేడపెల్లి గ్రామంలో బొడ్రాయి దగ్గర మోటూరి సంజన ప్రశాంత్ దంపతులు ఏర్పాటుచేసిన కామన్ సర్వీస్ సెంటర్ ని పంచాయతీ కార్యదర్శి ఉల్లెంగల అనిల్ లాంఛనంగా ప్రారంభించారు. కామన్ సెంటర్ లో ప్రజలకు లభించే పలు విషయాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఇందులో ఆధార్ కార్డు అప్డేట్ పాన్, కార్డు అప్లికేషన్స్, అన్ని రకాల ఇన్స్యూరెన్స్ , నేషనల్ పెన్షన్ స్కీం వంటి వాటిగురించి ప్రజలకు వివరించడం జరిగింది. నర్సంపేట నల్లబెల్లి మీసేవ , కామన్ సర్వీస్ సెంటర్లలో ఉండే సౌకర్యాలు మన మేడపెల్లి గ్రామంలో ప్రారంభించిన సర్వీస్ సెంటర్ లో ఉన్నందున మేడపల్లి రాంపూర్, గొల్లపల్లి, ఆసరవెల్లి కొండాపూర్, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సట్ల ఎల్ల గౌడ్, స్వామినాథ్, ఉపేందర్, వెంకన్న, అమరేం దర్, రవి,సాంబయ్య, కృష్ణకుమర్, రాహుల్ పాల్గొన్నారు.

# నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడు ఉన్నం హనుమంతరావు



**కోదాడ,జూన్ 23(నినాదం న్యూస్):** రాజకీయాల్లో నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడు ఉన్నం హనుమంతరావు అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన్ లు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని గుడు గుండ్ల అప్పయ్య ఫంక్షన్ హాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉన్నం హనుమంతరావు సంతాప సభ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి నిజాయితీలు కరువైన ఈ రోజుల్లో గత 40 సంవత్సరాలుగా ఒకే పార్టీని నమ్ముకొని ప్రజలకు సేవ చేశారని రైతుల కోసం సమాజ కోసం ఇంకా ఎంతో సేవ చేయాల్సి ఉన్న హనుమంతరావు మన మధ్యన లేకపోవడం బాధాకరం అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలోకి మారినప్పటికీ తెలుగుదేశం పార్టీ అంటే ఆయనకు ఎక్కడా లేని అభిమానం అన్నారు. నేటి నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

## డ్రా పద్ధతిలో కేటాయించిన ఇండ్లను
# వారికే కేటాయించాలి



**నల్లగొండ ప్రతినిధి, జూన్ 23 ( నినాదం న్యూస్)** మిర్యాలగూడలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ర డ్రా పద్ధతుల కేటాయించిన ఇండ్లను వారికే కేటాయించాలని హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మి నల్గొండ కలెక్టరేట్ కార్యాలయానికి వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి 566 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ప్రభుత్వ అధికారుల మధ్యన జరిగింది అటువంటి లబ్ధిదారులకు రెండు సంవత్సరాలు గడుస్తున్న మరి నేటి వరకు ఆ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయలేదు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 99 శాతం పూర్తయినవి ఆ డబుల్ బెడ్ రూమ్ లు లబ్ధి పొందినటువంటి లబ్ధిదారులకు గత రెండు నెలలుగా అధికారులను ప్రజాప్రతిని కలిసిన అట్టి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను డ్రాలో లబ్ధిదారులు ఎవరైతే పేర్లు వెళ్లినవారికి మాత్రమే ఆ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తాము కలెక్టర్ కి వినతిపత్రం అందజేశాం రైట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ స్టేట్ జైంట్ సెక్రటరీ మొహమ్మద్ నాజర్ అలీ మీర్జా, స్టేట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ పర్వేజ్, జిల్లా అధ్యక్షులు ఐల వెంకన్న గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు బుర్హాన్ ఖాన్ లబ్ధిదారులు కౌసల్య, సాదిక్, మనోహర్, ఖాదర్, లల్లు, సరిత, అస్మ, ఆయేషా తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడదాం

• బీజేపీ నాయకుడు ప్రమోద్‌కుమార్



చేవెళ్ల, జూన్ 23( నినాదం న్యూస్): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని బిజెపి నాయకుడు ప్రమోద్ కుమార్ అన్నారు. జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ ను పురస్కరించుకొని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం పిలుపు మేరకు చేవెళ్ల నియోజకవర్గం లో,25 వేల మొక్కలు నాటడమే లక్ష్యంగా తీసుకున్న, ఈ కార్యక్రమానికి ప్రతి బూత్ కార్యకర్త 100 మొక్కలు నాటాలనిపిలుపులో భాగంగా షాబాద్ మండలం నాగర్ గూడ గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాల ఆవరణలో బిజెపి నాయకుడు ప్రమోద్ ఆధ్వర్యంలో ఎంపీపీ ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కృష్ణ, ఉపాధ్యాయులు గ్రామ యువకులు, విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ స్వచ్ఛ మైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూతీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు,వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ, క్రాంతి కుమార్ శివకుమార్,సతీష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి దోహదం - ప్రగతి రథ చక్రం





• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, జూన్ 23 (నినాదం న్యూస్): 125 – గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుంచి బాలా నగర్ వరకు నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధికి దోహదం, ప్రగతిరథ చక్రమని, పేదలు అధికంగా నివసించే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఉదయం 7:00 గంటలకు, 8:30 గంటలకు తిరిగి సాయంత్రం 4:00 గంటలకు, 5:00 గంటలకు బయల్దేరి వెళ్ళే ఈ ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వాసులు, సమీప కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో 2 బి.హెచ్.కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సాధుల వేణు, సలహాదారులు సాజిద్, ఖాసీం, ఉపాధ్యక్షులు ఎం.డి. అతిక్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.వలి, కోశాధికారి బింగి యాదగిరి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సాయి బాబా, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, వాహిద్, గోవర్ధన్ రెడ్డి, శివా నాయక్, ఆసిఫ్, చంద్ర గౌడ్, ప్రసాద్, జునైద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి, నాయకురాలు మామి తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

• ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా జూన్ 23 (నినాదం న్యూస్): కాప్రా డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి తెలిపారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి జీహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి అవసరమైన పనులు చేపడుతామని తెలిపారు. సోమవారం కాప్రా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాప్రా డివిజన్ లో మంజూరు చేయించిన పనులను పరిశీలించి, కాలనీల సమస్యలు తెలుసుకోవడానికి సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు.అశోక్ ఎంక్లేవ్ పార్క్ షిరిడి నగర్ సిసి రోడ్స్ శ్రీ సాయి ఎంక్లేవ్ యు డిజి పనులు – గౌరీనాథ్ పురం, ఎన్ఆర్ఐ కాలనీ సీసీ రోడ్లు మల్లికార్జున్ నగర్ సిసి రోడ్స్ శ్రీ సాయి శివ నగర్ (ఆర్టీసీ కాలనీ ) వినాయక నగర్ ఫేస్ 3లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో అధికారులు సన్నద్ధం కావాలి

• పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని, ప్రజలకు ఎరువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అన్ని విభాగాల అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే ఐఏఎస్ ని శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలన్నారు. అభివృద్ధి పనులకు సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలన్నారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలన్నారు. మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలన్నారు. దీని పై జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే ఐఏఎస్ సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ సమావేశంలో ఎస్ ఈ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వితంతు మూడాచారాన్ని అరికడదాం

• జెఎంసి మాజీ కార్పొరేటర్ నిహారిక గౌడ్



జవహర్‌నగర్,జూన్ 23 (నినాదం న్యూస్): వితంతు మూడాచారాన్ని అరికడదాం సమాజంలో వారిని సమాన గౌరవిద్దామని మాజీ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వికలాంగుల కాలనీలో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలవికాస స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ డివిజన్ డైరెక్టర్ బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచం ఎంతో పురోగతి సాధించినా కాలంతో ను ముఖ్యంగా శు భకార్యాలలో వితంతువులను దూరం పెడుతున్నారని వారిని అందరూ మహిళలను గౌరవించిన విధంగానే సమానంగా గౌరవిద్దాం అని తెలిపారు సమాజంలో వితంతువుల పట్ల చూపుతున్న వివక్షత చిన్న చూపును తొలగించేందుకు బాలవికాస సంస్థ కృషి అభినందన నియమని పేర్కొన్నారు. భర్త చనిపోయిన మహిళలు గాజులు పూలు బొట్టు తీసేయాల్సిన అవసరం లేదని తెలిపారు. వితంతువుల పిల్లల చదువుకు ఆర్థిక సాయం అందించడంతోపాటు ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని అన్నారు. అనంతరం కాలనీవాసులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, బాలవికాస హైదరాబాద్ కోఆర్డినేటర్ వినోద్ రెడ్డి, భాష పల్లి రమేష్ చారి, రాణి, మంజుల, రవి, భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

• కార్పొరేటర్ శ్రావణ్



అల్వాల్, జూన్ 22 (నినాదం న్యూస్) : అభివృద్ధిపనులు నాణ్యత ప్రమాణాలతో చేయాలని కార్పొరేటర్ శ్రావణ్ అధికారులకు సూచించారు.ఆర్. కే నగర్ లో కార్పొరేటర్ శ్రవణ్ దాదాపు 40 లక్షల రూపాయలతో చెప్పట్టిన సీసీ రోడ్డు పనులను ఆర్. కె నగర్ లో ప్రారంభించారు. ప్యాచ్ వర్క్స్ తరహాలో చెప్పటనున్న ఈ పనులలో ఆర్. కె నగర్, శ్రీకృష్ణ నగర్, బలరాంనగర్ తదితర కాలినీలలో మిగిలిన చిన్న ముక్కలను కూడా పూర్తి చేయనున్నారు.ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ ఆర్. కే నగర్ లో దాదాపు సీసీ రోడ్లు పూర్తి అయ్యాయని అన్నారు. ఒకటి రెండు చిన్న సందుల వద్ద స్థానికులు కోరుకోని చోట్ల మాత్రం వదిలామన్నారు.ఆర్ కె నగర్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. మరే చోటైనా జిహెచ్ఎంసి పనులు కోరుకున్న వారు నేరుగా కార్పొరేటర్ శ్రవణ్ ను కలిస్తే తప్పకుండ అవి కూడా పూర్తి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పర్యటించిన శ్రవణ్ కు వాటర్ వర్క్స్ సమస్యలను స్థానికులు తెలుపగా వెంటనే తగిన చేర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఏ. ఈ నవీన్, రమేష్, వాటర్ వర్క్స్ మురళి, ఎస్ ఎఫ్ ఏ వసంత, గుత్తే దారుడు రవి, కాలనీ వాసులు ప్రభాకర్ శాస్త్రి, హరినాథ్, పుల్లా రావు, సంపత్,వేణు, ప్రకాశన్ గణేశన్, శాస్త్రీ,సంపత్, మల్లేష్ బీజేపీ నాయకులు శ్రీధర్, హరీష్, నందు యాదవ్, సూరజ్ సింగ్, నాని, శ్రీనివాస్, వేణు యాదవ్ సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం ముందస్తు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం



అల్వాల్, జూన్ 22 (నినాదం న్యూస్): వర్షాకాల ముందస్తు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు 139 ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సత్తి రెడ్డి కాలనీ యందు నిర్వహించుట జరిగినది.కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కార్పొరేటర్ పాల్గొని సత్య రెడ్డి కాలనీ నందు ఉన్నటువంటి వర్షాకాలం పెద్ద మురుగునీటి కాలువ పరివాహక ప్రాంతాలలో సుమారు 50 మంది కార్మికులతో కార్యక్రమం చేపట్టనైనది, సత్య రెడ్డి కాలు కాలనీ ప్రజలకు తమ ఇంటిలోని పాత గుడ్డలు ప్లాస్టిక్ చెప్పులు తదితర వస్తువులు అన్ని మరుగురేటి కాలువ యందు వేయుచున్నారని అట్టి వ్యర్థలు కాల్వల యందు కల్వర్టుల వద్ద పేరుకుపోయి అకాల వర్షాలకు కాలువలు నీరు బయటకు వస్తుందని లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయని గతంలో అనేక ఉద్యమాలతో ఏర్పాటు చేసిన ఇట్టి నాలాలలో వ్యర్థాలు వేయరాదని ఇంటిలోని చెత్తను జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్లు ఉపయోగించుకోవాలని అట్టివారికి ప్రతినెల 100 రూపాయల ఇవ్వాలని కోరినారు కొంతమంది చేసే తప్పుడు పనుల వల్ల కాళివాసులు అందరికీ చెడ్డ పేరు వస్తుందని కాలనీ జలమైతే అందరూ ఇబ్బందులకు గురి అవుతారని తెలిపినారు, నూతనంగా భవనం నిర్మాణాలు చేపట్టేవారు మరియు పాతభవనాలను ఆధునికరించుకునేవారు భవన శిధిలాలను రోడ్లపైన బహిరంగ ప్రదేశాలలో వేయరాదని కోరినారు అందుకు జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన భవాన నిర్మాణ శిధిలాలు తొలగించుటకు సి మరియు డి వారిని సంప్రదించినచో మీ ఇంటిలోని భావన వ్యర్థాలను తక్కువ ధరలకు తొలగిస్తారని తెలిపినారు, డివిజన్ ఎక్కువగా మురికివాడలు కలిగి ఉన్నందున ప్రజలకు పంట వ్యాధులు అవకాశము అధికంగా ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే ఇవ్వాలని అందుకు ప్రతినెల వారికి వంద రూపాయలు ఇవ్వాలని కోరినారు. కార్యక్రమంలో శ్రీమతి మంజుల సర్కిల్ ఉపవైద్యాధికారిని మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపినారు, ముఖ్యంగా కుటుంబ వ్యవస్థ అనేది మహిళలపైనే ఆధారపడి ఉంటుందని అందరి ఆరోగ్యం కూడా వారిపైనే ఆధారపడి ఉంటుందని వారంతా ఆరోగ్యంగా ఉండాలి అంటే ఇంటి నుండి వాతావరణము పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అందుకు మహిళలు తమ ఇంటిలోని చెత్తను నిరుపయోగమైనటువంటి వస్తువులను పాత టైర్లు ట్యూబులు తొట్లు, కూలర్లు తదితరులు అన్ని తొలగించి దోమల నిర్మూలన అరికట్టాలని కోరినారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, శ్రీమతికి మంజుల సర్కిల్ ఉపవైద్యాధికారిణి శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐలు రాములు, శేఖర్, పద్మ , యాదగిరి, స్థానిక నాయకులు బాబు, సత్యనారాయణ, కిషోర్, కాలనీ అధ్యక్షుడు బల్వంత్ రెడ్డి, శ్రీనివాస్, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని పూర్తి చేయాలని వినతి



నాచారం, జూన్ 23 (నినాదం న్యూస్) : నాచారం డివిజన్ ఏరుకలబస్తీ లో ప్రభుత్వ పాఠశాల (అంగన్ వాడి కేంద్రం) భవన నిర్మాణ పనులు మధ్యలో అగిపోయినందున నిధులను మంజూరు చేయించి పాఠశాల భవన నిర్మాణంను పూర్తి చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో నూతనకంటి రాజు, మహేష్ యాదవ్, గద్దక్రాంతి, స్వామి, సంతోష్ రెడ్డి, రాజుఎరుకల, సంజీవి పాల్గొన్నారు.

## మారుతీనగర్‌లో పర్యటించిన కార్పొరేటర్



నాచారం, జూన్ 23 (నినాదం న్యూస్): చర్లపల్లి డివిజన్ మారుతి నగర్‌లో పర్యటించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. కాలనీ పరిస్థితులను ప్రత్యక్షంగా సమీక్షించారు. పర్యటనలో మూడు ప్రధాన సమస్యలు వెలుగులోకి వచ్చాయి. కాల్వ పక్కన ఉన్న డ్రైనేజీకి రక్షణ వాల్ నిర్మాణం. సీసీ రోడ్ నిర్మాణం డ్రైనేజీ సమస్య పరిష్కారం. ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవాళి మనుగడ

• చేవెళ్ల నియోజకవర్గంలో 25 వేల చెట్లు నాటడమే లక్ష్యం

• ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



చేవెళ్ల, జూన్ 23(నినాదం న్యూస్): మొక్కలతోనే మానవాళి మనుగడ అని బిజెపి నేత చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి ఆధ్వర్యంలో కెవిఆర్ గ్రౌండ్లో జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అలాగే శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమ్మ పేరు మీద మొక్క నాటాలి అనే పిలుపులో భాగంగా చేవెళ్ల నియోజకవర్గంలో 25 వేల మొక్కలు నాటడమే లక్ష్యమన్నారు. అడవులు తగ్గిపోతున్నాయని చెట్లు నాటే కార్యక్రమం నిరంతరంగా జరగాలని సూచించారు. ప్రతి బూత్ లో భూత అధ్యక్షుడు 50 మొక్కలు నాటాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని విచ్చినం చేసిందన్నారు. దేశాన్ని కులాలుగా మతానికి విభజించి అభివృద్ధిని మరిచిందన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో రెండు రాజ్యాంగాలు ఉండేవని ప్రధానమంత్రి మోడీ వచ్చాక ఆర్టికల్ 317 రద్దుచేసి ఒకే రాజ్యాంగాన్ని అమలు చేశారని గుర్తు చేశారు. ప్రపంచంలోనే దేశ ఆర్థిక వ్యవస్థను మూడో స్థానానికి తీసుకువచ్చారని ప్రతి ఒక్కరికి ఉండడానికి ఇల్లు చేసుకోవడానికి పని ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని పాలించడం చేతకాకపోతే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని నడిపి అధికారం బిజెపి పార్టీకి ప్రజలే ఇస్తారన్నారు. మోడీ పర్యావరణం పై ప్రత్యేక దృష్టి సాధించాలని అందులో భాగంగానే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కలు నాటి కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అమ్మకు ప్రేమతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, కుంచం శ్రీనివాస్ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, అభిషేక్ రెడ్డి, చేగూరి ప్రవీణ్ రెడ్డి, అశోక్, ప్రకాష్, బండారి శేఖర్ రెడ్డి, జై సింహా రెడ్డి, శ్రీకాంత్, కరుణాకర్, వెంకటేష్, బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## సివిల్ జూనియర్ జడ్జిగా విజయకుమార్ ఉపాధ్యాయ్ బాధ్యతలు

• ఘనంగా స్వాగతం పలికిన బార్ అసోసియేషన్ సభ్యులు



చేవెళ్ల, జూన్ 23 (నినాదం న్యూస్): పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జిగా విజయ్ కుమార్ ఉపాధ్యాయ్ పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తిగా విజయ్ కుమార్ ఉపాధ్యాయ్ బాధ్యతలను చేపట్టారు. స్థానిక కోర్టు ఆవరణంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ నర్సింలు, ఆధ్వర్యంలో ఘనంగా స్వాతం పలికారు. అనంతరం పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం పెండింగ్లో ఉన్న కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు,మాట్లాడుతూ గత కొంతకాలంగా జూనియర్ జర్జి లేకపోవడం వలన ఎదురుకున్న సమస్యలు,కేసుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి, ఏజీపీ, లేడీ రీ ప్రెజెంటర్ గీత వనజాక్షి, ట్రెసరర్ రవీందర్ రెడ్డి, లైబ్రేరియన్ మల్లేష్, ఎక్జిక్యూటివ్ మెంబెర్స్ తలారి ప్రకాశం, శివరాజ్ గౌడ్, సీహెచ్ రవీందర్, ప్రదీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉమా చంద్రమౌళీశ్వర ఆలయంలో ప్రత్యేకపూజలు



అల్వాల్, జూన్ 22(నినాదం న్యూస్): అల్వాల్ ఉమా చంద్రమౌళీశ్వర ఆలయంలో శ్రీవారికి కళ్యాణం బిల్వర్చన ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు పెద్ది శ్రీధర్ తదనంతరం అన్న ప్రసాద వితరణ కొనసాగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసా దాలు స్వీకరించారు అన్న ప్రసాదానికి భక్తులు విరాళాలు అందజేయ వచ్చునని భక్తులను కోరారు.

## విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చాలి

• అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, జూన్ 23 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ గాజుల రామారం గ్రామ చౌరస్తాలో రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు అడ్డంగా ఉండి ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతులు, రవాణా వ్యవస్థలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా షాపూర్ నగర్ ఉషోదయ టవర్స్ చౌరస్తా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా లతో పాటు గాజుల రామారం చౌరస్తాలను అభివృద్ధి పరిచామని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన విద్యుత్ అధికారులను రోడ్డుపక్కకు స్తంభాలను మార్చకపోవడంపై అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడిన రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉండి అనేక ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను వెంటనే పక్కకు మార్చాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు ఎం.లక్ష్మణ్, పి.యాదగిరి యాదవ్, పెంటయ్య, శివయ్య, గోవర్ధన్, సురేష్,పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సాయి బాబా, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, వాహిద్, గోవర్ధన్ రెడ్డి, శివా నాయక్, ఆసిఫ్, చంద్ర గౌడ్, ప్రసాద్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ




కాప్రా జూన్ 23 ( నినాదం న్యూస్): వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. సోమవారం కుషాయిగూడ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గుప్త ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. స్వచ్ఛంద సంస్థలు తమ సేవా కార్యక్రమాలతో విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని... వారికి మంచి విద్యను అందిస్తే దేశ ప్రగతిలో వారి భాగస్వామ్యం పెరుగుతుంద న్నారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాసవి మిత్రమండలి కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి రామిణి తిరుమలేష్ గుప్తా, కార్యనిర్వాక కార్యదర్శి గంప కృష్ణ గుప్తా, ప్రధానోపాధ్యాయురాలు రాధిక, కార్యదర్శి మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాకు దారి చూపండి

• రోడ్డును కబ్జా చేసి ప్రహరీ కట్టిన రియల్ ఎస్టేట్ సంస్థ

• చేవెళ్ల ఆర్డీవో చంద్రకళకు వినతిపత్రం అందజేత



చేవెళ్ల, జూన్ 23( నినాదం న్యూస్): మాకు దారి చూపండి మహా ప్రభు అంటూ ఓడిఎఫ్ (ఫ్యాక్టరీ)ఉద్యోగులు చేవెళ్ల డివిజన్ అధికారి చంద్రకళ కు విన్నవించుకున్నారు. తమ ప్లాట్లకు వెళ్లే రోడ్డును ఓ రియల్ ఎస్టేట్ సంస్థ వాళ్లు కబ్జా చేసి కాంపౌండ్ వాల్ కట్టారని ఓడీఫ్ (ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ) ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాట్లకు వెళ్లేందుకు దారి చూపించాలని కోరుతూ సోమవారం చేవెళ్ల ఆర్డీవో చంద్రకళకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉద్యోగులంతా కలిసి 1990 లో శంకర్ పల్లి పరిధి సింగాపురంలోని సర్వే నెం. 51లో శంకర్ పల్లి- ఓడీఎఫ్ రోడ్డుకు రెండో బిట్ అయిన 3 ఎకరాల 8.5 గుంటల భూమిని కె. మాణిక్యమ్మ వద్ద కొనుగోలు చేశామని చెప్పారు. 1992 లో గ్రామ పంచాయతీ అనుమతితో బాలాజీ ఓడీఎఫ్ కాలనీ పేరుతో 58 ప్లాట్లుగా లే-అవుట్ చేశామని, దీనికి 1983లోనే జీపీ అనుమతి పొందిన 52 సర్వే నెంబర్(8.39 ఎకరాలు) నుంచి 30 ఫీట్ల రోడ్డు ఉందని తెలిపారు. దాదాపు 35 ఏండ్లుగా ఎలాంటి సమస్య రాలేదని, గత ప్రభుత్వంలో ఈ రెండు సర్వే నెంబర్లలోని ప్లాట్లకు ఎల్ ఆర్ఎస్ కూడా చేయించుకున్నామని వెల్లడించారు. కానీ, ఇటీవల తమ ప్లాట్ల పక్కన వెంచర్ చేసిన 'సిల్ప లాచగారి గ్రాండూర్' రియల్ ఎస్టేట్ సంస్థ రోడ్డును కబ్జా చేసి ప్రహరీ నిర్మించిందని ఆరోపించారు. ప్రస్తుతం తమలో చాలా మంది రిటైర్డ్ అయ్యారని, ఇల్లు కట్టుకుందామంటే దారి లేకుండా పోయిందని వాపోయారు. పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినా సమస్య తీరలేదని, ప్రభుత్వం చొరవ తీసుకొని న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఆర్డీవో వెంటనే ఫీల్డ్ విజిట్ చేసి సమస్య పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఓడీఎఫ్ కాలనీ ప్రెసిడెంట్ ఎంఈవీ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, సెక్రటరీ అర్జున్, జాయింట్ సెక్రటరీ సురేష్, ట్రెజరర్ ప్రతాప్ రాజు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం : ప్రణవ్





## -లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్):** సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా ఆపదలో ఉన్న పేదలకు లబ్ధి చేకూరుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలు, రెండు పట్టణాలకు సంబంధించిన 198 మంది లబ్ధిదారులకు 75,67,000/- లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని కష్ట కాలంలో మన బంధువులు సైతం ఆదుకోలేని పరిస్థితులలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకొని ఎంతోమంది ప్రాణాలు కాపాడిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ హాస్పిటల్లో సైతం అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చిందని ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రైవేట్ హాస్పిటల్స్ కు దీటుగా ప్రభుత్వ హాస్పిటల్లో వైద్య సేవలు అందిస్తున్నారని ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు కష్ట కాలంలో పార్టీ అండగా ఉంటుందని ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు.. లబ్ధిదారులు... ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందుకున్న లబ్ధిదారులు నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్టాల్లో ఉన్నప్పుడు సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని మాకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాల వారికి సమాన న్యాయం జరుగుతుందని రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి రుణపడి ఉంటామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. హుజురాబాద్ పట్టణం మండల పరిధిలో 49 చెక్కులు, జమ్మికుంట మండల పట్టణ పరిధిలో 35 చెక్కులను వీణవంక మండల పరిధిలో 39 చెక్కులు ఇల్లందకుంట కమలాపూర్ మండలాలలో 75 చెక్కులను ప్రణవ్ అందించారని వీటి విలువ 75 లక్షల 67 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్లపల్లి నాగరాజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య దేశిని కోటి నాయకులు పాతకాల అనిల్ పాతకాల ప్రవీణ్ మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు హుజురాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్



**జమ్మికుంట, జూన్ 23 (నినాదం న్యూస్):** జమ్మికుంట బిజెపిపట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆద్వర్యంలో మోత్కులగూడెం కృష్ణ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీలో ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండవు అని నినదించిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలో అన్ని బూత్ లలో జాతీయ పార్టీ ఆదేశాల మేరకు నివాళులు అర్పించి, చెట్ల మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ కాశ్మీర్ కి ప్రత్యేక స్వయంప్రతిపత్తి ఆర్టికల్ 370 కల్పించిన డిల్లీ ఒప్పందాన్ని వ్యతిరేకించి, ఆనాటి కాంగ్రెస్ పార్టీ నుండి బయటకి వచ్చిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారు 21 అక్టోబర్ 1951లో జన్ సంఘ్ పార్టీ స్థాపించి పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు అని అన్నారు. జన్ సంఘ్ పార్టీ 1952 ఎన్నికల్లో మూడు ఎంపీ సీట్లు, 33 ఎమ్మెల్యే సీట్లు గెలుచుకుందని, ఆనాడు నెహ్రూ ప్రభుత్వాన్ని కాశ్మీర్ కి ఆర్టికల్ 370 ప్రకారం స్వయంప్రతిపత్తి కల్పించాలని కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా అడిగిన వెంటనే నెహ్రూ ప్రధాని హొదాలో కాశ్మీర్ కి ప్రత్యేక స్వయంప్రతిపత్తి హొదా కల్పించడాన్ని వ్యతిరేకించి, ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు ఉండరని నినాదంతో కాశ్మీర్ పర్యటన వెళ్ళిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ ని కాశ్మీర్ రాష్ట్రంలోని షేక్ అబ్దుల్లా ప్రభుత్వం 13 మే 1953 లో అరెస్టు చేసి జైలుకు పంపిందని, నెల రోజుల వ్యవధిలోనే జూన్ 23 1953 లో జైలులో మరణించారు,జైలులో శ్యాం ప్రసాద్ ముఖర్జీ మరణం సహజమైనది కాదని మెడికల్ మర్డర్ గా డాక్టర్ నిర్ధారించారు, అతని మరణ వార్త విన్న యావత్ భారత దేశ ప్రజలు నిర్ఘాంతపోయారని, దేశ ప్రజలు సంతాపం తెలిపారని, దేశంలో కాశ్మీర్ విలీనం కోసం ప్రాణాలను బలిదానం చేశారని గుర్తుచేశారు, దీనిని స్ఫూర్తిగా తీసుకుని మోడీ ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేసి శ్యాం ప్రసాద్ ముఖర్జీ కి ఘనమైన నివాళులు అర్పించారని అన్నారు, ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, దండు కొమురయ్య, ఆవాల రాజిరెడ్డి, కంకణాల రామారెడ్డి, రావుల మహిపాల్, కొండాపర్తి ప్రవీణ్, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, కురిమిల్ల అశోక్, రాజు, తాటికంటి మల్లేష్, కేస స్వరూప, గంగాభవాని వార్డు ప్రజలు పాల్గొన్నారు..

# అభివృద్ధి పేరుతో అక్రమ వాసుల్లే నీ లక్ష్యమా

- నియోజకవర్గ అభివృద్ధికి రూ. 1000 కోట్లు తెస్తానన్నావు
- ఎమ్మెల్యే కౌశిక్ పై కాంగ్రెస్ యువనేత ప్రశాంత్ పటేల్ ఫైర్



**జమ్మికుంట, జూన్ 23 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన స్వగ్రామమైన వీణవంక మండలంలో చేసిన అభివృద్ధి ఎక్కడ? అని కాంగ్రెస్ యువ నాయకుడు ప్రశాంత్ పటేల్ మద్దుల ప్రశ్నించారు. కనీసం ఆయన సొంతూరుని కౌశిక్ అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా సుమారు రెండేళ్లు ఉన్న, ఎమ్మెల్యేగా ఏడాది దాటుతున్నా నియోజకవర్గ అభివృద్ధిపై కనీస పట్టింపు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి ప్రణవ్ ను విమర్శించడానికి బీఆర్ఎస్ నాయకులకు నైతిక అర్హత లేదని స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డి రూ.1000 కోట్లు అని చెప్పి.. కనీసంగా నియోజకవర్గంలో పట్టించుకోకుండా.. విదేశీ పర్యటనలు చేస్తూ.. కాలాన్ని వెల్లదీస్తున్నారని విమర్శించారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే జననేత ప్రణవ్ బాబు అని వెల్లడించారు. ఎమ్మెల్సీగా ఉండి హుజురాబాద్ నియోజకవర్గానికి పైసా పనిచేయని నాయకుడు కౌశిక్ రెడ్డి అని విమర్శించారు. తన సొంత మండలం అయిన వీణవంకలో డబుల్" బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అందించాలనే సోయి లేని నేత ఎమ్మెల్యే అని ప్రశాంత్ విమర్శించారు. "డబుల్" ఇండ్లు శిథిలావస్థకు చేరుకుంటున్న .. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి కనీస పట్టింపు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి ప్రణవ్.. ప్రజా క్షేత్రంలో చేస్తున్న పనుల గురించి జనం అందరికీ తెలుసని వెల్లడించారు. ప్రణవ్ బాబు తాత ల కాలం నుంచి ప్రజాక్షేత్రంలో నే ఉండి ప్రజా సేవ చేస్తున్నారని స్పష్టం చేశారు. ప్రస్తుత హుజురాబాద్ ఎమ్మెల్యేకు రాజీనామా చేసి మరోసారి గెలిచే దమ్ముందా? అని సవాల్ విసిరారు. ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం చేసిన పనులు ఏమిటో కౌశిక్ రెడ్డి చెప్పాలని అడిగారు. స్థానిక ఎమ్మెల్యే పనితీరుపై ప్రజాక్షేత్రంలో చర్చకు కాంగ్రెస్ నాయకులు అయిన తాము సిద్ధమని స్పష్టం చేశారు. ప్రణవ్ కనీసం గా వార్డు మెంబర్ గా గెలవలేదని గులాబీ పార్టీ నాయకులు విమర్శిస్తున్నారని, కానీ, ఆయన తాతల కాలం నుంచి రాజకీయం ఆ కుటుంబం నుంచి కొనసాగుతున్నదని, ఆ సంగతి గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. మరోసారి తమ జననేత ప్రణవ్ జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# ఆంటీ డ్రగ్ పై విద్యార్థులకు అవగాహన



**మల్యాల, జూన్ 23 (నినాదం న్యూస్):** ఆంటీ డ్రగ్ పై మల్యాల ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు సోమవారం మల్యాల సిఐ నీలం రవి అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ బారినపడి తమ బంగారు భవిష్యత్తు పాడు చేసుకోవద్దని డ్రగ్స్ వాడడం వల్ల జరిగే నష్టల గురించి వివరించారు. ఎస్సై ఏ నరేష్ ,కళాశాల ప్రిన్సిపల్ శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళతో పేదోడి సొంతింటి కల సాకారం




**వెల్గటూర్, జూన్ 23(నినాదం న్యూస్):** పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల మంజూరితో సాకారమైందని మండల అధికారులు, నాయకులు పేర్కొన్నారు.మండల కేంద్రం వెల్గటూర్ లో ఇందిరమ్మ ఇళ్ల కు ఎంపికైన 21 మంది లబ్ధి దారులకు మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల ప్రోసిడింగ్స్ ని రాష్ట్ర సంక్షేమం శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు అధికారులు,కాంగ్రెస్ నాయకు లతో కలిసి అందజేశారు.పేదోడి చిరకాల వాంఛ సొంత ఇల్లు అని,కాంగ్రెస్ ప్రభుత్వ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని,లక్ష్మణ్ కుమార్ పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తారని,అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటి పత్రి శైలేందర్ రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, డైరెక్టర్ జూపాక ప్రవీణ్, జిల్లా జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్ రావు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుదారి రమేష్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్



**జమ్మికుంట, జూన్ 23 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండలం లోని అన్ని బూత్ ల లో మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా చిత్ర పటానికి నివాళులర్పించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ గొప్ప దేశభక్తి, దూర దృష్టిగల నాయకుడు, విద్యవేత్త జాతీయ వాది. శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు.ఏక్ దేశ్ మే దో విధాన్ దో ప్రధాన్ దో నిసాన్ నహి చలేగా నహి చలేగా అంటూ జమ్ము కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దు చేయడం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని తెలిపారు. వారు తన జీవితాన్ని సిద్ధాంతానికి కట్టుబడి అంకితం ఇచ్చారు. బాష,కులం మతం ఏదైనా సరే భారతీయులందరూ ఉమ్మడి సంస్కృతికి వారసులన్నారు. వారి ఆలోచనలో ముందుకు తీసుకెళ్లే మోడీ ప్రభుత్వం 370 ఆర్టికల్ రద్దు నూతన విద్యా విధానం అమలు చేసిందన్నారు. దేశంలో సామాజిక న్యాయం అవసరమని శ్యామ ప్రసాద్ ముఖర్జీ కోరుకునే వారని వారి ఆలోచనకు అనుగుణంగా సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ సబ్ కా విశ్వాస్ అనే న మంత్రాన్ని అనుసరిస్తుందన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు అందరూ నడుచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్, అబ్బిడి తిరుపతి రెడ్డి,ఇంగ్లే రమేష్, చల్లూరి కుమార్,అబ్బిడి చంద్రారెడ్డి,అబ్బిడి సురేందర్ రెడ్డి,బైరెడ్డి రాజిరెడ్డి, కొడారి అయ్యప్ప, రామ్ శివ, మల్లేష్, మేకల మురళి, తిప్పరబోయిన సమ్మయ్య,కోడం భరత్, ఓదెలు తదిత రులు కార్యకర్తలు పాలుగోన్నారు.

## జన హృదయ నేతకు
# ఘనంగా జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జూన్ 23 (నినాదం న్యూస్) :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ నేతలు ఆయన అభిమానులు కార్యక ర్తలు వివిధ రకాలుగా శుభాకాంక్షలు తెలిపారు. సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య నాయకులు పాతకాల అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి కష్టపడి నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తగా గుర్తింపు తెచ్చుకున్న సతీష్ రెడ్డి అనతి కాలంలోనే జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులు కావడం సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించడం సతీష్ రెడ్డి అదృష్టమని కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకు సరైన సమయంలో గుర్తింపు లభిస్తుంది అనడానికి సతీష్ రెడ్డి నిదర్శనమని వారు కొనియాడారు. అనంతరం సతీష్ రెడ్డి మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా వివిధ మాధ్యమాల ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపిన ఆత్మీయులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్



**జమ్మికుంట, జూన్ 23 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి లో మాజీ జెడ్పిటిసి ఆరుకాల వీరేశ లింగం సోదరి గజలే రాజేశ్వరి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి. పొన్నగంటి మల్లయ్య పుల్లూరి సదానందం ఎర్రం సతీష్ రెడ్డి. సాయిని రవి. దేశిని సదానందం. శ్రీపతి నరేష్. మేడిపల్లి రవి. నాగరాజు. ప్రణవ్. సదానందం. శీను. సజ్జు. ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ
# ప్రతి ఒక్కరి బాధ్యత



**జమ్మికుంట, జూన్ 23 (నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బిజెపి సీనియర్ నాయకులు జమ్మికుంట పట్టణ మాజీ బిజెపి అధ్యక్షులు జీడి మల్లేష్ అన్నారు. సోమవారం డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాని దివస్ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని పలు బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, అనంతరం కార్యకర్తలతో కలిసి మల్లేష్ చెట్లు నాటడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ దేశంలో ఒకే చట్టం, ఒకే జెండా ఉండాలని, ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు నేరుగా అందాలని, తద్వారా పేదరికం లేనటువంటి భారతదేశాన్ని నిర్మించాలని, శ్యామ ప్రసాద్ ముఖర్జీ అనేక ఉద్యమాలు చేశాడని, అతని ఆశయాలకు కనుగుణంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, 370 ఆర్టికల్ రద్దు లాంటి సాహొసపేత నిర్ణయాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్నదని మల్లేష్ గుర్తు చేశారు. శ్యామప్రసాద్ ముఖర్జీ బలిధానమైన జూన్ 23 నుండి అతని జయంతి అయిన జులై 6వ తేదీ వరకు బిజెపి కార్యకర్తలు వారి బూత్ లల్లో చెట్లను నాటాలని మల్లేష్ పిలుపునిచ్చారు. చెట్లను నాటడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించవచ్చని, రాబోయే తరాలకు పొల్యూషన్ లేనటువంటి వాతావరణం నిర్మాణానికి చెట్లు ఎంతో ఉపయోగపడుతాయని, ప్రజలకు ఉపయోగపడే ఫలాలను అందిస్తాయని మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, మోడె%శీ% రాజు, ఠాగూర్ రాకేష్, బూరుగుపల్లి రామ్, శనిగరపు రవి, పుల్లూరి ప్రశాంత్, కవంపల్లి రాజేందర్, వీణవంక శివ,తదితరు పాల్గొన్నారు

# జింక్ కార్నర్‌లను ఏర్పాటు చేయాలి

## -కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, జూన్ 23(నినాదం న్యూస్):** ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో డయేరియా వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, పాఠశా లలు, ఆరోగ్య కేంద్రాల్లో జింక్ కార్నర్ లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమానంతరం స్టాప్ డయేరియా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ, జులై 31వ తేదీ వరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా క్యాంపియన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలలో అస్వస్థతను తగ్గించడానికి, డయేరియా నిర్మూలనకు, శిశు మరణాలు సంభవించకుండా చేసేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ఐదు సంవత్సరాలలో పిల్లలందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అందజేస్తారని, ఆరోగ్య సిబ్బంది సూచించిన విధంగా వాడాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పాఠశాలలో జింక్ కార్నర్ లను ఏర్పాటు చేసి తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఎంఈఓ లు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని, గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. శుభ్రమైన తాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రత వంటి విషయాలను గురించి ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ఆరోగ్య సిబ్బంది పై ఉందని అన్నారు.అనంతరం ఈనెల 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు.సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 263 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీల సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు బదిలీ చేశారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి దరఖా స్తులను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిటిడిఓ పవన్ కుమార్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్య
# వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలు




**కరీంనగర్, జూన్ 23 (నినాదం న్యూస్):** స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎ.నిర్మల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంరక్షణ అధికారిని పర్వీన్ హాజరై డ్రగ్స్ పై. విదార్థులకు దిశానిర్దేశం చేశారు. అలాగే నశముక్త్ భారత్ అభియాన్ కమ్యూనిటీ అధికారిని మాలతి మాట్లాడుతూ, విద్యార్థులు డ్రగ్స్ పై అవగాహన కలిగి ఉండాలని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు.ఈ సందర్భంగా కళాశాల సీనియర్ అధ్యాపకులు కనకయ్య అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవ ప్రతిజ్ఞను విదార్థుల చేత చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ యు ఐ. ప్రోగ్రాం అదికారి డా. జి. వేంకటరాజిరెడ్డి, ఎజియంసి- హేమలత, ధన్ రాజ్, నిత్య, కృష్ణవేణి, శ్రీనివాస్, మమత, మాధవీలత, అక్షయ, రుచిత,పద్మజరాణి, జ్ఞానిక విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల
# విద్యార్థులకు నోట్ బుక్కుల వితరణ



**జమ్మికుంట, జూన్ 23 (నినాదం న్యూస్):** హుజురాబాద్ మండలం శాలపల్లి ఇందిరానగర్ కు చెందిన చిన్నక్క మల్లారెడ్డి తన తండ్రి చిన్నక్క పాపిరెడ్డి జ్ఞాపకార్థం శాలపల్లి ఇంద్ర నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు నోటుబుక్స్ అందజేసి ఉదారత చాటుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి 6 నోట్ బుక్స్ మరియు ప్రతి విద్యార్థికి స్టూడెంట్ డైరీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను బాగా చదివి క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలపల్లి పద్మశాలి సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు వీ రమేష్, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీ శారద పాఠశాల తరుపున మల్లారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్న బండి సంజయ్

## -బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు



**కరీంనగర్, జూన్ 23(నినాదం న్యూస్):** కాళేశ్వరం అంత వేస్ట్ అని బండి సంజయ్ మాట్లాడం ఆయన ఆవివేకానికి నిదర్శనం అని జివి రామకృష్ణ రావు అన్నారు. సోమవారం రోజున హొటల్ నక్షత్ర లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, సంజయ్ చంద్రబాబు కు సెరేండర్ అయ్యిండు కాళేశ్వరం అంటే ఒక ప్రాజెక్ట్ కాదు బారాజులు, పవర్ ప్రాజెక్టులు, పరిశ్రమల కు నీళ్లు ఇస్తుందిఅన్నారు. ఎంత సేపు కాళేశ్వరం గురించి మాట్లాడం తప్పు ఏమి లేదు మీకు ప్రాజెక్టు సబ్జెక్టు తెలువదు తెలుసుకొని మాట్లాడాలి ఎన్నో ఛానెల్ స్ లో ప్రాజెక్టు ఎంతో ప్రయోజనం అని చెప్పింది. రైతులు చేయబట్టే బతుకుతున్నారు పిటిషన్ వేయంగానే కేసిఆర్ అరెస్ట్ చేస్తారా నేను కూడా కాళేశ్వరం ప్రాజెక్టు గురించి బాగుంది అని రిపోర్ట్ ఇచ్చిన ఫోన్ ట్యాపింగ్ సిబిఐ ఎంక్వయిరీ ఎందుకు చేస్తారు. మీ బిజెపి పార్టీ వాళ్ళ కర్ణాటక ఏద్యురప్ప, ఏమంత్ బిస్వాల్, నారాయణ మహారాష్ట్ర వీళ్ళను మొదలు సిబిఐ ఎంక్వయిరీ చెసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాలనుండి 560 సైనుకులు చనిపోయారు ఒక్కలా ఇంటికి పోయి మందాలించారా కేంద్ర మంత్రిగా బాంగ్లాదేశ్ లో ఎన్నో అల్లరు జరుగుతున్నవి మీరు ఎందుకు పోలేదు, ఎంతో మంది నాయకులను తొక్కివేసినం సెకండ్ క్యాడరే లేకుండ చేసుకొన్నావని మండిపడ్డారు. ఈ విలేకరుల సమావేశం లో నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, శతరాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నీళ్లు రోజూ తాగితే...

# షుగర్ కంట్రోల్...



బార్లీ వాటర్.. ఎక్కువగా వేసవికాలంలో ఇవి తీసుకుంటూ ఉంటారు. శరీరంలోని వేడిని తగ్గించి, తక్షణ శక్తిని అందించే గుణాలు దీనిలో పుష్కలంగా ఉంటాయి. బార్లీ గింజల్లో పోషకాలూ అధికంగా ఉంటాయి. బార్లీలో క్యాల్షియం, ఐరన్, మాంగనీసు, మెగ్నీషియం, జింక్, రాగి.. వంటి ఖనిజ లవణాలతో పాటు విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లను మెండుగా ఉంటాయి. బార్లీ వాటర్ తరచూ తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ముఖ్యంగా, షుగర్ పేషెంట్స్‌కు బార్లీ వాటర్ ఔషధంలా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు. డయాబెటిస్ పేషెంట్స్, బార్లీ వాటర్ ఎందుకు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.?

**బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ చేస్తుంది...** బార్లీ వాటర్ తరచూ తీసు కుంటే.. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. బార్లీలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది గ్లూకోజ్ స్థాయిలలో సడన్ స్పైక్లు, పడిపోవడాన్ని నివారిస్తుంది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, వైట్ రైస్ తీసుకునేవారి కంటే.. బార్లీ ఆహారంగా తీసుకున్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా ఉన్నాయి. అందుకే, షుగర్ పేషెంట్స్ రోజూ బార్లీ వాటర్ తీసుకో వాలని నిపుణులు సూచిస్తున్నారు.?





**ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది...** షుగర్ పేషెంట్స్ ఎదుర్కొనే మరో సమస్య ఇన్సులిన్ నిరోధకత. మన శరీర కణాలు ఇన్సులిన్‌కు తక్కువగా రియాక్ట్ అయినప్పుడు, ఈ పరిస్థితి ఎదురవుతుంది. బార్లీలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగు పరుస్తుంది. అంతేకాదు, బార్లీలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి.

**జీర్ణక్రియకు మేలు చేస్తుంది...** బార్లీ నీళ్లు జీర్ణవ్యవస్థకూ మేలు చేస్తాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటే.. మన శరీరం ఆహారంలోని పోషకాలను సమర్థవంతంగా గ్రహి స్తుంది, షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. రోజ్మేరీ కె. న్యూమాన్, సి. వాల్టర్ న్యూమాన్ రచించిన 'బార్లీ ఫర్ ఫుడ్ అండ్ హెల్త్: సైన్స్, టెక్నాలజీ, అండ్ ప్రొడక్ట్స్' అనే పుస్తకం ప్రకారం, " బార్లీ వాటర్ కడుపు సంబంధిత సమస్యలు, గ్యాస్ట్రోఎంటెరిటిస్‌ను నివారిస్తుంది.

**కొలెస్ట్రాల్ కరిగిస్తుంది...** షుగర్ పేషెంట్స్ కొలెస్ట్రాల్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువైతే.. గుండె సమస్యల ముప్పు ఎక్కువవుతుంది. బార్లీ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం.. బార్లీని ఆహారంగా తీసుకున్నవారిలో చెడు కొలెస్ట్రాల్ లెవల్ తగ్గింది.

**బార్లీ వాటర్ ఇలా తయారు చేసుకోండి...** బార్లీని లేత బంగారు రంగు వచ్చే వరకు వేయించుకొని, పొడర్ చేసుకోవాలి. మూడు కప్పుల నీటిని పొయ్యి మీద పెట్టి మరి గించాలి. రెండు చెంచాల బార్లీ పొడిని పావు కప్పు నీటిలో ముం దుగా కలిపి ఉంచుకోవాలి. మరిగిన నీటిలో ఈ మిశ్రమాన్ని కల పాలి. పది నిమిషాలు ఉడికించి చల్లార్చి వడకట్టుకోవాలి. ఈ నీటికి పావు గ్లాసు పల్చని మజ్జిగ, చిటికెడు ఉప్పు కలిపి తాగండి.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# అవని

## అధిక రక్తపోటు ముప్పు..!



ఆధునిక జీవనశైలి కారణంగా పెద్దసంఖ్యలో ప్రజలు రక్తపోటు బారినపడుతున్నారు. హైబీపీ నియంత్రణలో లేకుంటే అది ఇతర అనారోగ్యాలకూ దారితీస్తుంది. బీపీ అదుపులో లేకుంటే హృద్రోగ ముప్పు వెంటాడుతుంది. బీపీని ఎప్పటికప్పుడు నియంత్రించుకోవడం అవసరమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే మనకు తెలియకుండానే మన అలవాట్లు బీపీని పెంచుతు టాయి. శారీరక వ్యాయామం చేయనివారు, చురుకైన జీవనశైలి అనుసరించని వారిలో అధిక రక్తపోటుతో ఇబ్బందులు ఎదురవుతుంటాయి. శారీరక వ్యాయామం లోపిస్తే అధిక బరువు పెరగడం, ఊబకాయం ఫలితంగా హైబీపీ వేధిస్తుంది. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. రోజుకు అరగంట సమయం వ్యాయామానికి వెచ్చిస్తే ఆరోగ్యంగా ఉండటమే కాకుండా బరువు పెరగకుండా చూసుకోవచ్చు. వాకింగ్ లేదా ఇంట్లోనే తేలికపాటి వ్యాయామాలతో చురుకుగా ఉండవచ్చు. ఇక స్మోకింగ్, పొగాకు నమలడం, మద్యపానం బీపీని పెంచడమే కాకుండా క్యాన్సర్ ముప్పును ముందుకుతెస్తుంది. ఇక ఒత్తిడి బీపీని పెంచి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఎంతటి మనిషినైనా చిత్తు చేసే ఒత్తిడిని నివారించేందుకు స్ట్రెస్ మేనేజ్‌మెంట్ టెక్నిక్స్ అనుసరించాలి. వీటితో పాటు కెఫీన్‌ను అధికంగా తీసుకోవడం, ఉప్పును మోతాదు మించి వాడటం హైబీపీకి కారణమవుతుంది.

## రాగి బూరెలు....

కావలసిన పదార్థాలు: రాగిపిండి: ఒక కప్పు, వనస్పతి: పావు కప్పు, నూనె: డీప్ ఫ్రై చేసుకోవడానికి, నువ్వులు: అర కప్పు, కొబ్బరిపొడి: ఒక కప్పు, బెల్లం: ఒక కప్పు.

తయారీ విధానం: ముందుగా నువ్వులను దోరగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద మందపాటి గిన్నె పెట్టి బెల్లం వేసి కొంచెం నీళ్లు పోసి కరిగించాలి. బెల్లం కరిగాక కొబ్బరిపొడి, దాల్చా వేసి ఉడికించి నువ్వులు, రాగిపిండి కూడా వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు పిండిని కొంచెం కొంచెం తీసుకుని బూరెల్లా ఒత్తుకుని నూనెలో వేయించుకుంటే సరి. టేస్టీ టేస్టీ రాగి బూరెలు రెడీ.



## టమాటా కెచప్‌తో వెంటాడే సైడ్ ఎఫెక్ట్స్ ఇవే..!

మనలో చాలా మందికి స్నాక్స్ తీసుకునే సమయంలో టమాట కెచప్ పక్కన ఉండాల్సిందే. డిష్ ఏదైనా టమాట కెచప్‌తో తీసుకోవడం చూస్తుంటాం. టమాట కెచప్ రుచితో పాటు వంటకాల టేస్ట్‌ను కూడా పెంచుతుంది. అయితే బయట స్టోర్స్‌లో టమాట కెచప్‌ను కొనుగోలు చేసి వాడటం మంచిది కాదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. స్టోర్‌లో తీసుకున్న టమాటా కెచప్ వాడకంతో సైడ్ ఎఫెక్ట్ పొంచిఉంటాయని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ రిచా గంగాని సోషల్ మీడియా పోస్ట్‌లో వెల్లడించారు. రిటైల్ స్టోర్స్‌లో దొరికే టమాట కెచప్‌లో రుచిని, రంగును జోడించేందుకు పలు కెమికల్స్, యాడిటివ్స్‌ను జోడిస్తారని రిచా గంగాని చెప్పుకొచ్చారు. ఇవి వివిధ రకాలుగా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. వీటిలో అధికంగా షుగర్, సాల్ట్, ఫ్రక్టోజ్, ప్రిజర్వేటివ్స్, కార్న్ సిరప్ కలిసిఉండటంతో శరీరంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని ఆమె వివరించారు. టమాటా కెచప్‌లో కేవలం 20 శాతం మాత్రమే నిజమైన టమాటాలను వాడతారు. మిగిలినదంతా షుగర్, ప్రిజర్వేటివ్స్ కావడంతో వీటిని అధిక మొత్తంలో తీసుకుంటే అజీర్తి, యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట, విరాలం వంటి సైడ్ఎఫెక్ట్స్ పొంచిఉంటాయి. వాణిజ్యపరంగా రూపొందించే టమాట కెచప్స్‌లో అధిక మోతాదులో షుగర్, సాల్ట్, కార్న్ సిరప్ వాడటంతో బరువు పెరిగే అవకాశం ఉంది. టమాట కెచప్స్‌ను తరచూ తీసుకుంటే మధుమేహ ముప్పు తప్పదని న్యూట్రిషనిస్ట్ రిచా గంగాని హెచ్చరించారు. టమాటాలు, డేట్స్‌తో ఇంట్లోనే టమాట కెచప్‌ను తయారుచేసుకుంటే అనారోగ్యాల బారినుంచి తప్పించుకోవచ్చని ఆమె చెబుతున్నారు.



# మార్కెట్

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు

### నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. అగ్రరాజ్యం అమెరికా ఇరాన్‌లోని మూడు అణుకేంద్రాలపై మిస్సైళ్లతో విరుచుకుపడింది. అమెరికా దాడుల ప్రభావం మార్కెట్లపై పడింది. మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఫలితంగా మార్కెట్లు పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,704.07 పాయింట్ల వద్ద సెన్సెక్స్ నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 82,169.67 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,476.76 పాయింట్లకు పడిపోయింది. చివరకు 511.38 పాయింట్ల నష్టంతో 81,896.79 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 140.50 పాయింట్లు తగ్గి 24,971.90 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,794 షేర్లు లాభపడగా.. మరో 2,113 షేర్లు పతనమయ్యాయి. ట్రెంట్, భారత్ ఎలక్ట్రానిక్స్, హిందాల్కో ఇండస్ట్రీస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఫైనాన్స్ నిఫ్టీలో ప్రధానంగా లాభాలను ఆర్జించాయి. ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టీ, హీరో మోటోకార్ప్, ఎం అండ్ ఎం, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఆటో, బ్యాంక్, టెలికాం 0.3 నుంచి 1.5 శాతం పతనమయ్యాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్, మీడియా, మెటల్, క్యాపిటల్ గూడ్స్ 0.3-4 శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.2 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగాయి.

## హర్మూజ్ జలసంధి

ప్రపంచ ఆయిల్ మార్కెట్లపై ప్రభావం తప్పదు..!

# మూసివేత..!



*అమెరికా దాడికి నిరసనగా హర్మూజ్ జలసంధిని మూసివేసేందుకు ఇరాన్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది. అయితే, తుది నిర్ణయానికి అత్యున్నత భద్రతా సంస్థ ఆమోదం అవసరం. పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రంతో కలిపే ఈ ఇరుకైన మార్గం ద్వారా ప్రపంచంలో పెద్ద చమురు వ్యాపారం జరుగుతుంది. అలాంటి దీన్ని మూసివేస్తే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరుగనున్నాయి.*

ఈ మార్గాన్ని ఇరాన్ మూసివేయకుండా ఆపాలని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో చైనాను కోరారు. అయితే, భారత్‌లో కొన్ని వారాల పాటు ఇంధన అవసరాలు తీర్చేందుకు తగినంత చమురు అందుబాటులో ఉన్నది. భారత్ అనేక మార్గాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటుందని పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు కాగా.. గ్యాస్ దిగుమతిలో నాలుగో స్థానంలో ఉన్నది. ప్రభుత్వం రెండు వారాలుగా పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని.. ప్రధాని మోదీ నాయకత్వంలో గత కొన్ని సంవత్సరాలుగా సరఫరాను వైవిధ్యంలో తీసుకువచ్చామని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేర్కొన్నారు. ఇప్పుడు హర్మూజ్ జలసంధి నుంచి ఎక్కువగా తీసుకురావడంలేదని పేర్కొన్నారు. భారత్ మొత్తం రోజుకు 5.5లక్షల బ్యారెల్స్ చమురు దిగుమతి లో దాదాపు 20 లక్షల బ్యారెల్స్ మాత్రమే ఈ జలసంధి ద్వారా వస్తున్నది. అయితే, గతకొన్ని సంవత్సరాలుగా రష్యా, అమెరికా, బ్రెజిల్ తదితర దేశాల నుంచి చమురు సరఫరాను పెంచింది. రష్యా నుంచి వచ్చే చమురు హర్మూజ్ ద్వారా రాదు.. రష్యా నుంచి వచ్చే చమురు హర్మూజ్ మార్గం ద్వారా రాదు. ఇది సూయజ్ కాలువ.. కేప్ ఆఫ్ గుడ్ హోప్.. పసిఫిక్ మహా సముద్రం ద్వారా వస్తుంది. యూఎస్, పశ్చిమ ఆఫ్రికా, లాటిన్ అమెరికా నుంచి సరఫరా ఖరీదైనప్పటికీ ఆచరణీయమైన ఎంపికగా మారాయని.. ఇంధన సరఫరా స్థిరత్వాన్ని నిర్ధారించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి తెలిపారు. భారతదేశ ఇంధన భద్రత.. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలోని జాతీయ భద్రతా అధ్యయనాల ప్రత్యేక కేంద్రంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్ కుమార్ బెహెరా మాట్లాడుతూ.. ఈ ఇరుకైన మార్గాన్ని మూసివేయడం ప్రపంచవ్యాప్తంగా ఇంధన మార్కెట్లపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని, భారతదేశ ఇంధన భద్రతను కూడా ప్రభావితం చేస్తుందని అన్నారు. భౌగోళిక రాజకీయ సంక్షోభానికి దారితీసే ఈ ముఖ్యమైన షిప్పింగ్ మార్గంలో ఏదైనా అంతరాయం ఇరాక్, కొంతవరకు సౌదీ అరేబియా, భారతదేశం ముడి చమురు దిగుమతులను ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. చమురు ధరలు పెరుగుతుందనే భయం ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తత కారణంగా చమురు ధరలు ఇప్పటికే పెరిగే అవకాశం ఉందని శర్మ అన్నారు. ఇలాంటి పరిస్థితిలో ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంటే.. ధరలు బ్యారెల్‌కు 80-90 నుంచి వంద బ్యారెల్‌కు వంద డాలర్లకు చేరుకోవచ్చని అంచనా. ప్రాంతీయ దేశాల కరెన్సీ అస్థిరత.. పెట్టుబడిదారులు ఇతర స్థిరమైన మార్కెట్ల వైపు మొగ్గు చూపవచ్చని.. ఆర్థిక వృద్ధిపై ప్రభావం చూపుతుందని కూడా ఆయన అన్నారు. ఇరాన్ చాలా నష్టపోతుంది: రూబిన్ హర్మూజ్ మార్గాన్ని మూసివేస్తే ఇరాన్ చాలా నష్టపోతుందని యూఎస్ డిఫెన్స్ హెడ్‌క్వార్టర్స్ పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ అన్నారు. ఆసియాకు వెళ్లే చమురులో 44 శాతం ఈ మార్గం గుండానే వెళుతుందని ఆయన అన్నారు. ఇందులో ఎక్కువ భాగం చైనాకే వెళుతుందని ఆయన అన్నారు. ఇరాన్ హర్మూజ్ మార్గాన్ని మూసివేయడానికి ప్రయత్నిస్తే.. అమెరికా ప్రతిస్పందన ఇష్టుందని అమెరికన్ ఉగ్రవాద ఆర్థిక విశ్లేషకుడు జోనాథన్ స్కాంజర్ అన్నారు. బ్రిటన్, ఫ్రాన్స్ నుంచి మద్దతు ఇస్తాయని.. ఇరాన్ చర్య ఆత్మహత్యా సదృశ్యమేనని పేర్కొంటున్నారు. పశ్చిమాసియాతో భారతదేశ వాణిజ్యంపై ప్రభావం.. యుద్ధం తీవ్రతరం కావడం ఇరాక్, జోర్డాన్, లెబనాన్, సిరియా, యెమెన్ వంటి పశ్చిమాసియా దేశాలతో భారతదేశ వాణిజ్యంపై భారీ ప్రభావాన్ని చూపుతుంది. భారతదేశం వారికి 8.6 బిలియన్ డాలర్ల ఎగుమతి చేస్తుంది. 33.1 బిలియన్ల డాలర్లు దిగుమతి చేస్తుంది. హర్మూజ్ మార్గాన్ని మూసివేయడం వల్ల సరుకు రవాణా కూడా పెరుగుతుంది. ముడి చమురును మోసుకెళ్లే ప్రతి నాల్గవ నౌక ఇక్కడి నుంచే వస్తుంది. ప్రపంచంలోని రోజువారీ చమురు సరఫరాలో 30శాతం ఇక్కడి నుంచే వస్తుంది.

# స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు...

దేశంలో ఇటీవల లక్ష రూపాయలకు చేరుకున్న 10 గ్రాముల పసిడి ధరలు (%ప్రతీకీ% శీకీవం శీఱ యబతవ 23తీం% 2025) ఇంకా అలాగే కొనసాగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో వీటి ధరలు భారీగా పుంజుకున్నాయి. కానీ నేడు (జూన్ 23, 2025న) గత ధరలతో పోలిస్తే స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. ఇటీవల భారీగా పెరిగిన తర్వాత గోల్డ్ రేట్లు కొంత వరకు తగ్గడం ఒత్తిడిలో ఉన్న వినియోగదారులకు కొంత ఊరట కలిగించే విషయమని చెప్పవచ్చు. డాలర్?తో పోల్చుకుంటే రూపాయి విలువ పెరగడం, మార్కెట్లో స్థిరత్వం వంటి పలు అంశాల కారణంగా దేశీయ మార్కెట్లో పసిడి ధరలు తగ్గే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో జూన్ 23, 2025న గుడ్?రిటర్న్స్ వెబ్?సైట్ ప్రకారం ఉదయం 6.30 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.100,740గా ఉంది. ఈ రేటు నిన్నటితో పోల్చుకుంటే రూ. 10 తగ్గింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 92,340కి చేరింది. ఇదే సమయంలో ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.100,890కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 92,490గా ఉంది.

**వెండి రేట్లు ఇలా..** మరోవైపు వెండి ధరలు కూడా తగ్గిపోయాయి. ఢిల్లీలో కేజీ వెండి ధర రూ. 100 తగ్గి రూ.1,09,900 స్థాయికి చేరుకుంది. ఇక చెన్నై, హైదరాబాద్?లో రూ. 1,19,900గా ఉంది. మరోవైపు పూణేలో రూ.109,900లో ఉండగా, బెంగళూరు, వడోదర, కేరళ, ఢిల్లీలో కూడా రూ.109,900 స్థాయిలో ఉంది. స్టాక్ మార్కెట్లు ప్రారంభమైన తర్వాత బంగారం, వెండి రేట్లలో మార్పులు జరిగే అవకాశం ఉంది. కాబట్టి వీటిని కొనుగోలు చేసే ముందు వీటి ధరలను తప్పక తెలుసుకోవాలి.

## కొలువుల మార్కెట్‌పైనా ఉద్రిక్తతల ప్రభావం

ముంబై: భౌగోళిక ఉద్రిక్తల ప్రభావం మన దేశంలోని కొలువుల మార్కెట్‌పైనా కనిపిస్తోంది. కంపెనీలు నియామకాలకు ఏమాత్రం సాహసించడం లేదు. ఉన్న ఉద్యోగులతోనే నెట్టుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. కంపెనీలకు మానవ వనరుల సేవలు అందించే 'జీనియస్ కన్సల్టెంట్స్' అనే సంస్థ ఈ మేరకు ఒక సర్వే విడుదల చేసింది. గత నెల 12 నుంచి ఈ నెల 6వ తేదీ వరకు ఈ సంస్థ ఇందుకోసం వివిధ రంగాలకు చెందిన 2,006 మంది ఉద్యోగులను ఆన్‌లైన్‌లో ఇంటర్వ్యూ చేసి ఈ సర్వేను విడుదల చేసింది. ఒక వేళ నియామకాలు తప్పనిసరైనా కంపెనీలు కొద్ది మందితో సరిపెడుతున్నాయి. కొన్ని కంపెనీలైతే కాంట్రాక్టు పద్ధతిలో లేదా ఫ్రీలాన్స్ పద్ధతిలో పనులు కానిచ్చేస్తున్నాయని ఆ సర్వేలో తేలింది. ఈ సర్వేలో పాల్గొన్న ఉద్యోగుల్లో 63 శాతం మంది తమ కంపెనీలు నియామకాలు పూర్తిగా పక్కన పెట్టడం లేదా తగ్గించాయని చెబితే 15 శాతం మంది మాత్రం తమ కంపెనీలు కాంట్రాక్టు ఉద్యోగులు లేదా ఫ్రీలాన్సింగ్ పద్ధతిలో పనులు చేసే వారి వైపు మొగ్గు చూపుతున్నట్టు చెప్పారు.

# విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దడమంటే ఏంటో చెప్పాలె





- ప్రశ్నించే వారిని వీధికుక్కలంటూ మాట్లాడటం అవివేకమే
- నడిబొడ్డున ఉన్న జేబీఎస్ స్కూల్‌ను ఎందుకు పూర్తి చేయట్లేదు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని టౌన్ జూన్ 23 (నినాదం న్యూస్) :** మంథని ప్రాంతాన్ని విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దుతామంటే ఏంటో మంత్రి జవాబు చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. సోమవారం మంథని పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన జేబీఎస్ బాలుర పాఠశాలను ఆయన సందర్శించి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మంథనిలో ఓ ఐటీ కంపెనీ ఆఫీస్ ప్రారంభోత్సవం సందర్భంగా ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లా డుతూ ఈ ప్రాంతాన్నివిజ్ఞాన కేంద్రంగా ముందుకు తీసుకెళ్లడమే నాఅడుగు,నా ఆలోచన అని, పిచ్చికుక్కల్లా మొరిగే వాళ్ల కోసం కాదంటూ మాట్లాడాడని ఆయన తెలిపారు.ప్రభుత్వాన్ని, పాలకులను ప్రశ్నించే వారిని వీధుకుక్కలంటూమాట్లాడటం మంత్రి అవివేకానికి నిదర్శన మన్నారు. ఉన్నత విద్యావంతుడిగా మాజీ స్పీకర్ కొడుకై ఉండి ప్రతిపక్ష నాయకుడి ఇంట్లో గంజాయి పెట్టించి ఆ కుటుంబాన్ని నాశనం చేయాలని చూసిన వారిని ఎమంటారని ఆయన ప్రశ్నించారు. 20ఏండ్లు కాంగ్రెస్ పార్టీకిఆకుటుంబానికి సేవచేసిఅన్నం పెట్టినకిషన్‌రెడ్డి ఇంట్లోనేగంజాయిపెట్టించాలనే ఆలోచన చేశారని, అలాంటి వాళ్లకేవర్తిస్తుందన్నారు.
మంత్రి తనఉపన్యాసాల్లో మంథనికి స్కూళ్లను, కళాశాలలను తీసుకోచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారని, మంథనికి తీసుకువచ్చిన జేఎన్‌టీయూ, ఐఐటీలతో మంథని విద్యార్థులకు ఏంప్రయోజనం చేకూరుతుందని ఆలోచన చేయాలన్నారు. జేఎన్‌టీయూ, ఐఐటీల్లో కౌన్సిలింగ్ జరిగితే ఎక్కడెక్కడో విద్యార్థులు వచ్చి చదువుకుంటారే తప్ప మంథని విద్యార్థులకు ప్రత్యేక కోటా ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. మీకు మీ కుటుంబానికి ఓట్లు వేసిన మంథని బిడ్డలు వంద శాతం చదువుకునేది ఇలాంటి ప్రాథమిక పాఠశాలల్లోనే అని ఆయన తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా జేబీఎస్ స్కూల్‌కు బిల్డింగ్ మంజూరీ చేయించి నిర్మాణం పూర్తిచేయించామని, అయితే ఈ బిల్డింగ్‌కు రంగులు వేసి బాత్‌రూం, ప్రహరీ గోడను నిర్మించి విద్యార్థు లకు అందుబాటులోకి తీసుకు రావడంలో మంత్రి విఫలం అయ్యారనిఅన్నారు. మంథని నడిబొడ్డున ఉన్న జేబీఎస్‌ను వినియోగంలోకి తీసుకురాలేని వాళ్లు ఈ ప్రాంతాన్ని విజ్ఞాన కేంద్రాలుగా ఎలా తీర్చిదిద్దుతారని ఆయన ప్రశ్నించారు.,ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలు ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా కనీసం చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు.
గతంలో తాము తీసుకువచ్చిన అభివృద్ధి పనులనే పూర్తి చేయనోళ్లు ఇంకా ఏం అభివృద్ధి చేస్తరో ప్రజలు ఆలోచన చేయాలన్నారు.
ఇసుక, మట్టి దోపిడిపై ఉన్న శ్రద్ధను ఈ ప్రాంత పేద బిడ్డల చదువులపై చూపించాలని, డబ్బు సంచులతో వచ్చి మళ్లీ మంచోడు, చదువుకున్నోడనే ముసుగులో ప్రజలను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పాలనలో గ్రామీణ రోడ్లకు మహర్దశ

- ప్రజల మౌలిక వసతుల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..
- బీ.ఆర్.ఎస్ పార్టీ మోసపూరిత పార్టీ..
- మండలాలను అనుసంధానం చేస్తూ నూతన డబల్ రోడ్డు నిర్మాణాలు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు



**సుల్తానాబాద్, జూన్ 23(నినాదం న్యూస్):** కాంగ్రెస్ హయాంలో నూతన రోడ్ల నిర్మాణంతో గ్రా మాలకు కొత్త శోభనిస్తుందని ఎమ్మెల్యే చింతకుం ట విజయ రమణారావు స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రం నుండి గర్రెపల్లి వర కు 6 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా ని ర్మించబోయే డబల్రోడ్డు పనులకు శంకుస్థాపన చే శారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,గత బి. ఆర్.ఎస్ పార్టీ నాయకులు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలనుమోసంచేస్తుందని అన్నారు.నియోజకవర్గంలో పలు గ్రామీణ రహదారులు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మాయ మాటలతో మభ్యపెట్టి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు నాలుగు పోలీస్ స్టేషన్ లను ప్రారంభించుకున్నాం అలాగే త్వరలోనే సుగ్లంపల్లి నుండి ముప్పిరితోట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలు పంపించడం జరిగిందని చెప్పారు. నియోజకవర్గంలో ఏడాది లోపు గ్రామీణ రోడ్లు పూర్తి చేస్తాం అని తెలిపారు. గ్రామీణ ప్రజల మౌలిక వస తుల కల్పన ధ్యేయంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తాసిల్దార్ యాకన్న, ఆర్ అండ్ బి ఏఈ లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతూష్ రావు, అర్శణాలి వెంకటేశ్వర్ రావు, కోరకంటి వెంకట్వశ్వర్ రావు, నర్హరీ సుధాకర్రెడ్డి, రమేష్ బాబు, బూర్ల సత్యం, సత్యనారాయణ, రమేష్, తిరుపతి, రాంచంద్రం రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి పరీక్ష... భూ ఆరోగ్యం పంటకు రక్ష



**సుల్తానాబాద్, జూన్ 23 (నినాదం న్యూస్):** మట్టి పరీక్షతో భూ ఆరోగ్యం నాణ్యమైన పంట దిగుబడి వస్తుందని వ్యవసాయ విస్తరణ అధికారి రవితేజ రైతులకు సూచించారు. సోమవారం సు ల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామంలోని 125 మంది రైతుల పంట పొలాల్లో భూసార పరీ క్షల కోసం మట్టి నమూనా సేకరించారు. ఈ సంద ర్భంగా ఏఈఓ రవితేజ మాట్లాడుతూ, సుల్తానా బాద్ మండలం మియాపూర్ గ్రామం పైలెట్ ప్రాజె క్టు కింద ఎంపికైందని అన్నారు. అందులో భాగం గా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల భూము లలో మట్టి నమూనాలను సేకరించడం జరిగిందని అన్నారు. దీంతో భూ ఆరోగ్యం, ఏ పంట సాగు చే యాలి, ఎరువులు ఎంత మేరకు వాడాలో తెలు సుకోవాలంటే రైతులుమట్టి పరీక్షలు నిర్వహించు కోవాలని వివరించారు. సేకరించిన మట్టిని ఫలి తాల కోసం భూసార పరీక్ష కేంద్రానికి పంపించి న ట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు అధికా రులు పాల్గొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాల లో వాటర్ కూలర్ ప్రారంభం

**మంథని టౌన్ జూన్ 23 (నినాదం న్యూస్) :** మంథని పట్టణంలోని ప్రభుత్వం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు చల్లని త్రాగునీటిని అందించాలని ఉద్దేశంతో అదే పాఠశాలలో హిందీ ప్రభుత్వ ఉపాధ్యాయురాలి గా పనిచేస్తున్న శ్రీ లక్ష్మీ 36వేల విలువచేసే వాటర్ కూలర్ ను ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు బహుకరిం చారు. జిల్లా పర్యవేక్షణ అధికారి పీఎం షేక్ సోమవారం ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత జిల్లా కోసం సహకరించాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 23(నినాదం న్యూస్) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు యువత పోలీస్ శాఖకు, ఇతర శాఖలకు సహకరించాలని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వివరాలు వెల్లడిస్తూ ఒక ప్రకటన జారీ చేశారు. యువత ప్రజలు గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల వ్యక్తిగతంగా నే కాకుండా కుటుంబం సమాజం మరియు దేశం పైన ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుందని తెలిపారు. పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు, గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ఆయా పోలీస్ స్టేషన్స్ లో సబ్ ఇన్స్పెక్టర్స్, సర్కిల్స్ పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్స్, జిల్లా కళాబృందం, జిల్లా షీ టీమ్స్ జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగి నష్టాల గురించి విద్యార్థులకు ఎస్సైలు, సీఐల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఎవరైనా చెడు వ్యసనాలకు లేదా డ్రగ్స్ కి అలవాటు పడితే వెంటనే 1908 లేదా 8712670551 నెంబర్ కి సంప్రదించాలని ఎస్పీ తెలిపారు.

# రైతు భరోసా నిధులతో రైతులు విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేయాలి

## -కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ,జూన్ 23( నినాదం న్యూస్):** రైతు భరోసా పథకం ద్వారా ప్రభుత్వం అన్నదాతకు ధీమా అందించిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం పంట పెట్టుబడి నిధులు రైతుల ఖాతాలలో జమ కావడంతో రైతులు ఆనందంగా ఉన్నారని, రైతు భరోసా నిధులు అందించి ప్రభుత్వం రైతుకు అండగా నిలిచిందని తెలిపారు. వ్యవసాయాన్ని పండుగల మారుస్తూ రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా పథకం అమలు చేస్తుందని తెలిపారు. ఈసారి వర్షాలు ముందుగా రావడంతో రైతులు 70 శాతం పత్తి పంట సాగు చేస్తున్నారని, రైతు భరోసా నిధులతో రైతులు విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో సోమవారం నాటికి 15 ఎకరాల వరకు 1 లక్ష 31 వేల 287 మంది రైతుల ఖాతాలలో 240 కోట్ల 60 లక్షల 63 వేల 664 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు అప్పుల భారం లేకుండా సీజన్ ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు జమ చేయడంతో మిగతా పంటలైన వరి, జొన్న, కంది, పెసర పంటలు సాగు చేయడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలను బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తుంది



**సుల్తానాబాద్, జూన్ 23(నినాదం న్యూస్):** డాక్టర్ శ్యాంప్రసాద్ ఆశయాలను బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తుందని బిజెపి మండలాధ్యక్షుడు కందుల శ్రీనివాస్ స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా సుల్తా నాబాద్ మండలం గట్టెపల్లి గ్రామంలో చెట్లు నాటారు. అనంతరంఈసందర్భంగా కందుల శ్రీనివాస్ మాట్లాడుతూభారతీయ సనాతన ధర్మరక్షణే ధ్యేయంగా భారతీయ జన సంఘ్ ను మార్గదర్శి డాక్టర్ శ్యామ ప్రసాద్ స్థాపించారని అన్నారు. అదే విధంగాఏక్ దేశ్ మే దో విధాన్,దో ప్రధాన్,దోనిశా న్ నహిచలేగా" అనే నినాదంతో ధైర్యశాలి చాలా మంది యువకులకు స్ఫూర్తి ఇచ్చిన మహనీయు డు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, మా జీ మండల అధ్య క్షుడు కొమ్ము తిరుపతి, ప్రబారి ,కామని రాజేంద్రప్రసాద్,మండల ప్రధాన కార్య ద ర్శి కొల్లూరి సంతోష్, మల్కా భాగ్యలక్ష్మి, కొమ్మిడి రాజేం దర్ రెడ్డి,నల్లవేల్లి బాలకృష్ణ, ఈర్ల ప్రశాంత్, మానుపటి బాలకృష్ణ,కరెంగుల అజయ్,ఐల వేని సంతోష్, ఈర్ల హరీష్, అనిల్ ,కోడి సాయి కుమార్,అభి,కట్టగొని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు





**ఆసిఫాబాద్,జూన్23 (నినాదం న్యూస్):** కెరమెరి మండలంలోని బాభేజరి.పాటగూడ గ్రామాల్లో మంచినీటి కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఖాళీ బిందేలతో మహిళలు రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. ఇదే సమయంలో అటుగా వస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ వాహనాన్ని అడ్డుకున్నారు.గ్రామాల్లో గత 11 రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని. దీంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందు లు పడుతున్నామని. గ్రామంలో ఉన్న మంచినీటి పథకాలు సైతం నెలల నుంచి మరమ్మతులకు నోచుకోక తాగునీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సైతం పట్టించుకోవడం లేదని.. దీంతో వ్యవసాయ బోరుబావుల నుంచి మంచినీటి తెచ్చుకుంటు న్నామని తెలిపారు. స్పందించి తమ గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని అదనపు కలెక్టర్ ను కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు.

# మాదకద్రవ్యాలకు బానిసైతే భవిష్యత్తు అంధకారం



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 23(నినాదం న్యూస్):** మాదకద్రవ్యాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని నస్పూర్ ఎస్ఐ ఉపేందర్ రావు పేర్కొన్నారు. సోమవారం నస్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, గుట్కా ఇతర మాదకద్రవ్యాలను వినియోగిస్తే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు విద్యార్థులు యువత ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు వారి ప్రవర్తనను నిశితంగా పరిశీలించాలని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగానికి సంబం ధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 23(నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన గోమాస బింగమ్మ, గోమాస భాగ్యలక్ష్మి, గోమాస ధనలక్ష్మి, దుర్గం సౌందర్య తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎలాంటి షరతులు లేకుండా లబ్ధిదారులకు నిధులు మంజూరు చేయాలని, బడ్జెట్లో ఈ పథకం కొరకు నిధులు పెంచాలని, రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులందరికీ పథకం వర్తింపచేయాలని కోరారు. లక్సెట్టిపేట మండలం పాతకొమ్ముగూడెం గ్రామానికి చెందిన శంకరి సత్యం తనకు ఇంటి స్థలం ఉందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేసి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామం ఎస్.సి. కాలనీవాసులు తమ ప్రాంతంలో ఒక అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన చిత్తారి కిరణ్ కుమార్ హాజీపూర్ మండలం గుడిపేటలో గల కేంద్రీయ విద్యాలయం విద్యార్థుల సౌకర్యార్థం క్యాతనపల్లి వరకు నడుస్తున్న ఆర్.టి.సి. బస్సును మందమర్రి వరకు నడిపించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన గంగవరపు శ్రీహరి తాను కోటపల్లి మండలంలోని లింగన్నపేట, రాజారాం గ్రామాలలో మహిళ భవనములను నిర్మించాలని, సంబంధిత బిల్లులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన అంకం సాగర్ సివిల్ కాంట్రాక్టర్ అయిన తాను హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో స్లాబ్ కల్వర్టు పని పూర్తి చేశానని, బిల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రానికి చెందిన పిట్ట సుశీల ఒంటరి మహిళ అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం కమ్మరివాడకు చెందిన సుబ్రహ్మణ్యం తాను 3 సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్నాను అని, తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన దేవి లక్ష్మి నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు అందాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నంది మేడారం స్పెషల్ ఆఫీసర్ గా ఎం.పీ.డీ.వో.



**ధర్మారం జూన్ 23 (నినాదం న్యూస్)** మండలంలోని నంది మేడారం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా ఈరోజు మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మండల తాసిల్దార్ ఎండి వకీల్ ఉండగా ఆయన లీవ్ లో ఉన్నందున అభివృద్ధి కుంటుపడుతుందని ఆలోచనతొ మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ కు ఈ గ్రామపంచాయతీ అప్పగించారు. ఈయనకు బంజేరుపల్లి కొత్తపల్లి( కె) గోపాల్ రావు పేట, కొత్తూరు గ్రామపంచాయతీల కు ఈయన స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తుండగా ఈరోజు నుండి నంది మేడారం గ్రామ పంచాయతీ, కూడా అదనంగా ప్రవీణ్ కుమార్ కు బాధ్యతలను అప్పగించారు.

# దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి

## -వెంకటేష్ దోత్రే, జిల్లా కలెక్టర్

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 23(నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీకి చెందిన అభింబి తనకు 4 సంవత్సరాలుగా పింఛన్ రావడం లేదని, పునరుద్ధరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెంచికల్ పేట మండలం చెడ్వాయి గ్రామానికి చెందిన బోయిరే బావాజీ గత నెల క్రితం తన కుమారుడికి, మనుమడికి పట్టా ఇచ్చినప్పటికీ తమ పోషణ పట్టించుకోవడం లేదని, వారి నుండి భూమిని తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణం శివకేశవ మందిరం ప్రాంతానికి చెందిన వైరగడె లక్ష్మి తనకు సంబంధించిన 2 ఎకరాల వ్యవసాయ భూమికి రైతు భరోసా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పెంచికలపేట మండలం ఎల్లూరు గ్రామానికి చెందిన కొప్పుల రోహిత్ తమ గ్రామంలో మీ- సేవా కేంద్రం ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెజ్జూర్ మండలం మొంజంపల్లి గ్రామానికి చెందిన నికోడే లక్ష్మీబాయి గ్రామ శివారులో తనకు గల పట్టా భూమికి సంబంధించి పట్టా పాసుపుస్తకాలు జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం నంబాల గ్రామానికి చెందిన అంగాల సాంబయ్య తనకు పులికుంట గ్రామ శివారులో గల పట్టాభూమిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం గోవిందపూర్ గ్రామస్తులు తమకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల కొరకు చేపట్టిన నిర్మాణ పనులకు దేవాదాయ శాఖ వారు అడ్డుపడుతున్నారని, తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# క్రీడలతో క్రమశిక్షణ పెరుగుతుంది

## -కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 23 (నినాదం న్యూస్):** క్రీడలతో విద్యార్థులలో చదువుపై ఏకాగ్రత పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఒలంపిక్ డే రన్-2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు నిర్వహించిన రన్లో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హన్మంతరెడ్డి, ఎ.సి.పి. ప్రకాష్, షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి. దుర్గాప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని, క్రీడలతో చదువుపై ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు. ప్రతి రోజు కొంత సమయం వ్యాయామం, క్రీడలకు కేటాయించుకోవాలని, తద్వారా శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉంటారని తెలిపారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, స్నేహభావం పెరుగుతుందని, గెలుపు-ఓటములను సమానంగా తీసుకొనే నిబద్ధత కలుగుతుందని తెలిపారు.

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి



**చెన్నూర్ జూన్ 23 (నినాదం న్యూస్):** చెన్నూరు మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ రావు పేర్కొన్నారు. సోమవారం మాదక ద్రవ్యాల నిరోధక అవగాహనా కార్యక్రమంలో భాగంగా చెన్నూర్ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి, సంరక్షించాలనీ పట్టణ సీఐ దేవేందర్ రావు అన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### ప్రభుత్వ పాఠశాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**భూపాలపల్లి జూన్ 23 (నినాదం న్యూస్):** సీజనల్ పరంగా వచ్చే వ్యాధుల పట్ల, డయేరియా (అతిసార)వ్యాధి బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా 2025 క్యాంపెయిన్ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0–5 సంవత్సరాల చిన్నారులు ఈ అతిసార వ్యాధి బారిన పడే అవకాశం ఉందని, వారి విషయంలో ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రాలు, పాఠశాలల్లో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, క్రమం తప్పక చేతులు పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. సురక్షిత మంచినీరు తీసుకోవాలని సూచించారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల డయేరియా ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. డయేరియా నివారణ చర్యల్లో శుద్ధినీటి సరఫరా, హైజిన్ మెరుగుదల, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, అవగాహన కార్యక్రమాలపై ప్రత్యేక ఫోకస్ చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశా సూపర్వైజర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ క్యాంపెయిన్ ద్వారా పిల్లలు, గర్భిణీలు, వృద్ధులలో డయేరియా కేసులు పూర్తిగా తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా 5 సంవత్సరాలు వయస్సున్న పిల్లల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పారిశుధ్యం,



వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు తరచూ చేతులను సబ్బుతో కడగాలని సూచించారు. నిల్వ ఉంచిన ఆహారాలు తినొద్దని, పరిశుభ్రమైన మంచినీరు త్రాగాలని తెలిపారు. డయేరియా వ్యాది సోకితే తక్షణమే వైద్యుల ను సంప్రదించి వైద్య సేవలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, ఆర్డిఓ రవి, వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

### డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నాషా ముక్త్ భారత్ అభియాన్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ కి అలవాటు పడుతూ వ్యసనాలకు బలి అవుతున్నారని తెలిపారు. ఈ భయంకరమైన వ్యసనాల నుండి ప్రజలను కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దీని ప్రభావం కుటుంబాల మీద, సమాజం మీద పడుతోందని,. అందుకే అందరూ చైతన్యంతో డ్రగ్స్ నిర్మూలనకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు కలెక్టర్. ఈ సందర్భంగా నాషా ముక్త భారత్ లక్ష్యాలను వివరించి, డ్రగ్స్ మహమ్మారి నియంత్రణకు శాఖల వారిగా చెప్పట్టాల్సిన అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యతను గుర్తు చేశారు. సమాజంలో యువతను వ్యసనాల నుంచి రక్షించే దిశగా విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు కలిసికట్టుగా పని చేయాలని విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, అబ్కారీ ఈ ఎస్ శ్రీనివాస్, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణిలో వచ్చిన సమస్యలపై అలసత్వం వద్దు

#### తక్షణ పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

ప్రజల సమస్యలే పరిష్కార పరిష్కారంగా తీసుకున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన బాధితుల సమస్యలపై అధికారులు అలసత్వం ప్రదర్శించద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 64 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారుల కు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం చూపాలని తదుపరి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం చేయడమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మీ, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ కోసం కృషిచేస్తా..

## ఎంపీ రఘునందన్ రావు




**జవహర్ నగర్/దమ్మాయిగూడ, జూన్ 23 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం లోని సంబంధిత కేంద్ర మంత్రితో చర్చించి తెలంగాణ రాష్ట్రానికి తప్పకుండా సైనిక్ స్కూల్ మంజూరయ్యేలా కృషి చేస్తానని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు హామీ ఇచ్చారు. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడలోని క్రాంతి కీన్ పాఠశాలలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ మాట్లాడారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉందని, పిల్లల మెరుగైన భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న తల్లిదండ్రులను కొనియాడారు. గత ఏడాది నవోదయ మరియు సైనిక్ స్కూల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డులు అందించడం సంతోషంగా ఉందని చెప్పారు.బలవంతపు చదువులకు వ్యతిరేకంగా,పిల్లలు ఇష్టపడే రంగంలో వారికి ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. "మొక్కై వంగనిది మానై వంగునా" అన్నట్లు విద్యార్థులకు చిన్ననాటే సరైన శిక్షణ ఇవ్వడం అవసరమని సూచించారు. పిల్లలు ఆసక్తిగా చేసే పనిలోనే శాతం శాతం విజయం సాధిస్తారని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ల వాడకాన్ని తగ్గించాలంటూ తల్లిదండ్రులకు హితబోధ చేశారు.

**తెలంగాణకు తప్పకుండ సైనిక్ స్కూల్ వస్తుంది**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణకు తప్పక సైనిక్ స్కూల్ వస్తుందని, వచ్చే వరకు తాను కృషిని కొనసాగిస్తానని ధీమా వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ఇప్పటివరకు ఒక్క సైనిక్ స్కూల్ కూడా తెలంగాణకు రాలేదని విమర్శించారు. ఈ విషయంలో క్రాంతి కీన్ ఫౌండేషన్ నిరంతర కృషిని ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. లాభాపేక్ష లేకుండా, అలసట లేకుండా సంస్థ చేస్తున్న సేవ, తెలంగాణకు సైనిక్ స్కూల్ మంజూరైతే వారి కృషి చరిత్రలో నిలిచిపోతుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మనోహర్ రెడ్డి చైర్పర్సన్ ప్రణిత, ప్రధాన కార్యదర్శి పి.ఎస్.ఆర్. క్రాంతి, డైరెక్టర్ లావణ్య, ప్రిన్సిపాల్ కళ్యాణి, పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం..

## కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

### శాంతినగర్ గ్రామంలో 18 సీసీ కెమెరాలు ఏర్పాటు



**కోదాడ (అనంతగిరి), జూన్ 23 (నినాదం న్యూస్):** నేరాలు పసిగట్టడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. సోమవారం అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో ఆధ్వర్యంలో రెండు లక్షల 70 వేల ఏర్పాటు చేసిన18 సీసీ కెమెరాల పోలీస్ కంట్రోల్ రూమ్ ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని శాంతి భద్రతలను పరిరక్షించాలన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. సీసీ కెమెరా ఏర్పాటు పై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తి సహకారాలు ఉంటాయన్నారు.. నేరస్థులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు దోహదపడతాయ అని రాత్రి సమయాల్లో ఆకతాయిల అల్లరి మూకలను గుర్తించేందుకు కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించి త్వరితగతిన ఏర్పాటు చేస్తున్నందుకు గ్రామస్తులను, పోలీస్ శాఖను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, ఎస్సై నవీన్ కుమార్, మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి,పుల్లారెడ్డి, చుండూరు వెంకటేశ్వరరావు, బద్ధం కృష్ణారెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారీతిన వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు

## పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ఒక క్రమ పద్ధతిలో మంచి నీటి ట్యాంకర్లను నడపాలని, ఇష్టారీతిన వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ హెచ్చరించారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని భాగ్యలక్ష్మి నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియజేశారు. డ్రైనేజి, మంచి నీటి వ్యవస్థను మెరుగుపర్చాలని, విధి దీపాల వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా వాటర్ ట్యాంకర్లతో కాలనీలో ఏర్పడిన ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగ్య నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పర్యటించడం జరిగినదన్నారు. కాలనీలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కాలనీలో నిత్యం తిరుగుతున్న ట్యాంకర్ల వలన ఏర్పడిన ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామని, రోడ్లపై నిలిపి కాలనీ వాసులకు, పాదచారులకు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం శరత్ రెడ్డి నాయకులు మరబోయిన



రాజు యాదవ్, ఎర్రగడ్డ శ్రీనివాస్ యాదవ్, పద్మారావు, భాగ్య లక్ష్మీ నగర్ కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

N NADAM CINEMA

# ఓటీటీకి నేను కూడా సిద్ధమే..


## నాగ్ నాకు స్ఫూర్తి అంటూ చిరు కామెంట్స్



తాను కూడా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమేనంటూ అగ్ర కథానాయకుడు చిరంజీవి సంచలన ప్రకటన చేశారు. తాజాగా జరిగిన 'కుబేర' సక్సెస్ మీట్‌లో తన స్పీచ్‌తో అందరినీ ఉత్సాహపరిచిన ఆయన నాగార్జునపై ప్రశంసల వర్షం కురిపించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నాగ్ తనకు ఎన్నో విషయాల్లో స్ఫూర్తినిస్తుంటారని చెప్పారు. 'నాగార్జున ఎన్నో విషయాల్లో నాలో స్ఫూర్తినింపుతుంటారు. ఆరోగ్యం, నడవడిక, ఆలోచనలు, స్థితప్రజ్ఞత.. ఇలా ఎన్నో విషయాలు ఆయనలో నాకు నచ్చుతాయి. ఏం జరిగినా ఎంతో ప్రశాంతంగా ఉంటాడు. నేను కూడా భవిష్యత్తులో ఏమైనా అవసరం వచ్చి ఓటీటీలో సినిమాలు చేయాల్సి వచ్చినా రెడీ.. దానికి ఇప్పటినుంచే మానసికంగా సిద్ధంగా ఉండాలి. ఈ విషయంలోనూ నాగార్జున తీసుకున్న నిర్ణయం నాకు స్ఫూర్తి. ఒకే అన్నాను కదా అని రేపు ఉదయాన్నే స్క్రిప్ట్‌లు తీసుకొని వచ్చేయకండి' అంటూ సరదాగా చెప్పారు చిరంజీవి. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్‌గా మారాయి. త్వరలోనే ఆయన్ను ఓటీటీలో కూడా చూడొచ్చని అభిమానులు భావిస్తున్నారు. ఇప్పటికే సీనియర్ హీరోలంతా ఏదోరకంగా ఓటీటీ ప్రేక్షకులకు దగ్గరైన విషయం తెలిసిందే. పలు కార్యక్రమాలకు బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ ఆకట్టుకుంటున్నారు. వెంకటేశ్ 'రానా నాయుడు'తో అలరించారు. ఇక చిరు కూడా ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్నారని గతేడాది వార్తలు వచ్చాయి. ఓటీటీలో తెరకెక్కే ప్రాజెక్ట్‌లకు కథే బలం. అందుకే బలమైన కథ కోసం వెతుకుతున్నారని.. కొంతమంది రచయితలకు చిరంజీవి తన వయసుకు తగిన బలమైన కథ రాయాలని సూచించినట్లు కూడా అప్పట్లో వార్తలు వచ్చాయి. తాజాగా ఈ ఓటీటీ కామెంట్స్‌పై మరోసారి ఈ విషయం తెర పైకి వచ్చింది.

# సితారే జమీన్ పర్.. ఓ మంచి సినిమా!

## ఎక్స్ వేదికగా మహేశ్‌బాబు ప్రశంసలు



ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'సితారే జమీన్ పర్' ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి ఈ అందరి హృదయాలను కదిలించేస్తోంది. ఇప్పటికే నెట్టింట ప్రశంసలు అందుకున్న ఈ సినిమాకు మహేశ్ బాబు కూడా ఫిదా అయ్యారు. ఎక్స్ వేదికగా దీనిపై పోస్ట్ పెట్టారు. 'అద్భుతమైన సినిమా. ఆమిర్ ఖాన్ ఇతర క్లాసిక్ సినిమాల్లాగానే 'సితారే జమీన్ పర్' కూడా మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది, చప్పట్లు కొట్టేలా చేస్తుంది. 'సితారే జమీన్ పర్' చూశాక కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారు' అంటూ చిత్రబృందాన్ని అభినందించారు. ఈనెల 20న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'సితారే జమీన్ పర్' సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ అందరి మనసులను దోచుకుంటోంది. విడుదలకు ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రదర్శనల్లోనే పలువురు ప్రముఖులు దీనిపై ప్రశంసలు కురిపించారు. క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్, బాలీవుడ్ హీరో షారుక్‌ఖాన్, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి దీనిపై ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా సమాజంలో మార్పు తీసుకురాగలదని అభిప్రాయం వ్యక్తంచేశారు. మానసిక దివ్యాంగులను ఎవరూ తక్కువ చేసి చూడకూడదనే సందేశాత్మక చిత్రమిదన్నారు. 'తారే జమీన్ పర్'కు సీక్వెల్‌గా వచ్చిన చిత్రమిది. మానసికంగా సవాళ్లు ఎదుర్కొంటున్న వాళ్లకు ఓ కోచ్ బాస్కెట్ బాల్ క్రీడలో శిక్షణ ఇచ్చి, వాళ్లను మేటి ఆటగాళ్లుగా తీర్చిదిద్దే ఇతివృత్తంగా రూపొందింది. ఆమిర్‌ఖాన్ ఇందులో కోచ్‌గా కనిపించి సినీప్రియులను ఆకట్టుకుంటున్నారు.



# అతిపెద్ద డిజాస్టర్ మూవీ థగ్‌లైఫ్

## ఫెయిల్యూర్ ఆశించలేదు... క్షమించండి : ప్రేక్షకులకు మణిరత్నం వినతి

భారీ అంచనాల మధ్య థియేటర్లలో అడుగుపెట్టిన అనేక పాన్ ఇండియా సినిమాలు, బాక్సాఫీస్ వద్ద చతికిలపడిన విషయం తెలిసిందే. వాటిలో అత్యంత విఫలమైన సినిమాగా కమల్ హాసన్, మణిరత్నం కాంబినేషన్‌లో వచ్చిన 'థగ్ లైఫ్' నిలిచింది. సుమారు రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద కేవలం పదుల కోట్ల వసూళ్లకే పరిమితమైంది. ఈ ఫెయిల్యూర్‌తో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు కలిపి రూ.150 కోట్లకు పైగా నష్టాలను ఎదుర్కొన్నారు. ఈ మూవీ జూన్ 5న ప్రపంచ వ్యాప్తంగా 4917 స్క్రీన్లలో విడుదల అయ్యింది. కమల్ హాసన్ అభిమానుల్లో భారీ హైప్ ఉన్నప్పటికీ, మొదటి రోజు వసూళ్లు కేవలం రూ.15.5 కోట్లు మాత్రమే వసూలు అయ్యాయి. ఇక కమల్ హాసన్ తన 70 ఏళ్ల వయసులోనూ శక్తివేల్ పాత్రలో అద్భుతంగా నటించారని విమర్శకులు ప్రశంసించాగా. శింబు కూడా యాక్టింగ్‌లో అస్సలు తగ్గలేదు. కానీ అతని పాత్రకు స్క్రీన్ టైమ్, డెప్త్ లేకపోవడంతో పూర్తిగా ప్రభావం చూపలేకపోయాడు. ఏ.ఆర్. రెహమాన్ మ్యూజిక్, రవి కె. చంద్రన్ సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ వంటి టెక్నికల్ యాస్పెక్ట్స్ ఉన్నా, స్టోరీలో బలం లేకపోవడం వాటన్నింటినీ వెనక్కి నెట్టింది. ఆరు రోజుల్లో సగానికి పైగా స్క్రీన్స్ తగ్గిపోయాయి. థియేటర్లలో ఈ సినిమా ఎనిమిది వారాలు ఆడాలని ప్లాన్ చేసినప్పటికీ, నాలుగు వారాల్లోనే ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కాబోతుంది. ముఖ్యంగా కర్ణాటకలో రిలీజ్ అవ్వకపోవడం మరో మైనస్. అలా మొత్తంగా 'థగ్ లైఫ్' బాక్సాఫీస్ ఫెయిల్యూర్ నిర్మాతలకు రూ.150 కోట్లకు పైగా నష్టాన్ని మిగిల్చింది. తన దర్శకత్వంలో వచ్చిన 'థగ్ లైఫ్'ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయిందని దర్శకుడు మణిరత్నం ఆవేదన చెందారు. ఈ విషయంలో ఆడియన్స్‌కు క్షమాపణలు చెప్పారు. ప్రేక్షకులు మరో క్లాసిక్‌ను ఆశించారని అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో 'థగ్ లైఫ్' మూవీ ఫెయిల్యూర్‌పై స్పందించారు. 'మా ఇద్దరి నుంచి మరో 'నాయకుడు'ను ఆశించిన వారికి నేను చెప్పగలిగేది ఒక్కటే. మమ్మల్ని క్షమించండి. ఆ సినిమా కంటే తక్కువ దాన్ని చేయడం మా ఉద్దేశం కాదు. అలాంటి ఆలోచన మాకెప్పుడూ లేదు. అలా ఎలా చేయాలనుకుంటాం. మేం పూర్తిగా భిన్నమైనదాన్ని అందించాలనుకున్నాం. ఎక్కువ అంచనాలు వేయడంతో మేం అనుకోని ఫలితాన్ని అందుకున్నాం. మేము అందించిన దానికంటే ఆడియన్స్ భిన్నంగా కోరుకున్నారని అర్థం చేసుకున్నా' అని మణిరత్నం అన్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'నాయకుడు' అప్పట్లో సంచలనం సృష్టించింది. దాదాపు 37 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో తెరకెక్కిన చిత్రమే 'థగ్ లైఫ్'. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.



# వరుస హిట్లతో దూసుకుపోతున్న రష్మిక

## కుబేరలో అద్భుత నటన అంటూ నాగ్, చిరుల పొగడ్తలు

నేషనల్ క్రష్ రష్మిక ఈ మధ్య వరుస హిట్స్ కొడుతూ గోల్డెన్ లెగ్‌గా మారింది. ఆమె ఇటీవలి కాలంలో నటించిన అన్ని చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. రీసెంట్‌గా వచ్చిన కుబేర చిత్రం కూడా పెద్ద విజయం సాధించింది. కుబేర చిత్రం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కగా, ఇందులో ధనుష్, రష్మిక, నాగార్జున ప్రధాన పాత్రలు పోషించారు. జూన్ 20న విడుదలైన ఈ చిత్రం మంచి విజయం సాధించింది. తమిళంలో కంటే తెలుగులోనే ఈ చిత్రం ఎక్కువగా ఆడేస్తోంది. తెలుగు, ఓవర్సీస్‌లో మాత్రం కుబేర దుమ్ముదులిపేస్తోంది. ఇప్పటికే అరవై కోట్లకు పైగా గ్రాస్ సాధించినట్టుగా సమాచారం.కుబేరా' చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకోవడంతో తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సక్సెస్‌మీట్‌కి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దర్శకుడు శేఖర్ కమ్ముల, నటులు నాగార్జున, ధనుష్‌లపై చిరంజీవి ప్రశంసల వర్షం కురిపించారు. అయితే ఈ ఈవెంట్‌లో రష్మిక మందన్నపై చిరంజీవి, నాగార్జున చేసిన కామెంట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాగార్జున మాట్లాడుతూ, 'శేఖర్ కమ్ముల ఇచ్చిన ఈ పాత్ర మొదట ఇబ్బందిగా అనిపించినా, నా పెర్ఫార్మెన్స్‌కి మంచి స్పందన రావడంతో చాలా సంతృప్తిగా ఉంది. ఆ క్రెడిట్ పూర్తిగా శేఖర్‌కే చెందుతుంది' అన్నారు. ఇక రష్మిక గురించి మాట్లాడుతూ.. ఆమెను అందరూ నేషనల్ క్రష్ అంటారు. ఇప్పటి నుండి నాకు క్రష్. క్షణ క్షణంలో శ్రీదేవి ఎలా కనిపించారో రష్మిక ఈ సినిమాలో అలా కనిపించింది అని వ్యాఖ్యానించారు.ఆయన మాటలపై రష్మిక ఎంతో సంతోషపడింది. ఇక మెగాస్టార్ చిరంజీవి కూడా రష్మికపై ప్రశంసలు కురిపిస్తూ ' నేను చెప్పాల్సింది నువ్వే చెప్పేశావ్ నాగ్. రష్మిక నేషనల్ క్రష్ మాత్రమే కాదు.. నా క్రష్ కూడా. నీ మొదటి సినిమా ఈవెంట్‌కి కూడా నేనే గెస్ట్‌గా వచ్చాను. అప్పటి నుంచి నీ అభినయాన్ని గమనిస్తున్నా. సినిమా సినిమాకి నీ ఇమేజ్ పెరుగుతూనే ఉంది. కుబేరా చిత్రంలో రష్మిక మొదట్లో మోసపోయే సీన్ చూస్తే నాలో సౌందర్యని గుర్తుకు తెచ్చింది. క్లైమాక్స్ ముందు చిన్న పిల్లాడిని చేతిలో పట్టుకున్నప్పుడు నీ యాక్టింగ్ అసాధారణంగా ఉంది. స్క్రీన్ మీద నువ్వు కనిపిస్తే నీ కళ్లకే అట్టిపడిపోతాం. నువ్వు కళ్లతోనే నటించగలవు. నువ్వు నేషనల్ క్రష్ కాదు? ఇంటర్నేషనల్ క్రష్' అంటూ చిరంజీవి రష్మికపై ప్రశంసలు కురిపించారు.



# దేవిశ్రీప్రసాద్ వ్యాఖ్యల దుమారం...

టాలీవుడ్‌లో ఉన్నది ఉన్నట్లు బయటకు మాట్లాడే వ్యక్తుల్లో సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ ఒకరు. తన వర్క్ గురించి, లేదా సినిమాకి సంబంధించిన ఏదైనా విషయంలో. దర్శక నిర్మాతలు మాట్లాడిన మాటలు నచ్చకపోతే.. సినిమా వేదికపైనే వారికి నిరభ్యంతరంగా సమాధానమిస్తాడు. అలాంటి దేవిశ్రీప్రసాద్ తాజాగా రెమ్యూనరేషన్ గురించి చేసిన హాట్ టాపిక్ గా మారాయి. జూన్ 20న విడుదలైన 'కుబేర' మూవీ మంచి కలెక్షన్లు సాధించగా, ఈ సందర్భంగా జరిగిన సక్సెస్ మీట్ లో చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఈవెంట్‌లో దేవిశ్రీ ప్రసాద్ చేసిన కామెంట్లు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. 'కుబేర నిర్మాత సునీల్ నారంగ్ గారు నా రెమ్యూనరేషన్ పూర్తిగా సినిమా విడుదలకు ముందే క్లియర్ చేశారు. సినిమా బ్లాక్ బస్టర్ అయింది. టైం కి పేమెంట్ కూడా వచ్చేసింది. మ్యూజిక్ బాగుందని పొగిడారు కూడా. అంతకంటే ఇంకేం కావాలి?' అని ఆనందం వ్యక్తం చేశారు. ఇకపోతే 'పేమెంట్ ఇస్తానని బాకీ పెట్టడం కంటే, మాట్లాడతానని బాకీ పెట్టడం మంచిదే' అని వ్యాఖ్యానించారు. ఇక ఈ మాటలు వినగానే అందరికీ అనుమానాలు మొదలయ్యాయి. పేమెంట్ బాకీ పెట్టిన వారు ఎవరు? ఆయన మాటలు పరోక్షంగా మైత్రి మూవీ మేకర్స్ గురించా.. అనే చర్చ మొదలైంది. ఎందుకంటే 'పుష్ప 2' సమయంలో దేవిశ్రీ,మైత్రి మధ్య కొంత దూరం ఏర్పడినట్లు టాక్ వినిపించింది. ఆ నేపథ్యంలో ఇప్పుడు ఆ-ఘాఖ చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా అల్లు అర్జున్- సుకుమార్ టీమ్‌కి సంకేతంగా అనిపిస్తున్నాయి. అయితే, ఆయన స్పష్టంగా ఎవరి పేరు చెప్పలేదు. కానీ టాలీవుడ్ వర్గాల్లో మాత్రం ఈ కామెంట్స్ ఊపందుకున్నాయి.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741